




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 14 శనివారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 270

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







# బ్లాక్ బాక్స్ లభ్యం

- అహ్మదాబాద్‌లో ఫ్లైట్ క్రాష్‌లో కీలక పరిణామం
- బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ బ్లాక్ బాక్స్ భవనం పైకప్పు నుంచి లభ్యం
- బ్లాక్ బాక్స్ విశ్లేషణ ద్వారా విమానం కుప్పకూలడం, దారితీసిన సాంకేతిక వైఫల్యం, మానవ తప్పిదం లేదా ఇతర కారకాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలపై కీలక ఆధారాలు లభిస్తాయంటున్న అధికారులు



**అహ్మదాబాద్-నవభూమిబ్యూరో**

అహ్మదాబాద్‌లో 241 మంది ప్రాణాలను బలిగొన్న ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి గురైన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ బ్లాక్ బాక్స్ శుక్రవారం ధ్వంసమైన భవనం పైకప్పు నుంచి లభ్యమైనట్లు అధికారులు ధృవీకరించారు. గురువారం మధ్యాహ్నం సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ విమానం కుప్పకూలింది. మెఘానినగర్‌లోని హాస్టల్ భవనంపై విమానం కూలిపోవడంతో, దట్టమైన పొగలు కమ్ముకు న్నాయి. 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్న ఈ విమానంలో కేవలం ఒక బ్రిటిష్-భారతీయ వ్యాపారవేత్త మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. "టేకాఫ్ సమయంలోనే పరిస్థితి చేయి దాటింది- క్షణాల్లో భస్మీపటలం: పైలెట్ నుంచి చివరి సందేశం ఇదే" ఈ బ్లాక్ బాక్స్ విశ్లేషణ ద్వారా విమానం అకస్మాత్తుగా ఎందుకు దిగింది, దానికి దారితీసిన సాంకేతిక వైఫల్యం, మానవ తప్పిదం లేదా ఇతర కారకాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలపై కీలక ఆధారాలు లభిస్తాయని దర్యాప్తు అధికా రులు ఆశిస్తున్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇప్పటికే విచారణ ప్రారంభించింది. ఇది భారతదేశంలో జరిగిన అత్యంత ఘోరమైన సింగిల్-ఎయిర్‌క్రాఫ్ట్ క్రాష్‌గా నిలిచింది.

అహ్మదాబాద్ లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైనదిగా భావిస్తున్న బ్లాక్ బాక్స్ లభ్యమైంది. తాజాగా విమానం ఢీకొన్న రెసిడెంట్ డాక్టర్స్ హాస్టల్ భవనం పైకప్పు వద్ద ఈ పరికరాన్ని ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) బృందం స్వాధీనం చేసుకొంది. ఈ సందర్భంగా స్పందించిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో... ఈ విమాన ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. ఇదే సమయంలో.. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది, పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది. విమానం తోక దగ్గర ఈ ఆరెంజ్ కలర్ బాక్స్ దొరికినట్లు చెబుతున్నారు! కాగా... బ్లాక్ బాక్స్ అనేది విమానంలోని కేవలం ఒక పరికరం కాదు.. వాస్తవానికి ఇందులో ప్యాక్ చేయబడిన రెండు భాగాలు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్.డీ.ఆర్). ఇది విమానం వేగం, ఎత్తు, ఇంజిన్ పనితీరు, నావిగేషన్ వివరాలు వంటి సంకేతిక డేటాను రికార్డ్ చేస్తుంది. - ఎయిరిండియా విమాన ప్రమాదం.. కలిచి వేస్తోన్న అర్జున్ భాయ్ కథ! ఇక రెండోది.. కాక్ పీట్ వాయిస్ రికార్డర్ (సీ.వీ.ఆర్). ఇది పైలట్ సంభాషణలు, ఫ్లైట్ డెక్ నుంచి వచ్చే ఇతర శబ్దాలతో సహా కాక్ పీట్ నుంచి ఆడియోను సేవ్ చేస్తుంది. ఈ రికార్డ్లు కలిసి 25 గంటలకు పైగా విమాన డేటాను, 2 గంటల వాయిస్ రికార్డింగులను నిల్వ చేయగలవు. సాధారణంగా విమానం ముందు వైపు కూలిపోతుంది కాబట్టి.. క్రాష్ ప్రూఫ్ పరికరం విమానం తోక దగ్గర ఉంటుంది. ఈ పరికరం క్రాష్ తర్వాత అనేక సందేహాలకు సమాధానాలను ఇస్తుందని అంటారు. ఈ పరికరం కనీసం గంటపాటు 1,100 డిగ్రీ సెల్సియస్ టెంపరేచర్ ని తట్టుకునేలా ఇన్సులేట్ చేయబడి ఉంటుంది.

# కేటీఆర్‌కు షాక్

- కేటీఆర్‌కు మళ్ళీ ఏసీబీ నోటీసులు
- 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- అమెరికా పర్యటన కారణంగా విచారణకు హాజరుకాని కేటీఆర్
- రూ.55 కోట్ల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు
- కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా అర్వింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్‌రెడ్డి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఫార్ములా-ఈ రేసు నిర్వహణ కేసులో ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న ఉదయం 10 గంటలకు తమ ఎదుట విచారణకు హాజరు కావాల్సిందిగా శుక్రవారం జారీ చేసిన నోటీసుల్లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. గతంలో మే నెల 28న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరుకాలేక పోయారు. తన విదేశీ పర్యటన ముగిసిన అనంతరం విచారణకు అందుబాటులో ఉంటానని ఆయన ఏసీబీకి సమాచారం అందించారు. అంగీకరించిన ఏసీబీ, తాజాగా మరోమారు నోటీసులు జారీ చేసి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసును నిర్వహించారు. ఈ రేసు నిర్వహణలో సుమారు రూ.55 కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు రావడంతో ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా, అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్

# తల్లికి వందనం

## తల్లుల ఖాతాల్లోకి నగదు, రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలు

- తల్లికి వందనం" పథకం కింద తల్లుల ఖాతాల్లో నగదు జమ
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ప్రయోజనం
- రాష్ట్రవ్యాప్తంగా తల్లుల నుంచి వెల్లువెత్తుతున్న ఆనందం
- సీఎం చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు, కృతజ్ఞతలు
- స్కూళ్లు తెరిచే సమయానికి డబ్బు అందడంపై హర్షం
- కూటమి ప్రభుత్వ హామీ నెరవేరడంతో ప్రజల్లో సంతృప్తి

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం కింద అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, సూపర్ సిక్స్‌లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తుండటంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పిల్లల తల్లులు తమ ఆనందాన్ని వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కింద, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమంది పిల్లలకు ఒక్కొక్కరికీ రూ. 13,000 చొప్పున తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది. కర్నూలు, నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాలతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే చాలా మంది తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. దీంతో వారు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ, పూలమాలలు వేస్తూ తమ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో కొందరు తల్లులు మాట్లాడుతూ, తమకు ముగ్గురు పిల్లలున్నా ముగ్గురికీ డబ్బులు పడ్డాయని, ఇది తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తమకు మేలు జరుగుతోందని కొందరు అభిప్రాయపడ్డారు. నెల్లూరు జిల్లాలోనూ ఇదే తరహా వాతావరణం కనిపించింది. "నాకు ఇద్దరు బిడ్డలు, 26 వేలు పడ్డాయి. ఈ డబ్బుతో పిల్లల పుస్తకాలు, బట్టలు కొంటాం" అని ఓ తల్లి సంతోషంగా చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాలోనూ తల్లులు ఆనందం వ్యక్తం చేశారు. స్కూళ్లు తెరిచే సమయానికి ప్రభుత్వం డబ్బులు వేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఫీజులు, యూనిఫారాలు, పుస్తకాలకు ఈ డబ్బు అక్కరకు వస్తుందని వారు తెలిపారు. కొందరు తల్లులు తమకు ఇద్దరు పిల్లలుంటే ఇద్దరికీ కలిపి రూ. 26,000 అందాయని, బ్యాంకుకు వెళ్లి డబ్బులు కూడా తీసుకున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, స్థానిక ప్రజాప్రతినిధులకు వారు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం మీద, 'తల్లికి వందనం' పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాయి. పిల్లల చదువులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఈ పథకంపై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

# మృత్యుంజయుడితో మోదీ

- అహ్మదాబాద్ విమాన ప్రమాదస్థలిని పరిశీలించిన మోదీ
- పీఎం వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని

2



**అహ్మదాబాద్-నవభూమిబ్యూరో**

అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘటన యావత్ దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. నిన్న జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఒక వ్యక్తి మాత్రమే మృత్యుంజయుడిగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో పర్యటించి, ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీ, నేరుగా మేఘానీనగర్‌లోని ప్రమాద స్థలానికి వెళ్లారు. ఆయన వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన తీరును, సహాయక చర్యల పురోగతిని అధికారులు

# మాజీ సీఎం కేసీఆర్‌కు అస్వస్థత

- ఏఐజీ ఆస్పత్రికి తరలింపు
- వైద్యుల ప్రకారం గ్యాస్ట్రిక్ సమస్య
- డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలు
- ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది
- బీఆర్ఎస్ నేతల సన్నిహితంగా నేతల సాన్నిధ్యంలో కేసీఆర్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మాజీ సీఎం కేసీఆర్ మరోసారి అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన్ను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీ సంతోష్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి సహా పలువురు నేతలు ఉండనున్నారు. కేసీఆర్ కు వైద్య పరీక్షలు చేశారు. ఏఐజీ ఆస్పత్రిలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయనకు సాధారణ గ్యాస్ట్రిక్ పరీక్షలు ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది. కాగా గతంలోనూ పలుమార్లు ఆరోగ్య పరీక్షల నిమిత్తం కేసీఆర్ ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన విషయం తెలిసిందే. జూన్ 11న



# ఒడిశాలో అమానుషం..

- ప్రేమ పెళ్లికి 40 మందికి శిరోముండనం
- ఒడిశాలో వేరే కులానికి చెందిన వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి
- గ్రామ కట్టుబాట్ల పేరుతో యువతి కుటుంబాన్ని వెలివేస్తామని పెద్దల హెచ్చరిక

2



# నాకొక ఛాన్స్ ఇవ్వండి

2

- గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేను
- పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్‌కి ఆలేరు ఎమ్మెల్యే

# బెలూం గుహలకు జీఎస్ఐ గుర్తింపు





- బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ జాబితాలో చోటు
- ఏపీ పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం
- ప్రపంచంలో రెండోది, దేశంలోనే పొడవైన అంతర్భాగ గుహలుగా ప్రసిద్ధి
- దేశ పర్యాటక ప్రదేశాల్లో బెలూం గుహలకు స్థానం దక్కుతుందన్న మంత్రి

**అమరావతి-నవభూమిబ్యూరో:** భౌగోళిక వారసత్వ జాబితాలో ప్రఖ్యాత బెలూం గుహలకు గుర్తింపు దక్కడంపై పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలోని బెలూం గుహలకు జీఎస్ఐ ప్రత్యేక గుర్తింపునివ్వడం సంతోషకరమన్నారు. పురాతన సంస్కృతికి నిలయాలు ఈ బెలూం గుహలని పేర్కొన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటనతో పర్యాటకంగా ఈ ప్రాంతానికి మరింత ప్రాచుర్యం లభిస్తుందని మంత్రి తెలిపారు. జీఎస్ఐఐ జాబితాలో చోటు దక్కడం వల్ల బెలూం గుహలు మరింత అభివృద్ధికి నోచుకోనున్నాయన్నారు. ప్రపంచంలో రెండోది, దేశంలోనే పొడవైన అంతర్భాగ గుహలుగా బెలూం గుహలు ప్రసిద్ధి చెందాయని వ్యాఖ్యానించారు. దేశ పర్యాటక ప్రదేశాల్లో రాష్ట్రంలోని బెలూం గుహలకు స్థానం దక్కుతుందని అన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా మరింత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని మంత్రి దుర్గేష్ అన్నారు.

# భారత్‌కు ఊహించని షాక్

## పాకిస్థాన్‌కు చైనా 'బ్రహ్మాస్త్రం' అందజేత..!



**న్యూఢిల్లీ-నవభూమి బ్యూరో:** భారత్‌కు ప్రధాన శత్రు దేశాలు పాకిస్థాన్, చైనా. ఇరు దేశాలూ భారత్ తో సరిహద్దును పంచుకుం టాయి. ఇటీవల కేరళ తీరం సమీపంలోని అరేబియా సముద్రంలో చైనాకు చెందిన ఓ సరకు రవాణా నౌక అగ్ని ప్రమాదంలో చిక్కుకుంటే భారత నేవీ సిబ్బంది ప్రాణాలకు తెగించి 14 మంది చైనా దేశస్థులను కాపాడింది. కానీ చైనా మాత్రం మన శత్రువు పాకిస్థాన్ కు అండదండగా నిలుస్తూ ప్రతిసారీ తన వక్ర బుద్ధిని చాటుతోంది. ఇప్పటికే పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ప్రతిదాడికి దిగిన పాకిస్థాన్.. చైనా, టర్కీ దేశాలు అందించిన డ్రోన్లు, క్షిపణులతో భారత్ పై విరుచుకుపడింది. కానీ రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్

# కొమ్మినేనికి సుప్రీం ఊరట..!

- అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంలో ఊరట
- సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు
- ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్
- ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారని ఆరోపణ
- కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** అమరావతిని వైశ్యల రాజధాని పేరుతో సాక్షి టీవీలో డిబేట్ నిర్వహించిన కేసులో అరెస్ట్ అయి రిమాండ్ లో ఉన్న జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు ఇవాళ సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సాక్షిలో ప్రసారమైన డిబేట్ విషయంలో కొమ్మినేనిని మందలించిన సుప్రీంకోర్టు.. ఆయన్ను విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చింది. కింది కోర్టులో బెయిల్ తీసుకోవాలని సూచించింది. బెయిల్ షరతులపై ట్రయల్ కోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో వైసీపీ స్పందించింది. కొమ్మినేని అరెస్ట్ పై సుప్రీం కోర్టు అత్యద్భుతమైన తీర్పు ఇచ్చిందని వైసీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు.

కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్ పై సుప్రీం కోర్టు తీర్పు కూటమి ప్రభుత్వం కు చెంప పెట్టు అన్నారు. రాష్ట్రంలో పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు సుప్రీం కోర్టు తీర్పు తో బుద్ధి చెప్పిందని తెలిపారు. ఏపీ లో పత్రిక స్వేచ్ఛ ను సర్వనాశనం చేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఈ తీర్పు చెంప పెట్టు లాంటిదన్నారు. సాక్షి కార్యాలయాలు పై దాడి చేసిన గుండాలు, రౌడీ మూకలను వెంటనే అరెస్టు చేయాలని తెలిపింది.

మరోవైపు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమన్న సుప్రీం కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు. కొమ్మినేనిని విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు హర్షనీయమన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో రాష్ట్ర ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ

# అల్పపీడనం.. వాన జోరు

- పిడుగుల బీభత్సం
- ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక..!!
- 2 తెలుగు రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ముందస్తుగానే వచ్చినా రుతుపవనాల కదలిక మందగించింది. తిరిగి ఇప్పుడు కదలిక మొదలు కావటంతో వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవ ర్తనం ఆవరిస్తుందని, దాని ప్రభావంతో 20 తర్వాత అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని కారణంగా ప్రభావంతో రానున్న నాలుగు రోజులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలు ప్రాంతాల్లో వానలు దంచి కొట్టే అవకాశం ఉందని అప్రమత్తం చేసింది. ఈ నెల 18, 19 తేదీల్లో వాయవ్య, దానికి ఆనుకుని మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. దాని ప్రభావంతో 20 తర్వాత అల్పపీడనం ఏర్పడు తుందని అంచనా వేసింది. ఈ

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం



**హైదరాబాద్-నవభూమి:** భాగ్యనగరంలో వర్షం దంచికొడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. వాన పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భాగ్యనగరంలోని నాంపల్లి, లక్డీకపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, ట్యాం క్‌బండ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, అబిడ్స్, కోటి, గోషామహల్, చార్మినార్, మలక్‌పేట్, చాదర్ ఘాట్‌లలో కుండపోతగా వర్షం పడుతోంది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలు జలమయమవడంతో పాటు డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తోండటంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోతున్నారు. కాలనీలను వర్షపు నీరు ముంచెత్తడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజల కార్యకలాపాలు నిలిచిపోయాయి.పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం నెలకొంది. ఈదురు గాలులతో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. చాలా కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. వర్షం కురుస్తోండటంతో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ , మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో నిన్న(గురువారం) పడిన వర్షానికి అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలులు గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. జీహెచ్ఎంసీ మన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్‌తో పాటు డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

## నవ వార్త




## సర్కార్ బడుల్లో ప్రీప్రైమరీ.. కేవలం వారికి మాత్రమే అనుమతి

**హైదరాబాద్-నవభూమి:**సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం తెలంగాణ ప్రభుత్వం.. గవర్నమెంట్ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయితే ప్రీ ప్రైమరీ అంటే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు కూడా ఉంటాయి. అయితే తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీప్రైమరీలో మాత్రం.. కేవలం యూకేజీ మాత్రమే ఉంటుందని తెలిపింది. ఈనిర్ణయంపై తల్లిదండ్రులు కాస్త అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2025-26 వ కి విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రీప్రైమరీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈఓలకు ఆదేశాలు కూడా జారీ చేసింది. కానీ ఇప్పుడు మాత్రం ప్రీ ప్రైమరీ అంటే కేవలం యూకేజీ మాత్రమే అని చెప్పి తల్లిదండ్రులకు షాక్ ఇచ్చింది.తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించబోయే ప్రీ ప్రైమరీ తరగతుల్లో కేవలం యూకేజీ మాత్రమే ఉంటుందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక ఈ ఏడాది 210 సర్కార్ బడుల్లో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించబోతుండగా.. ఒక్కో స్కూల్లో కేవలం 30 మందిని మాత్రమే తీసుకోనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ స్కూల్లలో చేరాలంటే ఐదేళ్లు నిండాలి. దీని ప్రకారం యూకేజీలో ప్రవేశం కల్పించాలంటే నాలుగేళ్లు నిండాలని.. ఆ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తామని సమగ్ర శిక్ష అధికారులు అంటున్నారు.అంతేకాక యూకేజీ విద్యార్థులకు బోధించే పాఠాల సిలబస్‌ను ఎస్‌సీఈఆర్‌టీ నిపుణుల చేత తయారు చేయించారు. యూకేజీ విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు ప్రతి స్కూల్‌కి ఒక విద్యావాలంటీర్‌తోపాటు.. ఈ స్టూడెంట్స్‌ని చూసుకునేందుకు గాను ఒక ఆయాను కూడా నియమిస్తామని అధికారులు తెలిపారు. విద్యా వాలంటీర్లకు కనీసం ఇంటర్ పూర్తి చేయాలని తెలిపారు. ఆపై అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసిన తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తామని అధికారులు తెలిపారు.ఈ విద్యాసంవత్సరం(2025-26)నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వెయ్యి పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. దీని ప్రకారం చూసుకుంటే ప్రతి జిల్లాలో కనీసం 30 స్కూల్స్‌లో ప్రీప్రైమరీ తరగుతులను ప్రారంభించాలని నిర్ణయించింద. కానీ చివరకు 210 పాఠశాలల్లో మాత్రమే ప్రీప్రైమరీ తరగతుల ఏర్పాటుకు అనుమతి లభించింది. త్వరలో మరో 700-800 పాఠశాలలకు అనుమతులు మంజూరవుతాయని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.ప్రభుత్వం తీసుకున్ననిర్ణయం బాగున్నప్పటికీ ఆలస్యం అయ్యిందని.. ఇప్పటికే చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారని అంటున్నారు. ప్రభుత్వం ఓ నెల రోజుల ముందు ఈ నిర్ణయం తీసుకుంటే చాలా మంది తల్లిదండ్రులకు కలిసి వచ్చేంది అని అభిప్రాయపడుతున్నారు.

## పుట్టే బిడ్డపై ప్రాణాలు పెట్టుకున్న తండ్రి.. కుమారుడి మృతితో

**నిజామాబాద్-నవభూమి:** జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓ యువకుడు ఆత్మహత్య కలకలం రేపుతోంది. సాయిలు అనే యువకుడు ఆస్పత్రి ఆవరణలో ఉరివేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. అయితే సాయిలు బలవన్మరణానికి గల కారణాలు తెలిసి అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త మరణంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఇంతకీ సాయిలు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో ఇప్పుడు చూద్దాం.జిల్లాలోని జుక్కల్ మండలం మాహమ్మదా బాద్ గ్రామానికి చెందిన పానుగంటి సాయిలుకు కొద్ది నెలల క్రితం వివాహం జరిగింది. దంపతులు ఇద్దరూ హ్యాపీ జీవనం సాగిస్తున్నారు. ఇదే సమయంలో అతడి భార్య గర్భిణి అని తెలిసి ఎంతో మురిసిపోయాడు. భార్యను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నాడు. పుట్టే బిడ్డ కోసం ఎన్నో కలలు కన్నారు దంపతులు. ఇక బిడ్డకు జన్మనిచ్చే సమయం వచ్చేసింది. భార్యకు పురిటి నొప్పులు రావడంతో డెలివరీ కోసం ఆస్పత్రికి తీసుకొచ్చాడు సాయిలు. మరికొద్ది గంటల్లో తమకు బాబో, పాపో పుట్టబోతున్నారని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ వారి ఆనందం ఎంతో సేపు నిలవలేదు. డెలివరీ తర్వాత వైద్యులు చెప్పిన విషయంతో సాయిలు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. చివరకు ప్రాణాలు తీసుకున్నాడు.డెలివరీకి వచ్చిన సాయిలు భార్యకు పండంటి మగ బిడ్డ జన్మించాడు. దీంతో కుటుంబసభ్యులతో పాటు సాయిల ఆనందం అంతా ఇంతా కాదు. కానీ బాబు పుట్టిన వెంటనే అనారోగ్య సమస్యతో మరణించాడు. ఈ విషయాన్ని సాయిలుకు చెప్పారు ఆస్పత్రి సిబ్బంది. పుట్టిన బిడ్డను చూడాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న యువకుడికి కుమారుడి మరణవార్త విని చలించిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన సదరు యువకుడు ఆస్పత్రి ఆవరణలోనే ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన భార్య తీవ్రంగా విలపించింది. ఓ వైపు అప్పుడే పుట్టిన బిడ్డ, మరోవైపు కట్టుకున్న భర్త ఇలా బలవన్మరణం చెందడంతో ఆ భార్య బాధ వర్ణణాతీతం. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిలు మృతితో మహమ్మదాబాద్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం-నవభూమి:**స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ(శుక్రవారం) రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల లెక్క తేలింది



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన భారీ ప్రాజెక్టులపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల ప్రారంభోత్సవం సందర్భంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాత ప్రభుత్వ విధానాలపై నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేయగా.. కాళేశ్వరం , మిషన్ భగీరథ , ధరణి వంటి గత ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను అతిపెద్ద కుంభకోణాలుగా అభివర్ణించారు. తెలంగాణ జాతిపితగా స్వయంగా ప్రకటించుకున్న వ్యక్తి (మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్) ఇప్పుడు దర్యాప్తు సంస్థ ముందుకు వచ్చారన్నారు.ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో మంత్రి సీతక్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన అనంతరం.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గత పాలకులు అభివృద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకోవడానికి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ఇంటింటికీ తాగునీటిని అందించే మిషన్ భగీరథ, భూ రికార్డుల డిజిటలైజేషన్ కోసం రూపొందించిన ధరణి పోర్టల్‌ను ఎంచుకున్నారని ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును 'ఎనిమిదో వింత'గా ప్రచారం చేసి, సుమారు రూ.లక్ష కోట్లకుపైగా తెలంగాణ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన విషయాన్ని గుర్తుచేస్తూ, 'ఆ ప్రభుత్వం ఉన్నప్పుడే ఆ ప్రాజెక్టు కూలిపోయింది' అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం రూపశిల్పినని చెప్పుకున్న మహానుభావుడు తాజాగా న్యాయ విచారణ కమిషన్ ఎదుట హాజరు కావాల్సి వచ్చిందని విమర్శించారు.అదేవిధంగా.. మిషన్ భగీరథ పథకంలోనూ భారీ ఎత్తున అవినీతి జరిగిందని, నిర్వహణ లోపాలతో అనేక ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. ధరణి పోర్టల్ రైతులకు సౌలభ్యం కల్పించినప్పటికీ, అనేక మంది రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రియల్ ఎస్టేట్ మాఫియాకు ఇది అక్రమ మార్గంగా మారిందని విమర్శించారు. ఈ మూడు ప్రాజెక్టులను గత ప్రభుత్వం తమ 'గులాబీ' వ్యవస్థను, వ్యక్తిగత ప్రయోజనాలను బలోపేతం చేసుకోవడానికే ఉపయోగించుకుందని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు ఇంటింటికీ ఇళ్లు అందించాలన్న నిబద్ధతను కాంగ్రెస్ ప్రభుత్వం చాటుకుందన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లి చూసినా ఇందిరమ్మ ఇళ్లు కనిపిస్తాయని, రాష్ట్ర విభజనకు ముందు తొమ్మిదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ పరిధిలో 24,50,000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్న పాలకులు కేవలం 'డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బొమ్మలు' చూపించి అన్ని ఎన్నికల్లో గెలిచారని, కానీ ఆచరణలో ఇళ్లు కట్టడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.భారాస సర్కారు రాష్ట్రవ్యాప్తంగా కేవలం 92,000 ఇళ్ల నిర్మాణానికే టెండర్లు పిలిచిందని, వాటిలో పూర్తయింది 60 వేలేనని మంత్రి పొంగులేటి గణాంకాలు వివరించారు. 'మొండి గోడలతో ఉన్న మిగిలిన సుమారు 30 వేల ఇళ్లను మా ప్రభుత్వం వేగంగా పూర్తిచేసింది' అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తమ హయాంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి తీరుతామని గట్టి హామీ ఇచ్చారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 4.50 లక్షల ఇళ్లకు ప్రత్యేక కూపన్లతో ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యలు తెలంగాణ ప్రజలకు సొంత ఇంటి కలను నిజం చేయడమే కాకుండా, నిర్మాణ రంగానికి కూడా ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

### గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేను

# నాకొక ఛాన్స్ ఇవ్వండి



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ అంశం ఓ కొలిక్కి వచ్చింది. తాజాగా ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు. దీంతో ప్రస్తుతం తెలంగాణలో మంత్రుల సంఖ్య 15కు చేరింది. మరో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. త్వరలోనే వీటిని కూడా భర్తీ చేస్తారని తెలుస్తోంది. ఇక ఇప్పటి వరకు మంత్రి పదవి వస్తుందని భావించి.. రాని వారు, ఆశావాహులు.. ఈసారైనా మంత్రి పదవి పొందేందుకు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .. తమ సామాజిక వర్గంలో తను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని.. తనకు మంత్రి పదవి ఇవ్వాలని పీసీసీని అభ్యర్థించారు.

ప్రస్తుతం గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. ఈ సామాజిక వర్గం లేకుండా ఇప్పటి వరకు మంత్రివర్గం లేదన్నారు. అలానే ఈసారి కూడా మంత్రి వర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని రిక్వెస్ట్ చేశారు. ఈ సామాజిక వర్గం నుంచి తానొక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని.. కనుక తనకు కూడా మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలోనే ఐలయ్య గురువారం నాడు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి దీనిపై విన్నవించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గొల్ల, కుర్మలు 28 లక్షల మంది ఉన్నారని.. వీరిలో గొల్లలు 6 లక్షల మంది కాగా మిగతా 22 లక్షల మంది కుర్మలే అన్నారు. అయితే కొందరు కావాలనే గొల్లలు, కుర్మలు వేరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఐలయ్య మండి పడ్డారు. ప్రస్తుతం మంత్రివర్గంలో ఈ సామాజిక వర్గానికి ఇంకా అవకాశం ఇవ్వలేదని.. తమకు కూడా ఛాన్స్ ఇవ్వాలని కోరారు.తమ సామాజిక జనాభా ప్రకారం అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే ఐలయ్య డిమాండ్ చేశారు. అంతేకాక రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుందని తనకు పూర్తిగా నమ్మకం ఉందన్నారు. అలానే మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి కూడా అవకాశం కల్పించాలని సూచించారు.ఈ అంశంలో తమకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఇంతర మంత్రులు కూడా హామీ ఇచ్చారని తెలిపారు. అలానే సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించి.. దేశానికే ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా ఐలయ్య ప్రశంసించారు.

# భారత్‌కు ఊహించని షాక్

**(1వపేజీ తరువాయి)**సిస్టమ్ తో పాక్ డ్రోన్లను ధ్వంసం చేసింది భారత్. దాదాపు 600లకు పైగా డ్రోన్ లను నేలమట్టం చేసింది భారత ఆర్మీ.ఈ క్రమంలో తాజాగా భారత్ కు బిగ్ షాక్ తగిలినట్లుగా భావించవచ్చు. ఎందుకంటే చైనా.. పాకిస్థాన్ కు భారీ ఆయుధాలను ఆఫర్ చేసింది. అత్యాధునిక జే-35 స్టీల్త్ యుద్ధవిమానాలను కొనుగోలు చేసేందుకు పాకిస్థాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని పాక్ అధికారులు స్వయంగా ప్రకటించారు. త్వరలో ఇరు దేశాల మధ్య బిగ్ డీల్ ఆవిష్కృతం కానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ నుంచి తెచ్చుకున్న డబ్బును ఈ ఆయుధాల కొనుగోలుకు పాకిస్థాన్ వినియోగించేందుకు సిద్ధమైనట్లు నిఘా వర్గాలు స్పష్టం చేశాయి.

"భారత్ కు బిగ్ షాక్ ఇచ్చిన పాకిస్థాన్, అమెరికా..? ఆ నరరూప రాక్షసుడికి అమెరికా ఘన స్వాగతం..!"

చైనా నుంచి పాక్ కొనుగోలు చేయనున్న ఆయుధాల్లో ప్రధానంగా 40 5%ష్ఠ% జనరేషన్ షెన్ యాంగ్ జే-35 ఫైటర్ జెట్స్, షాక్సీ కేజే- 500 ఎర్లీ వార్నింగ్ ఎయిర్ క్రాఫ్ట్, సర్ ఫేస్ టూ ఎయిర్ మిసైల్ సిస్టెమ్స్, హెచ్ క్యూ-19 ఎయిర్ డిఫెన్స్ సిస్టెమ్.. లాంటి అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయి. దీంతో భారత్ అలెర్ట్ అయింది. పాకిస్థాన్ వైఖరిని నిశితంగా గమనిస్తోంది.

ప్రస్తుతం చైనా వద్ద ఉన్న అత్యాధునిక యుద్ధ విమానాల్లో జే-35 ఫైటర్ జెట్స్ ఒకటి. వీటిని పాక్ కు అందిస్తుండటంపై భారత్ అలెర్ట్ అయింది. మరోవైపు పాకిస్థాన్ నుంచి 40 జేఎఫ్-17 ఫైటర్ జెట్స్ ను కొనుగోలు చేసేందుకు అజర్ బైజాన్ ఒప్పందం చేసుకుంది. వీటి విలువ 4.6 బిలియన్ డాలర్లు ఉంటుందని సమాచారం.

# జనంసాక్షి ఎడిటర్‌పై కేసు ఎత్తివేయాలి

● అదనపు డీజిపి, ఐజీలకు టీయుడబ్ల్యూజే వినతి

**హైదరాబాద్-నవభూమి:**జోగులాంబ గద్వాల జిల్లా, పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.

గురువారం నాడు టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం, అదనపు డీజిపి (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణలను కలిసి వినతి పత్రాలు అందించింది.

ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు.



పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజైన జూన్ 4న, రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశాడని విరాహత్ పేర్కొంటూ.. హాల్ టిక్కెట్ ను సాక్ష్యంగా చూపించారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలను జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోద్కెన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్‌పై చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ డిమాండ్ చేసారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్నూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

## ఒడిశాలో అమానుషం

**(1వపేజీ తరువాయి)**తమ గ్రామానికి చెందిన యువతి వేరొక కులానికి చెందిన యువకుడిని ప్రేమ వివాహం చేసుకోవడం ఆ గ్రామ పెద్దలకు ఆగ్రహం తెప్పించింది. గ్రామ కట్టుబాట్లను ఉల్లంఘించారంటూ యువతి కుటుంబ సభ్యులకు అమానవీయమైన శిక్ష విధించారు. ఈ ఘటన ఒడిశా రాష్ట్రంలోని రాయగడ జిల్లా, కాశీపూర్ సమితి పరిధిలో వెలుగుచూసింది. బాధితులు వెలి శిక్ష నుంచి తప్పించుకునేందుకు కుటుంబంలోని దాదాపు 40 మంది పురుషులు శిరోముండనం చేయించుకోవాల్సి వచ్చింది.స్థానికుల కథనం ప్రకారం.. కాశీపూర్ సమితి గోరఖ్‌పూర్ పంచాయతీ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి అదే ప్రాంతానికి చెందిన షెడ్యూల్డ్ కులానికి చెందిన యువకుడు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరి వివాహానికి యువతి కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. దీంతో, మూడు రోజుల క్రితం ఆ జంట ఇంటి నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు.గురువారం నూతన వధూవరులు గ్రామానికి తిరిగి రావడంతో విషయం గ్రామ పెద్దలకు తెలిసింది. గ్రామ సంప్రదాయాలను ఉల్లంఘించి కులాంతర వివాహం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన పెద్దలు, యువతి కుటుంబాన్ని వెలివేస్తున్నట్టు ప్రకటించారు. ఈ వెలి నుంచి కుటుంబం బయటపడాలంటే కొన్ని కఠినమైన నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా యువతి కుటుంబ సభ్యులు, బంధువుల్లోని పురుషులు శిరోముండనం చేయించుకోవాలని, మూగజీవాలను బలి ఇవ్వాలని, అలాగే నూతన దంపతులకు 'పెద్దకర్మ' (సాధారణంగా మరణించిన వారికి చేసే కార్యక్రమం) నిర్వహించాలని తీర్పునిచ్చారు.గ్రామ పెద్దల ఆదేశాలతో భయపడిపోయిన యువతి కుటుంబ సభ్యులు, వారి బంధువులు సుమారు 40 మంది పురుషులు గుండు గీయించుకున్నారు. అనంతరం మేక, గొర్రె, కోడి, పావురాలను బలి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతికున్న తమ కుమార్తె, అల్లుడికి 'పెద్దకర్మ' కూడా జరిపించడం పలువురిని కలిచివేసింది. ఈ అమానవీయ ఘటనపై స్థానిక పోలీసులను వివరణ కోరగా, తమకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఘటన గురించి సమాచారం లేదని వారు తెలిపారు.

## మృత్యుంజయుడితో మోదీ

**(1వపేజీ తరువాయి)**ప్రధానికి వివరించారు. అనంతరం, ఈ దుర్ఘటనలో అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి, భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడు విశ్వాశ్ కుమార్ రమేశ్‌ను ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎక్స్ వేదికగా నిన్న మోదీ పేర్కొన్నారు. "ఈ విషాదం మాటలకు అందనిది. ఈ దుఃఖ సమయంలో, బాధితులందరి గురించి నా ఆలోచనలు ఉన్నాయి. బాధితులకు సహాయం చేయడానికి మంత్రులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాను" అని ఆయన తెలిపారు.

## కేటీఆర్‌కు షాక్

**(1వపేజీ తరువాయి)**కుమార్‌ను ఏ2గా, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంటూ ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఈ కేసుకు సంబంధించి ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌తో పాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ అధికారులు వేర్వేరు తేదీల్లో విచారించి కొంత సమాచారాన్ని సేకరించారు. ఆ సమయంలోనే మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉందని వారికి చెప్పారు. వీరితో పాటు గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను కూడా ఏసీబీ ప్రశ్నించింది. జనవరి విచారణ తర్వాత దాదాపు మూడు నెలల విరామం అనంతరం, ఇప్పుడు కేటీఆర్‌ను రెండోసారి విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. ఇందులో భాగంగానే తాజాగా నోటీసులు జారీ చేసి, సోమవారం విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది.

## మాజీ సీఎం కేసీఆర్‌కు అస్వస్థత

**(1వపేజీ తరువాయి)**కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరు అయ్యారు. కమిషన్ సంధించిన 18 ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. దాదాపు గంట పాటు ఆయనను విచారించింది జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్. జూన్ 11న ఉదయం 11 గంటల 30 నిమిషాలకు విచారణ ప్రారంభం అయింది. ఆ సమయంలోనే కేసీఆర్ స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన విజ్ఞప్తి మేరకు ఇన్ కెమెరా విచారణకు జస్టిస్ ఘోష్ కమిషన్ అంగీకరించింది. సుమారు గంట పాటు ఆయన్ను కమిషన్ ప్రశ్నించింది. 18 ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది.

## కొమ్మినేనికి సుప్రీం ఊరట..!

**(1వపేజీ తరువాయి)**తీర్పు కచ్చితంగా చెంపపెట్టు అన్నారు.కొమ్మినేని శ్రీనివాసరావును విడుదల చేయాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు మరో మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి, రెడ్ బుక్ రాజ్యాం గానికి చెంపపెట్టు అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుతో కొమ్మినేనిది అక్రమ అరెస్టు అని తేలిందన్నారు. కొమ్మినేని అరెస్టు వ్యవహారంపై సుప్రీం చాలా కీలకమైన వ్యాఖ్యలు చేసిందని,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీం కోర్టు వ్యాఖ్యలు రాష్ట్రంలో గాడితప్పిన పాలనకు హెచ్చరిక అన్నారు.

## అల్పపీడనం.. వాన జోరు

**(1వపేజీ తరువాయి)**ప్రభావంతో రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాగల నాలుగు రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులుతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. శుక్రవారం మన్యం, అల్లూరి, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది. గురువారం రాత్రి 7 గంటల వరకు తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో 64 మిల్లీమీటర్లు, పల్నాడు జిల్లా మాచర్లలో 61.7, కాకానిలో 55, చిత్తూరు జిల్లా రెడ్డిగుంటలో 54 మిల్లీమీటర్ల వాన పడింది. నేడు (జూన్ 13) పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు శుక్రవారం (జూన్ 13) తెలంగాణలోని నల్లగొండలో గరిష్ఠంగా 37 డిగ్రీలు, మహబూబ్ నగర్లో కనిష్టంగా 27.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.



# బోయింగ్ 787-8 విమానాల నిలిపివేత.. పరిశీలనలో కేంద్రం



**న్యూఢిల్లీ-నవభూమి:** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద దుర్ఘటన నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. భద్రతా సమీక్ష జరిపేంత వరకూ బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానాలను తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇందు కోసం భారత్, అమెరికా ఏజెన్సీల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్టు తెలిపాయి. అహ్మదాబాద్ దుర్ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నందున అది పూర్తి కాగానే 787-8 విమాన సేవలు కొనసాగించాలా, వద్దా? అనే దానిపై కేంద్రం ఒక నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నాయి.అహ్మదాబాద్‌లో గురువారం బోయింగ్ 787-8 విమానం కుప్పకూలిన ఘటనలో విమానంలోని 242 మంది ప్రయాణికుల్లో 241 మంది మృతిచెందగా, ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. మధ్యాహ్నం 1.30 గంటలకు టేకాఫ్ అయిన వెంటనే అనూహ్యంగా బీజే మెడికల్ కాలేజ్ డాక్టర్ల రెజిడెన్షియల్ క్వార్టర్స్‌లోకి విమానం దూసుకుపోయింది. ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఇంజన్లలో ముందుకు లాగే శక్తి కోల్పోవడం, పక్షి ఢీకొనడం వంటివి విమానం కూలిపోవడానికి కారణం కావచ్చని అనుమానిస్తున్నారు.బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం అత్యాధునిక నేవిగేషన్ వ్యవస్థలు కలిగి ఉండి ఇంధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటుందనే పేరుంది. 2011 అక్టోబర్‌లో ఈ డ్రీమ్‌లైనర్ సేవలు మొదలైనప్పటి నుంచి గత 14 ఏళ్లలో 100 కోట్ల మంది ప్రయాణికులను సురక్షితంగా చేరవేసిందని, నేవిగేషన్ చరిత్రలో ఏ డ్రీమ్‌లైనర్ కూడా ఇంత వేగంగా రికార్డు సాధించలేదని బోయింగ్ వెబ్‌సైట్ చెబుతోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## “ఒకే చదువు.. ఒకే బడి!” విఫలమవుతున్న రాజ్యాంగ స్ఫూర్తి

తెలంగాణ విద్యా రంగం ఈ మధ్య కాలంలో అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఉద్దేశించిన “ఒకే చదువు, ఒకే బడి” అనే రాజ్యాంగాత్మక కలను, పాలకవర్గాల విధానాలు నిలువునా తుడిచిపెట్టాయి. సామాన్య ప్రజల కొడుకులకు మిగిలింది ు తక్కువ వనరులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే. మిగిలిన వారికి కార్పొరేట్ విద్య అనే ప్రత్యేక మార్గం సిద్ధంగా ఉంది. ఇలా రెండు తరగతుల విద్యా వ్యవస్థ స్థిరంగా ఏర్పడి, విద్యలో అసమానతను వ్యవస్థాపితంగా మారుస్తోంది.ఇటీవల ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ సూచనల ప్రకారం, మండలానికి కనీసం మూడు పబ్లిక్ స్కూల్స్, ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటుచేయాలన్న ప్రణాళికకు తగిన బడ్జెట్ కేటాయించకపోవడం అధికారుల అసానుకూల దృక్పథాన్ని బయటపెడుతుంది.

**బడి ఉందా? కానీ పిల్లలే లేరు!**

మే నెలలో ఒకటిన్నర లక్ష మంది టీచర్లకు శిక్షణ ఇచ్చినా, పిల్లల సంఖ్య పెరగడంలో పెద్దగా మార్పు లేదు. విద్యా ప్రమాణాల విషయంలో అసర్ నివేదికలు, యుడైస్ డేటాలు తెలుపుతున్న దారుణ పరిమాణాలను మనం గమనించాలి. గతంతో పోల్చితే రెండు లక్షల మంది వరకు ప్రవేశాలు తగ్గాయంటే అది హెచ్చరిక కాదు ఓ సంకేతం!ప్రాథమిక స్థాయిలోనే కలతలు:రాష్ట్రంలో ఐదువేలకుపైగా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా కొనసాగుతున్నాయి. ఒక టీచర్ అన్ని సబ్జెక్టులు బోధించడం వల్ల పిల్లలకు పూర్తి విజ్ఞానం అందడం లేదు.విద్యార్థులు సరిగ్గా హాజరవుతున్నా, విద్యా ప్రమాణాలు పెరగడం లేదు. ఇది ఉపాధ్యాయుల పై తీవ్రమైన ప్రశ్నలు వేస్తున్న స్థితిని సూచిస్తోంది.తల్లిదండ్రుల నిష్క్రియ, సమాజ మార్పులు:

తల్లిదండ్రులు సామాజిక-ఆర్థిక సమస్యలతో పిల్లల చదువు పై శ్రద్ధ చూపలేకపోతున్నారు.సినిమాలు, సోషల్ మీడియాలో మునిగిపోయిన బాలబాలికలు పాఠశాల పట్ల ఆసక్తి కోల్పోతున్నారు. పిల్లలపై తగిన నియంత్రణ లేకపోవడం వల్ల ఉపాధ్యాయులూ అలజడి లేని శక్తులుగా మారిపోతున్నారు.

**ప్రైవేటు స్కూల్స్ ఎదురుచూపులపై ప్రభావం:**

కేవలం మాథ్స్, సైన్స్ మీదే దృష్టి పెట్టి, ఐఐటీ చేరడమే లక్ష్యంగా కార్పొరేట్ బోధన కొనసాగుతోంది.

దానికి పోటీగా నిలవాలంటే, ప్రభుత్వ పాఠశాలల్లోనూ మల్టీ-డెమెన్షనల్ బోధన అవసరం.

అంటే, సామాన్య విద్యతో పాటు పోటీ పరీక్షల కోసం శిక్షణ అవసరం ు కానీ ఇది ఇప్పటికీ జరగలేదు.

పరిష్కార మార్గాలు:

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పాఠ్య ప్రణాళికలు, పనివేళలు, పరీక్ష విధానంచేయాలి.

స్టాఫ్ రూములు, స్టాఫ్ మీటింగ్స్ ద్వారా ఉపాధ్యాయుల నైపుణ్యాలను క్రమం తప్పకుండా అభివృద్ధి చేయాలి.

తరగతిలో, బడిలో సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలి, ఉపాధ్యాయులు మరింత సజాగ్రతతో వ్యవహరించాలి.

మౌలిక వసతులు ు మంచినీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం పాఠశాలలను ఆకర్షణీయంగా మార్చాలి.

హాజరు ఉన్నా ప్రమాణాలు పెరగని పాఠశాలల్లో అభ్యాస పద్ధతులపై సమీక్ష జరగాలి.

పేదవాళ్లకైనా, పెద్దవాళ్లకైనా ‘ఒకే చదువు, ఒకే బడి’ అది కామన్ స్కూల్ విధానంలో అందరికీ సమానంగా అందించబడాలన్న రాజ్యాంగ స్ఫూర్తి పాలకుల విధానాల వల్ల నీరుగారిపోయింది. పర్యవసానంగా డబ్బు ఉన్నవాళ్లకి కార్పొరేట్ విద్య, ఏ ఆధారం లేని పేద బిడ్డలకు ప్రభుత్వ విద్య.. ఇలా రెండు ‘క్లాస్’ల విధానం కొనసాగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని సమీక్షిస్తూ దాని మూలాలను మార్చే ప్రయత్నంలో భాగంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందించదగ్గ అంశమే. ఆ విద్యా కమిషన్ సూచించినట్టుగా మండలానికి మూడు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ప్రీ ప్రైమరీ స్కూల్స్ దశలవారీగా ఏర్పాటు చేయడానికి సూచించిన బడ్జెట్‌ను ఆమోదించకపోవడం విచారకరం. మే నెలలో దాదాపు లక్షన్నర ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల పాటు ఆయా సబ్జెక్టులలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం శిక్షణా తరగతులు జరిగాయి. ఆ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులు కాస్త ప్రేరణ పొందుతున్నా, తీరా బడి దాకా వచ్చాక.. విద్యార్థుల సంఖ్య పెరగటం లేదు. విద్యా ప్రమాణాలు కనీస స్థాయిలో ఎందుకు సాధించటం లేదు అనే ప్రశ్నలు టీచర్ల మీదకు బాణాల్లా వస్తున్నాయి. అసర్ లాంటి నివేదికలు, యుడైస్ రిపోర్టుల ప్రకారం ప్రభుత్వ బడుల్లో గతంతో పోల్చితే రెండు లక్షల వరకు ప్రవేశాలు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు విద్యార్థుల సంఖ్య పెంచడానికి తీసుకోవలసిన చర్యల గురించి హైదరాబాదులో టీపీ జేఏసీ ఆధ్వర్యంలో చర్చ జరిగినప్పుడు అనేక అంశాలు, ఉపాధ్యాయుల, ప్రజల, విద్యార్థుల అభిప్రాయాలు చర్చకు వచ్చాయి. తెలంగాణ విద్యారంగం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన అంశాల్లో విద్య అనేది ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో కొనసాగడమేనని పలువురు అభిప్రాయపడ్డారు. ఏకోపాధ్యాయ పాఠశాలలే 5వేలకు పైగా ఉండడం, అన్ని సబ్జెక్టులను ఒకరో, ఇద్దరో టీచర్లు బోధించలేకపోవడం వంటి సమస్యల వల్ల ప్రాథమిక విద్యారంగంలో ఒక భయంకరమైన గడ్డుస్థితి కొనసాగుతున్నది.ఇలాంటి స్థితి నుంచి అయిదవ తరగతి పూర్తి చేసుకుని వచ్చిన పిల్లలు నిజంగానే అసర్ నివేదిక చెప్పినట్టు రెండో తరగతి పుస్తకంలోని అంశాలు లేదా మూడో తరగతి లెక్కల్ని చేయలేని స్థితి కొనసాగుతున్నది.

తగిన అర్హతలు, కనీస వేతనం, సెలవులు, ఉద్యోగ భద్రత లేని ప్రైవేటు టీచర్లు కొంతమేర కనీస సామర్థ్యాలు సాధిస్తున్నప్పుడు అవన్నీ ఉన్నా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎందుకు వెనుకబడిపోతున్నారో సమీక్షించుకోవాలి. ఆచార్య జయశంకర్ అన్నట్లుగా ‘ఆర్థికంగా, సామాజికంగా కోల్పోయిన వాటిని తిరిగి పొందవచ్చు. కానీ విద్యా సాంస్కృతిక పరంగా ఏమైనా కోల్పోతే మళ్లీ పొందలేము’ అన్న స్ఫూర్తితో తెలంగాణ విద్యా రంగాన్ని సంస్కరించుకోవాల్సిన అవసరం ఉంది.

ఉద్యోగ భద్రత, జీతం, సెలవుల వంటి హక్కులు లేకపోయినా ప్రైవేటు టీచర్లు కొంత విజయవంతంగా ఉండగలిగితే, అన్నీ ఉన్న ప్రభుత్వ టీచర్లు ఎందుకు వెనుక పడుతున్నారు అనే ప్రశ్న అంతులేని చర్చకు దారి తీస్తుంది. ఆచార్య జయశంకర్ చెప్పినట్లుగా “విద్యా సాంస్కృతికంగా కోల్పోతే తిరిగి పొందలేం” అనే మాటను ప్రభుత్వం నొక్కిచెప్పుకుంటూ, ప్రణాళికా మార్గాన్ని స్పష్టంగా రూపొందించాలి.తెలంగాణ బడిబాటలో ముళ్లను తొలగించి విద్యారంగాన్ని సమానత్వ మార్గంలో నడిపే బాధ్యత పాలకులదే!

# నింగిలో మాయమైన నమ్మకం



ఓ భయంకరమైన ఉదయం...

ఒళ్ళు జలదరింపచేసే ఘోర ఘటన. ఒక్కసారిగా ఆకాశం తాలూకు నమ్మకాన్ని వదిలేసింది. సముద్రాలమీద చిలిపిగా ఆడుకుంటూ దూసుకెళ్లాల్సిన ఆ విమానం... ఆకాశాన్ని తాకక ముందే నాశనమైంది. ఈ వార్త వినగానే దేశవ్యాప్తంగా కాక ప్రపంచవ్యాప్తంగా ప్రజల గుండెల్లో కలకలం రేగింది. హృదయాలను నలిపేస్తున్న ఈ ప్రమాదం... సాంకేతికత, మానవతా విలువలపై పెద్ద ప్రశ్నలనీ ఉద్భవింపజేసింది.వందల మంది ప్రయాణికులు... ఎవరికీ ఒక గమ్యం. ఎవరికైనా ఒక ఆశ. ఇంటికి తిరిగి వెళ్లే తల్లిదండ్రులు, ఉద్యోగకోసం బయలుదేరిన యువకులు, పాఠశాల సెలవుల్లో మామమామల్ని చూడదలచుకున్న పిల్లలు... విమానం ఒకటే అయినా ప్రతి సీటులో ఉన్నవారికి ఒక కథ. కానీ ఆ కథ అంతా అర్థాంతరంగా ఆగిపోయింది.ఒక విమానం గాలిలోనే కనిపించకుండా పోవడం అంటే అది కేవలం యాంత్రికమైన ప్రమాదం కాదు. ఇది భద్రత వ్యవస్థల వైఫల్యం కూడా కావచ్చు. ఫ్లైట్ డాటా రికార్డర్ సమాచారం ప్రకారం చివరి కొన్ని నిమిషాల్లో అప్రత్యక్ష సంకేతాలు, నాసిరక సంకేత వ్యవస్థలు, భద్రతా నిర్లక్ష్యం వంటి అంశాలు తీవ్రంగా చర్చనీయాంశమవుతున్నాయి.

ఆ భయానక ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను నలిపేస్తున్నది. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఆ లోహవిహంగం నింగిని తాకకముందే నేలవాలిపోయింది. తల్లిగర్భంలో శిశువులా భద్రంగా ఉన్నామని, గమ్యాన్ని నిక్షేపంగా చేరుకుంటామన్న ప్రయాణికుల నమ్మకాన్ని ఈ ఇనుపరెక్కల పక్షి వమ్ముచేసింది. అనేక ఆశలనూ, ఆశయాలను, ఊసులనూ గుండెల్లో నింపుకొని, నేలవాలగానే ముంచెత్తబోయే సన్నిహితుల, ఆత్మీయుల ఆలింగనాల కోసం ఆనందంగా ఎదురుచూస్తున్నవారు అర్థంతరంగా, అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్, అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న ఒక గొప్ప కంపెనీ విమానం రివ్వున ఎగిరి, లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవడానికే వేదనపడటం, క్షణాల్లో కూలి భగ్గుమనడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏం జరిగిందన్నది కళ్ళకు కనిపిస్తోంది. ఎందుకు జరిగిందన్న ప్రశ్న మాత్రం నిర్దిష్టమైన, నమ్మశక్యమైన సమాధానం దొరికేవరకూ మనలను నిలవనివ్వదు. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి కనుక, పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. పొట్టనిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గుమనిపోయేందుకు ఉపకరించడం విషాదం. కాపాడమంటున్న ఆ మేడేకాల్ క్షేత్రస్థాయికి చేరి, ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది స్పందించేలోగానే విమానం మరింత కిందకు జారింది, అంతిమంగా కుప్పకూలింది. దురదృష్టకరమైన ఈ పరిణామానికి తోడు, ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. తాను కుప్పకూలుతూ అన్నం తింటున్నవారిని పొట్టనబెట్టుకుంది. ఈ హాస్టల్ భవనం సహా విమానాశ్రయానికి చేరువలో ఉన్న ప్రాంతాలన్నీ ఈ విధ్వంసం తీవ్రతకు ప్రత్యక్షసాక్ష్యాలు. డీఎన్ఏ పరీక్షతో తప్ప మృతులను గుర్తుపట్టలేని రీతిలో ఈ వినాశనం జరిగింది.అందరినీ పొట్టనబెట్టుకున్న ఆ విమానంలో నుంచి ఒకే ఒక్కడు నిక్షేపంగా బయటపడటం ఓ అద్భుతం. విమానంలో నుంచి ఎవరో విసిరివేసినట్టుగా, ఒంటిమీద పెద్ద గాయాలు లేకుండా బతికి బయటపడిన ఈ వ్యక్తి తనకు తానుగా నడిచిపోతున్న ఆ దృశ్యం ఎన్నటికీ చెరిగిపోనిది. ఇప్పుడు ప్రమాదానికి గురైన విమానానికి వయసెక్కువనీ, సాంకేతిక సమస్యలతోనూ, పలుమార్లు డీజీసీఏ హెచ్చరికలతో దానిని పక్కనబెటారని కొన్ని వార్తలు వస్తున్నాయి. నిజానిజాలు అటుంచితే, శల్యపరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద కొన్ని సత్యాసత్యాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నమాటా నిజం. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటి?కి వయసు మీదపడటంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో, ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయానసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిజాయితీతో గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం.

# గాజాలో జాతి నిర్మూలన -అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ చర్యలు






తెల్ల జెండా ఊపుతూ రోడ్డు దాటుతున్న ఇద్దరు గాజా వాసులను కాల్చి చంపమని సాయుధ దళాలను ఆదేశించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ లేదా త్జహాల్) అధికారికి ఇచ్చిన పదోన్నతి ఈ మధ్యకాలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. యుద్ధంలో దెబ్బతిన్న గాజాలోని” నెట్‌జారిమ్ కారిడార్”లో ఇద్దరు గాజా పౌరులు రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్న వారిని చంపిన నిందితుడుకు పదోన్నతి ఇస్తున్నారు. పాలస్తీనియన్లపై కొనసాగుతున్న జియోనిస్ట్ జాతి ప్రక్షాళనకు బాధ్యత వహించే పదాతిదళ విభాగానికి నాయకత్వం వహించబోతున్నట్లు సమాచారం. నిస్సందేహంగా, 4 జూన్ 2025న హిబ్రూ భాషా వార్తాపత్రిక హారెట్జ్ నివేదించిన ఈ బహిర్గత సమాచారం ఒక విషయాన్ని తెరపైకి తెస్తున్నది. ఈ నివేదిక యాదృచ్ఛికంగా బయటపడింది. ఏ విధంగా కూడా మనం చెప్పుకోవచ్చు.” ఇది మంచుకొండ యొక్క కొన మాత్రమే”. అంటే, గాజాలో పాలస్తీనియన్లపై అమెరికా మద్దతుతో జరుగుతున్న జియోనిస్ట్ మారణహోమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ నివేదిక అక్కడ జరుగుతున్న భయానక సంఘటనలను వివరించిన ఒక సూచన మాత్రమే. ఇంతలో, అమెరికా ఏక పక్ష మద్దతుతో ఇజ్రాయెల్ మారణహోమం నిర్వహిస్తున్న , గాజాలో “బేషరతుగా మరియు శాశ్వతంగా” కాల్పుల విరమణకు పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చేసిన ముసాయిదా తీర్మానాన్ని మళ్ళీ అమెరికా “వీటో” చేసింది. దీనికి కొనసాగింపుగా, జూన్ 5న, ట్రంప్ పరిపాలనలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నెతన్యాహుపై అరెస్ట్ వారెంట్ జారీ చేయడంపై మరియు ఆఫ్ఘన్ దురాక్రమణ సమయంలో అమెరికా యుద్ధ నేరాలపై కేసును ప్రారంభించాలనే అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు( ఐసిసి) నిర్ణయంపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో నలుగురు న్యాయమూర్తులపై ఆంక్షలు జారీ చేయడం ద్వారా అపూర్వమైన ప్రతీకార చర్యకు దిగింది. నెతన్యాహు యుద్ధ నేరాలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు( ఐసిసి) ఆరోపణలపై ట్రంప్ పరిపాలన ఆరోపణ ఏమిటంటే, అది అమెరికా మరియు దాని మిత్రదేశమైన ఇజ్రాయెల్ యొక్క జాతీయ భద్రత మరియు సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తుందని. యుద్ధ నేరాలు మరియు ఊహించలేని దురాగతాలను ఖండిస్తూనే, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసిసి) బందీలందరినీ విడుదల చేయాలని మరియు గాజావాసులకు మానవతా సహాయంపై ఉన్న అన్ని ఆంక్షలను ఎత్తివేయాలని కూడా డిమాండ్ చేసింది.

పాలస్తీనియన్ల నిర్మూలనలో భౌతిక మరియు సైనిక మద్దతు కోసం జియోనిస్ట్ ఇజ్రాయెల్ ని మధ్యప్రాచ్యంలో అమెరికా తన ‘సైనిక స్థావరం’గా ఏర్పాటు చేసుకున్నది. అమెరికా చేస్తున్న ఈ దారుణాన్ని , ఇజ్రాయిల్ అమెరికాపై ఆధారపడటం అనేది అంగీకరించబడిన వాస్తవం. అయితే, జాతి ప్రక్షాళన మరియు పాలస్తీనియన్ల నిర్మూలనకు ఉపయోగించిన పద్ధతి, వారి క్రూరమైన హంతకులను గౌరవించడంతో సహా, అమెరికన్లు స్థానిక అమెరికన్లను( స్థానిక అమెరికన్లను ఇండియన్ అమెరికన్లు అని అంటారు). నిర్మూలించినప్పుడు ఉపయోగించిన పద్ధతి నుండి కూడా కాపీ చేయబడింది - ఈ అంశం తరచుగా తక్కువగానూ, స్వల్పంగానూ చర్చించబడుతుంది. ఉదాహరణకు, అమాయక పౌరులపై కాల్పుల ఆదేశాలు జారీ చేసిన ఇజ్రాయెల్ అధికారికి జియోనిస్ట్ ఆక్రమణ సైన్యం ఇచ్చిన పదోన్నతి, అమెరికాలోని స్థానిక ప్రజలపై దాడిలో అమెరికా చేసిన దానికి పునరావృతం. అమెరికాలోని అసలు స్థానిక నివాసులను లేదా స్థానిక ప్రజలను హంతకులుగా మరియు సామూహిక హత్య చేసినవారికి గౌరవాలు మరియు పతకాలు ఇవ్వడం అనేది ఒక శతాబ్దానికి పైగా “పశ్చిమ దిశగా విస్తరణ” అని పిలవబడే భాగంగా అమెరికా( యూఎస్)లో అమలులో ఉన్న అధికారిక ఆచారం.ఇది మరింత ప్రత్యేకంగా 1776 నుండి 1898 వరకు అమల్లో ఉంది. అంటే, స్థానిక అమెరికన్లను నిర్మూలించే సైనికులకు భూమితో సహా భౌతిక సంపదను మంజూరు చేయడం, ప్రధానంగా యువతను నిర్మూలన కార్యక్రమానికి ఆకర్షించడానికి గుర్తింపు పొందిన అభ్యాసం. వాస్తవానికి, అమెరికన్ అంతర్యుద్ధం సమయంలో కూడా మెడల్ ఆఫ్ ఆనర్ ఒక అధికారిక విధానంగా ఉన్నది. అబ్రహం లింకన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అత్యంత దారుణమైన నిర్మూలన మరియు భయానక సంఘటనలు జరగడం ఒక యదార్థమైన విషయం. స్థానిక అమెరికన్ల పట్ల ఆయన వైఖరికి, ఆఫ్రికన్ అమెరికన్ల పట్ల ఆయన వైఖరికి ,మానవతావాద దృక్పథానికి ప్రత్యక్ష వ్యతిరేకం. అమెరికన్ చరిత్రలో అత్యధిక సంఖ్యలో స్థానిక (ఇండియన్ అమెరికన్ )ప్రజలను ఉరితీయాలని ఆదేశించిన అమెరికా అధ్యక్షుడు కూడా ఆయనే. ఉదాహరణకు, 1862లో, లింకన్ పదవీకాలం తర్వాత ఒక సంవత్సరం లోపు, 21 ఏళ్లు పైబడిన ప్రతి అమెరికన్ పౌరుడు కేవలం 10 డాలర్ల రిజిస్ట్రేషన్ ఫీజుతో “ఇండియన్ యుద్ధాలు” (అంటే, స్థానికులు లేదా ఇండియన్లు- స్థానిక అమెరికన్లపై యుద్ధం)లో పాల్గొనవచ్చు మరియు పశ్చిమాన 160 ఎకరాల వరకు భూమిని స్వాధీనం చేసుకోవచ్చు అని అమెరికా హోమ్‌స్టెడ్ చట్టాన్ని అమలు చేసింది. భూమికి ఆకర్షితులైన శ్వేతజాతీయులు విస్తారమైన ఇండియన్ అమెరికన్ ప్రాంతాలలోకి చొరబడి, వేలాది మంది స్థానిక ప్రజల మరణానికి దారితీసిన ఒక మారణహోమం ప్రారంభించారు. బేర్ రివర్ మారణహోమం అనేది అమెరికా( యూఎస్) సైనికులు జరిపిన దాడి. దీని ఫలితంగా 1863 జనవరి 29న షోషోన్ శీతాకాల శిబిరంలో 250 నుండి 400 మంది పిల్లలు, మహిళలు మరియు పురుషులు మరణించారు. దీనిని అమెరికా (యూఎస్) సైన్యం స్థానిక అమెరికన్లపై జరిగిన అతిపెద్ద సామూహిక హత్యగా అభివర్ణించారు. 1864 సాండ్ క్రీక్ మారణహోమం అత్యంత భయంకరమైన వాటిలో ఒకటిగా పరిగణించబడుతుంది. దీనికి కల్నల్ జాన్ చివింగ్టన్ నాయకత్వం వహించిన 700 మంది బలగాలు 160 మంది శాంతియుత స్థానికులను ఊచకోత కోశాయి. వీరిలో మూడింట రెండు వంతుల మంది మహిళలు, పిల్లలు మరియు శిశువులు ఉన్నారు. చివింగ్టన్ మరియు అతని పురుషులు మానవ పిండాలు మరియు పురుష మరియు స్త్రీ జననేంద్రియాలతో సహా తలలు మరియు ఇతర శరీర భాగాలను ట్రోఫీలుగా తీసుకున్నారు. డాక్యుమెంట్ చేయబడినట్లుగా, అతను ఇలా అన్నాడు: “ ఇండియన్ అమెరికన్ల పట్ల సానుభూతి చూపే ఏ వ్యక్తినైనా తిట్టండి! ... నేను ఇండియన్ అమెరికన్ లను చంపడానికి వచ్చాను మరియు దేవుని స్వర్గం క్రింద స్థానిక అమెరికన్లను ( స్థానిక అమెరికన్లను ఇండియన్లు అని అంటారు) లను చంపడానికి ఏ మార్గాన్నైనా ఉపయోగించడం సరైనదనీ మరియు గౌరవప్రదమని నమ్ముతాను. ... పెద్ద మరియు చిన్న అందరినీ చంపి తలలు ఎగరవేయండి. కొట్టండిబీ తరిమి తరిమి కొట్టండి. ఈ ఆచారం 19వ శతాబ్దం చివరి వరకు కొనసాగింది. డిసెంబర్ 1890లో, దక్షిణ డకోటాలోని వౌండెడ్ నీ వద్ద దాదాపు 200 మంది స్థానికులను అమెరికా (యు ఎస్) సైన్యం సెవెంత్ కావల్రీ ఊచకోత కోసిన తరువాత, అధ్యక్షుడు బెంజమిన్ హారిసన్ నిరాయుధులైన ప్రజలను సామూహికంగా హత్య చేసినందుకు 20 మంది సైనికులకు మెడల్ ఆఫ్ ఆనర్‌ను ప్రదానం చేశారు. జాతి ప్రక్షాళన మొత్తం కాలంలో అమెరికా (యూఎస్) ప్రభుత్వ నాయకులు “ ఇండియన్ అమెరికన్ ల (స్థానిక అమెరికన్ల)” చర్మాన్ని ఒలిచి పొడవైన బూట్లు తయారు చేయవచ్చని, ఇండియన్ అమెరికన్ లను నిర్మూలించాలని లేదా ఎవరూ వెళ్లని ప్రదేశాలకు తరిమికొట్టాలని, ఇండియన్ లను త్వరగా తుడిచిపెట్టాలని మరియు చనిపోయిన ఇండియన్( స్థానిక అమెరికన్లు) లను మాత్రమే మంచి ఇండియన్ లనిబహిరంగంగా పేర్కొన్నారు. అమెరికన్ సైనికులు ఇండియన్( స్థానిక అమెరికన్లు) ల వధను సహజమైనదిగా, గౌరవంగా కూడా చూశారు మరియు వారందరినీ చంపే వరకు విశ్రాంతి తీసుకోరు. ఇలాంటి ద్వేషపూరిత వాక్చాతుర్యం మరియు దురాగతాలు చాలా ఉన్నాయి. మరియు స్థానిక అమెరికన్ నిర్మూలన మోనోగ్రాఫ్‌లలో నమోదు చేయబడ్డాయి. ఈ వాదన యొక్క ఫలితం ఏమిటంటే, ఈ రోజు దురదృష్టవంతులైన పాలస్తీనియన్లపై జరిగిన దారుణాలు, మొసాద్-సంబంధిత గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ నిర్వహించే ఆహార పంపిణీ ప్రదేశాలలో వారిపై జరిగిన మారణహోమాలు, అమెరికా ‘సెటిలర్ వలసవాదులు’ స్థానిక అమెరికన్లపై అనుసరించిన కాలపరీక్షకు గురైన నిర్మూలన వ్యూహాల నుండి కాపీ చేయబడ్డాయి. బహుశా, భూమిపై ఏ పాలక వర్గం కూడా అమెరికా స్థానిక అమెరికన్లపై అమలు చేసిన నేరం మరియు పూర్తిగా నాశనం చేయటాన్ని( హోలోకాస్ట్‌లను) అధిగమించలేదు. నేడు, యుద్ధానంతర ‘డీకోలనైజేషన్’ సమయంలో అమెరికా మరియు బ్రిటన్ పాలస్తీనియన్లపై విధించిన ‘సెటిలర్ వలసవాది’గా జియోనిస్ట్ ఇజ్రాయెల్ గాజాలో అదే యాంకీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఖచ్చితంగా చెప్పాలంటే, అమెరికా పూర్తి సైనిక మరియు రాజకీయ-ఆర్థిక మద్దతుతో పాటు, జియోనిస్టులు పాలస్తీనియన్లపై అమలు చేసిన నిర్మూలన వ్యూహం కూడా అమెరికా భయానక పథం నుండి వారసత్వంగా వచ్చింది!

**-పీజే జేమ్స్, ప్రధాన కార్యదర్శి సిపిఐ**
**తెలుగు స్వేచ్ఛానుసరణ: మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ**
**82477 28296.**

# విజయానికి దారితీసే వైఫల్య పాఠాలు

భక్తి



విజయం అనేది ప్రయాణంలో చివరి మలుపు మాత్రమే, మార్గంలో ఎదురయ్యే ప్రతి వైఫల్యమూ ఓ పాఠశాలవలె. మనల్ని ఎదుగుదలకు నడిపించే మార్గంలో, కుంగిపోకుండా ముందడుగు వేయడమే నిజమైన విజయం.మానవుడి ఎదుగుదల, పరిణామ క్రమంలో అనేకసార్లు వైఫల్యాలు ఎదురవడం సహజం. వైఫల్యం కచ్చితంగా మనల్ని కుంగదీస్తుంది. కొన్నిసార్లు మానసిక ఒత్తిడి నుంచి ఆత్మహత్య వరకూ... దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. కానీ వైఫల్యానికి ఒక సానుకూలమైన కోణం కూడా ఉంది. దాని నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. కొత్త ఆలోచనలు చేయవచ్చు. కొత్త ఆశలు చిగురింపజేసుకోవచ్చు. ఇవన్నీ మన ప్రయాణానికి కొత్త దిశను అందిస్తాయి.

సమస్యలు శత్రువులు కాదు....

మన జీవితాల్లో విజయం కన్నా వైఫల్యమే ఎక్కువ సార్లు ఎదురవుతుందనేది ఒక వాస్తవం. కాబట్టి, వైఫల్యాలకు కుంగిపోకుండా, వాటి నుంచి పాఠాలు నేర్చుకోవాలి, ముందుకి సాగుతూ ఉండాలి. మనం విఫలమైనప్పుడు... అంతకుముందు చేసిన తప్పులు మళ్ళీ చెయ్యకుండా జాగ్రత్త పడాలి. మన తప్పుల నుంచి మనం నేర్చుకున్నంతకాలం... అవి మనకి ఎలాంటి హానీ చెయ్యలేవు. విజయవంతమైన వ్యక్తులు కూడా విఫలమైన వ్యక్తుల్లాగానే వైఫల్యాలు ఎదుర్కొంటూ ఉంటారనేది నమ్మడం కష్టమైనప్పటికీ అది వాస్తవం. కానీ తేడా ఏమిటంటే... వాళ్ళు తమను తాము మెరుగుపరుచుకొని, తమ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ప్రగతి దిశగా ముందుకు సాగుతూ ఉంటారు. ఎందుకంటే విజయం అనేది వైఫల్యానికి అవతలి చివర్లో ఉంటుది. విజేతలు తమ విజయంకోసం సాగించిన పయనంలో అనేకసార్లు విఫలమైనవారే. కానీ వాళ్ళు ఒక వైఫల్యంగా తమను ఎన్నటికీ పరిగణించుకోరు. మహా భక్తురాలు, కవయిత్రి మీరాబాయి ఒక రాణి. ఆమె భర్తను కోల్పోయిన తరువాత బంధువులు ఎంతగానో వేధించారు, హింసించారు. చిత్తోడ్‌గఢ్ రాజమందిరాన్ని విడిచి ఆమె బయటకు పోవాల్సి వచ్చింది. కానీ ఈ ప్రతికూలతను ఒక అవకాశంగా ఆమె మార్చుకుంది. బృందావనానికి వెళ్ళి, అక్కడే నివసిస్తూ ఆధ్యాత్మిక సంపదను పోగు చేసుకుంది. కాబట్టి గొప్పవారు తమకు ఎదురైన కష్టాలకు కుంగిపోరు. తమ అంతరంగాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఒక అవకాశంగా దాన్ని మలచుకుంటారు. సమస్యలు మనకు శత్రువులు కాదు. అవి నేర్చుకోవడానికి మనకు అనేక అవకాశాలు ఇస్తాయి. కొత్త దృక్పథంతో జీవితాన్ని చూసేలా చేస్తాయి. ఆత్మశోధనకు ఆస్కారం కల్పిస్తాయి. మనలో దాగి ఉన్న సామర్థ్యాలను బయటకు తీయడానికి దోహదం చేస్తాయి.

## పల్లవుల కాలంనాటి శిల్పాలు లభ్యం





చెన్నై-నవభూమి: విల్లుపురం జిల్లా తిరువెనైనల్లూరు సమీపంలోని మేల్‌దనియాళంపట్టు గ్రామంలో పురావస్తుశాఖ జరిపిన తవ్వకాల్లో పల్లవరాజుల కాలంనాటి దేవతామూర్తుల శిల్పాలు లభ్యమయ్యాయి. ఈ గ్రామంలో విల్లుపురంకు చెందిన పురావస్తుశాఖ పరిశోధకులు సెంగుట్టువన్, తమిళలగన్ పర్యవేక్షణలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిపిన తవ్వకాల్లో పల్లవరాజుల కాలంనాటి కొరవై, మూర్తదేవి శిల్పాలు బయల్పడ్డాయి. వీటిన పరిశీలించిన పరిశోధకులు దక్షిణ ప్రాంతాన్ని పరిపాలించిన పల్లవరాజ(వంశీయులు వందల సంఖ్యలో దేవాలయాలను నిర్మించి నిత్యపూజలు చేయించారని, ఆ రీతిలో విల్లుపురం జిల్లాలో నిర్మించిన ఆలయాల్లో మేల్‌దనియాళంపట్టు గ్రామం చెం ంద ప ంద ట ్ట న విష్ణుదుర్గాలయం ఒకటని తెలిపారు. ఈ ఆలయం గర్భగుడిలో ప్రస్తుతం లభ్యమైన అమ్మవార్ల విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు చేసేవారని, ఈ ఆలయానికి వెళ్ళేందుకు 8 సొరంగ మార్గాలు కూడా నిర్మించినట్లు చరిత్ర చెబుతోందని తెలిపారు. సుమారు 1,200 ఏళ్ళ (8వ శతాబ్దం) నాటి ఈ శిల్పాలను భద్రపరిచేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అప్పగించినట్లు పరిశోధకులు తెలిపారు.



## మెడలో పాముతో మద్యం దుకాణానికి వచ్చి..



చెన్నై-నవభూమి: ధర్మపురి జిల్లాలో ఓ తాగుబోతు చేసిన పనికి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. జిల్లాలోని ఫోర్ రోడ్స్ సమీపంలో టాస్మాక్ మద్యం షాపు ఉండగా, ఓ యువకుడు మెడలో పాము వేసుకుని వచ్చాడు. ఆ సమయంలో అక్కడ ఉన్నవారంతా భయంతో పరుగులు తీశారు. టాస్మాక్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ యువకుడు అడిగిన మద్యాన్ని ఇచ్చి వెళ్ళిపోవాలని కోరారు.
అయితే, ఆ యువకుడు మాత్రం అక్కడే మద్యాన్ని తాను తాగడంతో పాటు పాముకు తాగించుకుంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. అయితే, మెడలో పాముతో నడిచి వెళుతున్న ఆ తాగుబోతును చూసి పాదాచారులు, స్థానికులు భయపడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఆ యువకుడుని అదుపులోకి తీసుకున్నారు.

## ఏ తల్లి కన్నబిడ్డో.. చెట్ల పొదల్లో నవజాత శిశువు



చెన్నై-నవభూమి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి ప్రభుత్వాస్పత్రి వెనుకనున్న ఖాళీ స్థలంలో నవజాత శిశువును గుర్తుతెలియని వ్యక్తులు పారేశారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం ఉదయం తిరుత్తణి ప్రభుత్వాసుపత్రి వెనుక ఖాళీ స్థలం నుంచి పసిబిడ్డ ఏడుపు వినిపించడంతో అక్కడి స్థానికులు వెళ్ళిచూడగా, చెట్లపొదల్లో ఓ పసిబిడ్డ కనిపించింది.
%దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ బిడ్డను ప్రభుత్వాస్పత్రిలోని పిల్లల అత్యవసర వార్డుకు తరలించారు. ప్రస్తుతం ఆ బిడ్డ క్షేమంగా ఉందని, వైద్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు చెట్ల పొదల్లో బిడ్డను పారేసిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.
అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఆమె చెప్పిందే జరిగింది

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఆమె చెప్పిందే జరిగింది



అహ్మదాబాద్-నవభూమి: అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంతో దేశం మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రపంచ దేశాలు సైతం ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనలో ఏకంగా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 169 మంది ఇండియన్స్ కాగా.. 53 మంది యూకేకు చెందిన వారు.. ఏడుగురు పోర్చుగీస్.. కెనడాకు చెందిన ఓ వ్యక్తి ఉన్నాడు. వీరంతా సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఓ వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. **6 నెలల ముందే జ్యోష్యం..** ప్రముఖ జ్యోతిష్యురాలు షర్మిష్ట.. ఈ విమాన ప్రమాదం గురించి ముందే చెప్పారు. 6 నెలల ముందే దేశంలో విమాన ప్రమాదం జరుగుతుందని హెచ్చరించారు. విమానం కూలడానికి వారం ముందు కూడా ఆమె ఇదే విషయం చెప్పారు. ఆమె చెప్పిందే జరిగింది. 2024, డిసెంబర్ 29వ తేదీన ఆమె తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో ..'2025లో విమానయాన రంగం మంచిగా పని చేస్తుంది. దాంతోపాటు విమాన ప్రమాదం జరిగి అందరినీ షాక్‌కు గురిచేస్తుంది. నేను ఇది రెండు నెలల క్రితమే ఊహించాను' అని పేర్కొన్నారు. ప్రమాదం జరగడానికి 6 రోజుల ముందు కూడా ఆమె ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'టాటా కంపెనీ రఫేల్ యుద్ధ విమానాలను హైదరాబాద్‌లో తయారు చేస్తుంది. వచ్చే రెండేళ్లలో .. స్పేస్, శాటిలైట్ ఇంజనీరింగ్, స్పేస్ టూరిజం విషయంలో ఇస్రో ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరుస్తుంది. 2025లో విమాన ప్రమాదం జరుగుతుందని నాకు గట్టిగా అనిపిస్తోంది' అని పేర్కొన్నారు. ఆమె జూన్ 5వ తేదీన పోస్టు పెడితే.. జూన్ 12వ తేదీన విమానం కుప్పకూలిపోయింది. ప్రస్తుతం షర్మిష్ట పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## కులదైవం అంటూనే గునపాలతో గుచ్చుతారా..

చెన్నై-నవభూమి: 'మా అందరి కులదైవం మీరే అని పొగడుతూనే నా గుండెల్లో గునపాలు దించుతున్నారు. అన్నింటికీ మా అయ్యగారేనని చెబుతూ నన్ను అధఃపాతాళంలోకి తొక్కేస్తున్నారు. అడుగడుగునా అవమానిస్తున్నారు. ఒంటరిని చేసి, మూలన కూర్చోబెట్టాలని కుట్ర పన్నుతున్నారు' అంటూ పీఎంకే వ్యవస్థాపకుడు రాందాస్ తన కుమారుడైన పీఎంకే అధ్యక్షుడు అన్బుమణిపై నిప్పులు చెరిగారు. గురువారం దిండివనం తైలాపురం గార్డెన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తనకు పార్టీ కార్యాచరణ అధ్యక్షుడి (అన్బుమణి)కి మధ్య సాగిన చర్చలు 'డ్రా'గా ముగిశాయని, పార్టీలోని 34 విభాగాలకు చెందిన 14 మంది పెద్దలు ఇద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయన్నారు. వారి సూచన మేరకు పార్టీ అధ్యక్ష పదవి విడిచిపెట్టేందుకు సిద్ధమైన అన్బుమణి చర్చలకు రాకుండా మొండికేశారన్నారు. ఆ తర్వాతే తాను తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యానన్నారు. అన్బుమణి పార్టీని పూర్తిగా కమ్మేయాలని ప్రయత్నిస్తున్నాడని, తన మనవడు ముకుందన్‌కు పార్టీ పదవి ఎందుకివ్వకూడదని ప్రశ్నిస్తే 'మీకేం తెలియదు. గేటు మూసుకుని మునిమనవళ్ళతో ఆడుకోండి' అంటూ యెద్దేవా చేశాడని ఆరోపించారు. తాను రోజూ వేలాదిమంది పార్టీ శ్రేణులను కలుసుకుంటూనే ఉన్నానని, వన్నియార్లంతా తనను కులదైవంగా భావిస్తున్నారని, వారికి తానే మార్గదర్శకుడిగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. 46 యేళ్లపాటు కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చిన పీఎంకేకు అధ్యక్షుడిగా ఉండే హక్కు తనకు లేదా అని ప్రశ్నిస్తూ.. ఇలా అడగడమే తనకు అవమానంగా వుందని రాందాస్ తీవ్ర ఆవేదన చెందారు. తాను దశాబ్దాలపాటు శ్రమించి నిర్మించిన పీఎంకే కోటలో అద్దెకు దిగిన అన్బుమణి తనను మెడపట్టి గెంటేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. జిల్లా కార్యదర్శులు తనను కలుసుకోకుండా అన్బుమణి ప్రయత్నిస్తున్నాడని, వేకువజామున వారికి ఫోన్ చేసి పార్టీ వ్యవస్థాపకుడి వద్దకు వెళ్లకూడదని బెదిరించాడని తెలిపారు. మరో మూడేళ్లు అన్బుమణి ఓపికపడితే తానే అతడికి పట్టాభిషేకం చేసేవాడినని, పార్టీని పూర్తిగా అప్పగించేవాడినన్నారు.

# ఎయిర్ హోస్టెస్ కోసం కుటుంబం ఎదురుచూపులు



అహ్మదాబాద్-నవభూమి: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం రోజ మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం గురించి అందరికీ తెలిసిందే. ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో మొత్తంగా 242 మంది ఉండగా.. అందులో ఒకే ఒక్క వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. మిగతా వారంతా చనిపోయినట్లు ఇప్పటికే అధికారులు వెల్లడించారు. అయితే మృతుల్లోనే మణిపూర్‌కు చెందిన 20 ఏళ్ల కొంగ్రైలత్పం నంగ్తోయి శర్మ అనే క్యాబిన్ సిబ్బంది కూడా ఉండగా.. ఆమె ఇంకా బతికే ఉందనే ఆశతో బతుకుతున్నారు ఆమె కుటుంబ సభ్యులు. ముఖ్యంగా ప్రమాదం జరిగిందని తెలిసిన తర్వాత నుంచి ఆమెను ఫోన్ చేస్తుండగా.. అది ఇప్పటికీ రింగ్ అవుతూనే ఉందని, ఆన్‌లైన్‌లో ఉన్నట్లే చూపిస్తోందని చెబుతున్నారు. ఇదంతా చూస్తుంటే ఆమె బతికుండొచ్చనే నమ్మకం తమకు ఏర్పడుతుందని చెబుతూనే కన్నీటి పర్యంతం అవుతున్నారు.
మణిపూర్‌లోని తౌబల్ జిల్లాకు చెందిన 20 ఏళ్ల కొంగ్రైలత్పం నంగ్తోయి శర్మ.. ప్రమాదానికి గురైన అహ్మదాబాద్ విమానంలో క్యాబిన్ సిబ్బందిగా విధులు నిర్వహించింది. అయితే ప్రమాద సమయంలో విమానంలో మొత్తంగా 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు సహా 10 మంది సిబ్బంది ఉండగా.. వీరిలో ఒకే ఒక్క వ్యక్తి ప్రాణాలతో బయటపడినట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించారు. మిగతా వారంతా చనిపోయారని చెప్పారు. కానీ విమాన సిబ్బందిగా పని చేసిన నంగ్తోయి శర్మ మాత్రం ఇంకా బతికే ఉందని ఆమె కుటుంబం నమ్ముతోంది. ప్రమాదం జరిగిన గంటల తర్వాత కూడా ఆమె ఫోన్ మోగుతూ ఉండటంతో.. ఆమె ఇంకా ప్రాణాలతోనే ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా విమానం టేకాఫ్ కావడానికి కొద్ది నిమిషాల ముందే.. నంగ్తోయి తన కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు చెబుతున్నారు. తాను లండన్ వెళ్తున్నానని. కొద్ది నిమిషాల్లో టేకాఫ్ అవుతామని వివరించినట్లు పేర్కొంటున్నారు. అయితే విమానంలో ఉండడం వల్ల కొంతసేపు మాట్లాడే అవకాశం ఉండదని కూడా ఆమె చెప్పిందని.. అవే చివరి మాటలు అవుతాయని అస్సలే ఊహించలేదంటూ కన్నీటిపర్యంతం అయ్యారు. అయితే నంగ్తోయి మూడేళ్లుగా ఎయిర్ ఇండియాలో క్యాబిన్ సిబ్బందిగా పనిచేస్తోందని.. విమాన ప్రయాణాలు ఆమెకు కొత్తేమీ కాదని చెప్పారు. ఇంఫాల్‌లో జరిగిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో నంగ్తోయి ఎంపిక అయింది.. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న ఆమె ముంబైలో స్థిరపడినట్లు వివరించారు. నంగ్తోయికి ఆకాశం అంటే ఎంతో ఇష్టం అని కానీ విమాన ప్రమాదాలంటే చాలా భయపడేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఒకసారి ఆమె తన కజిన్‌తో విమాన ప్రమాదాలంటే తనకు చాలా భయం అని చెప్పినట్లు గుర్తు చేశారు. ఒకవేళ తాను విమాన ప్రమాదంలో ఇరుక్కుంటే ఏం చేయాలో కూడా తనకు తెలియదని చెప్పినట్లు వివరిస్తూ.. కన్నీళ్లు పెట్టుకున్నారు. మరోవైపు నంగ్తోయి సోదరి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని చెప్పారు. "నంగ్తోయి చనిపోయిందని తప్పుడు వార్తలు వస్తున్నాయి. ఆమె ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. అసలు నిజం ఏమిటో తెలుసుకోవడానికి మేము ప్రయత్నిస్తున్నాము. కానీ ఇలాంటి పోస్టులు మమ్మల్ని మరింత బాధపెడుతున్నాయి" అని ఆమె సోదరి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆమె ఫోన్ చేస్తూనే ఉన్నామని.. చెప్పారు. అది రింగ్ కూడా అయిందని.. కానీ ఎవరూ ఫోన్ ఎత్తలేదని అన్నారు. బ్యాటరీ అయిపోతుందని భావించి 6 గంటల తర్వాత నుంచి ఫోన్ చేయడం ఆపేసినట్లు వెల్లడించారు. నంగ్తోయి ఫోన్ రింగ్‌టోన్ విన్న ప్రతీసారి ఆమె ఇంకా బతికే ఉందని తమకు అనిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అధికారికంగా మృతుల జాబితా ఇంకా విడుదల కాకపోవడం, ఫోన్ ఇంకా రింగ్ అవుతూనే ఉండడంతో ఆమె బతికే ఉందని కుటుంబ సభ్యులు బలంగా నమ్ముతున్నారు. ముఖ్యంగా ఆమెను గుర్తించి వెతకడానికి బంధువులంతా అహ్మదాబాద్‌కు బయలుదేరారు.

# నడిరోడ్డుపై కూలిన మెట్రో రైలు ట్రాక్ కాంక్రీట్ బీమ్



చెన్నై-నవభూమి: తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో నిర్మాణంలో ఉన్న మెట్రో రైల్వే ట్రాక్ ఒక ప్రధాన భాగం కూలిపోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో సంభవించిన ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. చెన్నై పశ్చిమ ప్రాంతంలోని వలసరవాక్కం నివాస ప్రాంతం సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో భాగంగా ఒక భారీ కాంక్రీట్ బీమ్ నడిరోడ్డుపై కూలిపోయిందని ఘటనా స్థలంలో ఉన్న పోలీసు అధికారులు వెల్లడించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ ప్రమాదం నందంబక్కం ప్రాంతంలోని డీఎల్‌ఎఫ్ ఐటీ సెజ్, ఎల్ అండ్ టీ కన్‌స్ట్రక్షన్ క్యాంపస్ సమీపంలో.. రద్దీగా ఉండే మౌంట్-పూనమల్లి రోడ్ కారిడార్‌లో చోటు చేసుకుంది. పూనమల్లి నుంచి నందంబక్కం మీదుగా పోరూర్‌ను కలిపే మెట్రో లైన్ మార్గంలో ఈ ఘటన జరిగింది. మెట్రో బీమ్ అంటే సాధారణంగా ఎత్తైన మెట్రో రైలు ట్రాక్‌ల నిర్మాణంలో భూమికి సమాంతరంగా కాంక్రీట్ లేదా స్టీల్‌తో నిర్మించేది. ఇక ఈ ఘటనపై చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. విమాన ప్రమాదాన్ని ముందే చెప్పిన ఆస్ట్రాలజర్.. ఎవరీ శర్మిష్ఠ? పాత ట్వీట్ వైరల్
ఎయిరిండియా ప్రమాదాన్ని ముందే పసిగట్టిన ప్రయాణికుడు.. వెలుగులోకి షాకింగ్ నిజాలు
అందులో మనపాక్కంలోని లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ) హెడ్ క్వార్టర్స్ మెయిన్ గేటు సమీపంలో ఒక వారం క్రితం ఏర్పాటు చేసిన 2 ఐ-గిర్డర్లు.. వాటి సపోర్టింగ్ ఎ-ఫ్రేమ్‌లలో ఒకటి జారిపోవడంతో కూలిపోయినట్లు సీఎంఆర్ఎల్ అధికారులు ధృవీకరించారు. ఈ నేపథ్యంలోనే చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్, కాంట్రాక్టర్లతో కలిసి ప్రమాదం జరిగిన ప్రాంతంలో శిథిలాలను తొలగించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. అదే సమయంలో అసలు ఆ కాంక్రీట్ బీమ్ కూలిపోవడానికి గల కారణాన్ని నిర్ధారించడానికి.. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఒకరు చనిపోయినట్లు మెట్రో రైల్ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఒక సమగ్ర దర్యాప్తు జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి గిర్డర్లు కూలినప్పుడు శిథిలాల కింద చిక్కుకుపోయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచినట్లు వెల్లడించారు. మరణించిన వ్యక్తి ఎవరు అనేది గుర్తించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెన్నై మెట్రో నిర్మాణానికి సంబంధించి ఇటీవల మరో సంఘటన చోటు చేసుకుంది. గత నెలలో మెరీనా బీచ్ సమీపంలోని నొచికుప్పం ప్రాంతంలోని ఒక బహుళ అంతస్తుల నివాస భవనం బాల్కనీ అకస్మాత్తుగా కూలిపోయింది. అయితే దానికి సమీపంలోని చెన్నై మెట్రో నిర్మాణం వల్ల కలిగే ప్రకంపనలే ఈ సంఘటనకు కారణమని కొంతమంది స్థానికులు ఆరోపించారు.

## ఢిల్లీ పెత్తనాన్ని ఎప్పటికీ అనుమతించం..



చెన్నై-నవభూమి: ఢిల్లీ నుండి రాష్ట్రంపై పెత్తనం చెలాయించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. సేలంలోని మోహన్‌కుమార మంగళం ప్రభుత్వ వైద్యకళాశాల మైదానంలో గురువారం ఉదయం ఏర్పాటు చేసిన సభలో రూ.880 కోట్లతో నిర్మించనున్న జౌళి పార్కుకు, రూ.100 కోట్లతో నిర్మించనున్న కొత్త గ్రంథాలయ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.225 కోట్లతో పూర్తయిన పథకాలకు ప్రారంభోత్సవం చేసిన ఆయన 1,01,203 మంది లబ్ధిదారులకు సహాయాలు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల మదురైలో పర్యటించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు విడుదలయ్యే నిధులను మళ్లించి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నట్లు అసత్య ఆరోపణలు చేశారని, వాస్తవానికి కేంద్రం అమలు చేస్తున్న తాగునీటి పథకం, ప్రధాని ఆవాస్ యోజన పథకం తదితర పథకాలకు నిధులు చాలకపోతే తమ ప్రభుత్వమే 50 శాతం నిధులు సమకూర్చి ఆ పథకాలను పూర్తి చేస్తోందని, ఈ చేదు నిజం అమిత్‌షాకు తెలియకపోవటం గర్హనీయమన్నారు. మదురైలో రోజంతా పర్యటించిన అమిత్‌షాకు అక్కడ ఎయిమ్స్ ఆస్ప త్రి నిర్మాణ పనులు ఎలా నత్తనడకన జరుగుతున్నాయో తెలియకపోవటం శోచనీయమన్నారు.
పదేళ్లుగా ఎయిమ్స్ ఆస్పత్రి పనులు జరుగుతున్నాయంటే అక్కడ ఆస్పత్రి నిర్మిస్తున్నారా? లేక అంతరిక్ష పరిశోధన కేంద్రం నిర్మిస్తున్నారో తనకు అర్థం కావటం లేదని స్టాలిన్ ఎద్దేవా చేశారు. డీఎంకే గత నాలుగేళ్లలో మదురై నగరంలో అమలు చేసిన పథకాలను తెలుసుకుంటే కేంద్రంలోని పాలకులు ఆశ్చర్యపోతారన్నారు. కలైంజర్ శతజయంతి స్మారక గ్రంథాలయం, జల్లికట్టు స్టేడియం, కీళడి ఎగ్జిబిషన్ అంటూ పలు పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. అమిత్‌షాలాగే కేంద్ర మంత్రి షెకావత్‌కూడా తమిళుల ప్రాచీన నాగరికత లోకానికి తెలియకుండా ఉండేందుకు కీళడి తవ్వకాల నివేదికలపై పసలేని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. తమిళుల ప్రాచీన నాగరికతను, సంస్కృతిని నాశనం చేసేందుకు కేంద్రం కంకణం కట్టుకుందని స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కీళడి తవ్వకాల్లో లభించిన వస్తువులన్నీ తమిళుల నాగరికత ఐదువేల సంవత్సరాల నాటిదని రుజువు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని, దానిపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) పల్లెత్తుమాట మాట్లాడకుండా మౌనం పాటించి కేంద్రానికి గులాంగిరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని అమిత్‌షా చెబుతుంటే ఈపీఎస్ నవ్వి ఊరుకుంటున్నారని తెలిపారు.
సేలం జిల్లాకు వరాల జల్లు...ఈ సభలో సేలం జిల్లాకు స్టాలిన్ ఆరు వరాలను ప్రకటించారు. ఆ మేరకు సేలంలో రూ.100 కోట్లతో రహదారులను అభివృద్ధి పరుస్తామని, సేలం సెవ్వాపేట సంతను రూ.9కోట్లతో అభివృద్ధి పరచనున్నామని, శంకగిరి మున్సిపాలిటీలో కొత్త వాణిజ్య సముదాయం నిర్మిస్తామని, మేట్టూరు నరసింగాపురంలో కొత్త పురపాలక సంఘాల భవనాలు నిర్మిస్తామని, ఆత్తూరులో రూ.5 కోట్లతో సమగ్ర నీటి పథకాలు అమలు చేస్తామని చెప్పారు. ఇదేవిధంగా తారామంగళం, ఎడప్పాడి, ఆత్తూరు ప్రాంతాల్లో కొత్త నీటి పథకాలు అమలు చేస్తామని, తలైవాసల్ ఇళుప్పనత్తం వ్యవసాయ విక్రయ కేంద్రాన్ని రూ.10 కోట్లతో అభివృద్ధిపరుస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఈవీ వేలు, ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం, రాజేంద్రన్, ఎంపీలు సెల్వగణపతి, మలైయరసన్, మాతేశ్వరన్, మణి, శాసనసభ్యులు అరుల్, సదాశివం, సేలం కార్పొరేషన్ మేయర్ రామచంద్రన్, సేలం జిల్లా కలెక్టర్ డాక్టర్ బృందా దేవి తదితరులు పాల్గొన్నారు.
**క్వింటాల్ దాన్యానికి రూ.2500లు...**
గత నాలుగేళ్లుగా మేట్టూరు డ్యాం నుంచి జూన్ 12న తన చేతుల మీదుగా సాగునీరు విడుదల చేయడం రైతులకు ఎంత సంతోషం కలుగుతుందో అంతకంటే ఎక్కువ ఆనందం తనకు కలుగుతోందని స్టాలిన్ చెప్పారు. ఈ సంతోష సమయంలో క్వింటాల్ ధాన్యానికి రూ.2500లు కొనుగోలు ధర చెల్లిస్తామని సభికుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. సాధారణ రకం ధాన్యానికి రూ.131లు, సన్నరకం ధాన్యానికి రూ.156లు పెంచి చెల్లిస్తామన్నారు. ఆ మేరకు సాధారణ రకం వరిధాన్యానికి 2500లు, సన్నరకం వరిధాన్యానికి రూ.2545లు చొప్పున కొనుగోలు ధరలు చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. దీనివలన సుమారు 10లక్షల మంది అన్నదాతలు లబ్ధిపొందుతారని చెప్పారు.

# వామ్మో హనీమూన్ కిల్లర్!



ఇండోర్-నవభూమి: మేఘాలయకు హనీమూన్ కోసం వెళ్లి అక్కడే హత్యకు గురైన రాజా రఘువంశి హత్య కేసు గురించి అందరికీ తెలిసిందే. భార్యే తన ప్రియుడి కోసం సుపారీ ఇచ్చి మరీ రాజా రఘువంశిని చంపించింది. అయితే రోజులు గడుస్తున్నా కొద్దీ ఈ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భర్తను చంపించిన తర్వాత తాను కూడా హత్యకు గురైనట్లు అందరినీ నమ్మించేందుకు వీరు ప్లాన్ చేశారు. ముఖ్యంగా మరో మహిళను చంపి ఆ మృతదేహాన్ని కాల్చేసి.. ఆపై రాజా రఘువంశి మృతదేహం పక్కన ఉంచాలనుకున్నారు. కానీ అదృష్టవశాత్తు వారు వెళ్లిన ప్రాంతంలో పర్యాటకులు ఎక్కువగా ఉండడం వల్ల ఈ ప్లాన్ బెడిసి కొట్టింది. అయితే ఈ విషయాలన్నీ విచారణలో తేలినట్లు నేరుగా పోలీసులు వెల్లడించారు. మే 11వ తేదీన రాజా, సోనమ్ వివాహం జరగకముందే ఈ హత్యకు పథక రచన చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ కేసులో సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహానే కుట్రకు ప్రధాన సూత్రధారి కాగా.. సోనమ్ సహ కుట్రదారుగా వ్యవహరించినట్లు ధ్రువీకరించారు. వీరి ప్రథకం ప్రకారం.. రాజా హత్య తర్వాత సోనమ్ అదృశ్యమైనట్లు అందరినీ నమ్మించాలనుకున్నారు. అందుకోసం ఆమె నదిలో కొట్టుకుపోయినట్లు చిత్రీకరించాలని భావించారు. లేదా మరెవరైనా మహిళను చంపేసి, సగం కంటే ఎక్కువగా కాల్చేసి.. ఆ మృతదేహాన్ని సోనమ్ మృతదేహంగా చూపించాలని పథకం వేసుకున్నట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. అయితే ప్లాన్ ప్రకారమే సోనమ్.. తన భర్త రాజా రఘువంశిని మే 20వ తేదీన హనీమూన్ కోసం మేఘాలయకు తీసుకువెళ్లింది. అక్కడే మే 23వ తేదీన సుపారీ ఇచ్చిన ముగ్గురు నిందితులు.. సోనమ్ కళ్లెదుటే రాజాను దారుణంగా హత్య చేశారు. హత్య అనంతరం సోనమ్ బురఖా ధరించి టాక్సీ, బస్సులలో ప్రయాణిస్తూ మధ్య ప్రదేశ్‌కు పారిపోయింది. ముందుగా గువాహటిలో రఘువంశిని చంపాలని చూసినప్పటికీ.. అక్కడ పర్యటకులు ఎక్కువగా ఉండడంతో అది కుదరలేదు. దీంతో నిందితులు షిల్లాంగ్‌కు వెళ్లాలని ప్రణాళిక వేసుకున్నారు. ఇవన్నీ కుదరకపోతే ఫొటో తీసుకుందామన్న నెపంతో తానే భర్తను లోయలోకి నెట్టేస్తానని కూడా సోనమ్ తన ప్రియుడికి చెప్పినట్లు సమాచారం. భర్తను తానే చంపించానన్న విషయం బయటకు రాకుండా ఉండడానికి.. కిడ్నాప్ అయినట్లుగా నాటకం ఆడాలనుకుంది. ముఠా నుంచి తప్పించుకుని వచ్చినట్లు చెబుతూ.. బాధితురాలిగా నాటకం ఆడింది. కానీ రాజా మృతదేహానికి దగ్గర్లోనే అతడిని చంపేందుకు వాడిని ఆయుధం, వారు రెంటుకు తీసుకున్న బైకు, సోనమ్ రెయిన్ కోట్ దొరికాయి. వాటన్నింటినీ ఆధారాలుగా తీసుకుని పోలీసులు దర్యాప్తు చేయగా.. సోనమ్, రాజ్ కుశ్వాహాల మోసం బయట పడింది. హత్య చేసిన ముగ్గురు నిందితులు సహా వీరిద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం విచారణ జరపుతున్నారు అయితే 90 రోజుల్లోనే ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు ఈ హత్య కేసు దర్యాప్తులో కొత్త విషయాలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుండగా.. మరింత లోతైన కుట్ర కోణాలు ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులందరినీ కఠినంగా విచారించి, ఈ దారుణమైన హత్య వెనుక ఉన్న పూర్తి వివరాలను బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

## విమాన ప్రమాదంలో నర్సు మృతి.. డిప్యూటీ తహసిల్దార్‌పై సస్పెన్షన్



తిరువనంతపురం-నవభూమి: అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్ ఇండియా విమానంలో 241 మంది ప్రయాణికులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ మృతుల్లో కేరళకు చెందిన రంజితా గోపకుమరన్ నాయర్ ఉన్నారు. ఆమె వయసు 42 ఏళ్లు. అయితే గవర్నమెంట్ నర్సుగా పనిచేసిన ఆ మళయాలీ.. లీవ్ తీసుకుని యూకేకు వెళ్లింది. అక్కడ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ డబ్బులు సంపాదిస్తోంది. అయితే ఇటీవల 5 రోజుల లీవ్‌పై ఆమె స్వంత రాష్ట్రానికి వచ్చింది. ఇళ్లు కట్టుకోవాలన్న కలను నిజం చేసుకునేందుకు ఆమె విదేశీ ఉద్యోగం కోసం బ్రిటన్ వెళ్లింది. ఇక ఆ ఇంటి పని కోసమే ఇటీవల కేరళకు వచ్చింది. అయితే గురువారం మళ్లీ బ్రిటన్ వెళ్తున్న ఆమె.. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానాన్ని ఎక్కింది. ఆ విమాన ప్రమాదంలో రంజితా ప్రాణాలు కోల్పోయింది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విమాన ప్రమాదంలో చనిపోయిన నర్సు రంజితపై వెల్లరికుండు డిప్యూటీ తహసిల్దార్ ఏ పవిత్రన్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేశాడు. దీంతో జూన్ 13వ తేదీన కాసరగడ్ జిల్లా కలెక్టర్ కే ఇనబశేఖర్ .. డిప్యూటీ తహసిల్దార్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాద బాధితురాలిపై పవిత్రన్ ఫేస్‌బుక్‌లో అనుచిత కామెంట్స్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రెవన్యూ శాఖకు అపఖ్యాతిని తీసుకువచ్చినట్లు చెప్పారు. పవిత్రన్ తన ఫేస్‌బుక్ అకౌంట్‌లో కామెంట్ చేస్తూ.. విమాన ప్రమాద బాధితుల్లో ఓ నాయర్ మహిళ ఉందని, ఆమె చనిపోయిందని, కేరళ ప్రభుత్వం ఆమెకు ఉద్యోగం ఇచ్చిందని, కానీ ఆమె లీవ్ పెట్టి విదేశాలకు వెళ్లిందని, ఆమెకు దక్కాల్సిందే దక్కినట్లు విమర్శించాడు. ఆ పోస్టుపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చింది. తహసిల్దార్‌ను తొలగించాలని పబ్లిక్ డిమాండ్ చేశారు. దీంతో కాసరగడ్ కలెక్టర్ అతన్ని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. గతంలో ఓ సారి కన్‌హంగద్ ఎమ్మెల్యే ఈ చంద్రశేఖర్ కులంపై కామెంట్ చేసిన కేసులోనూ పవిత్రన్‌పై చర్యలు తీసుకున్నారు. 2024 సెప్టెంబర్‌లో కూడా అతన్ని కలెక్టర్ సస్పెండ్ చేశాడు. బ్రిటన్‌లో ఏడాది నుంచి రంజిత నర్సుగా చేస్తున్నది. ఇంటి నిర్మాణ పనులు చూసేందుకు ఆదివారం ఆమె ఇంటికి వచ్చినట్లు స్థానికులు చెప్పారు.

## ఐదుగురి మృతదేహాలను గుర్తించిన అధికారులు.. కుటుంబ సభ్యులకు అప్పగింత


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5
హైదరాబాద్
శనివారం
14, జూన్, 2025




**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్ రాష్ట్రంలో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే బిల్డింగ్‌పై కూలిపోయింది. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో మృతదేహాలను అధికారులు అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాధితులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకూ ఐదుగురి మృతదేహాలను అధికారులు గుర్తించారు. గుర్తించిన వారిలో గుజరాత్‌కు చెందిన ఇద్దరు, రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు, మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి ఉన్నారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు ప్రమాదంలో మృతదేహాలు గుర్తు పట్టలేని విధంగా మారిపోయాయి. దీంతో అధికారులు డీఎన్ఏ శాంపిల్స్ ద్వారా మృతదేహాలను గుర్తిస్తున్నారు. మరోవైపు అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు దాదాపు 70 నుంచి 80 మంది వైద్యుల బృందం పనిచేస్తోంది.

## ప్రమాదంలో నా తల్లి, రెండేళ్ల కుమార్తె గల్లంతయ్యారు
### మెస్ కుక్ రవి ఠాకూర్



**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్ రాష్ట్రం లోని అహ్మదాబాద్ నగరంలో గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదం నింపింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బతికి బయటపడ్డారు. విమానం బీజే మెడికల్ కాలేజీకి సంబంధించిన యూజీ మెస్‌బిల్డింగుపై పడటంతో.. ఆ సమయంలో అక్కడున్న 20 మందికిపైగా విద్యార్థులు మరణించినట్లు తెలుస్తోంది.

యూజీ మెస్‌లో వంటపని చేసే ఠాకూర్ రవి తల్లి, రెండేళ్ల కుమార్తె ఈ ప్రమాదంలో గల్లంతయ్యారు. ఈ విషయాన్ని ఠాకూర్ రవి మీడియాకు వెల్లడించారు. తాను, తన భార్య, తల్లి, తమ్ముడు కలిసి యూజీ మెస్‌లో వంటలు చేస్తుంటామని, గురువారం కూడా ఎప్పటిలాగే వంటలు చేసిన తర్వాత ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో తన తల్లి సరళాబెన్ ప్రహ్లాద్‌జీ ఠాకూర్, రెండేళ్ల కుమార్తె ఆద్యరవి ఠాకూర్ గల్లంతయ్యారని రవి ఠాకూర్ చెప్పారు. వారి కోసం గురువారం చీకటిపడేవరకు వేచిచూసినా జాడ దొరకలేదన్నారు. వాళ్లు భవనం లోపలే చిక్కుకుని ఉంటారని అనుమానం వ్యక్తంచేశారు.

## ఆ మూడు దేశాల ఫారిన్ మినిస్టర్స్‌తో టచ్‌లో ఉన్నాం : భారత విదేశాంగ మంత్రి



**అహ్మదాబాద్-నవభూమి:** గురువారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 61 మంది విదేశీ ప్రయాణికులు ఉన్నారు. వారిలో 53 మంది బ్రిటిషర్స్, ఏడుగురు పోర్చుగీస్ పౌరులు, ఒకరు కెనడియన్. ఈ నేపథ్యంలో ప్రమాదానికి సంబంధించి ఆయా దేశాల విదేశాంగ మంత్రులతో టచ్‌లో ఉన్నట్లు భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. యునైటెడ్ కింగ్ డమ్‌కు చెందిన ఫారిన్ సెక్రెటరీ డేవిడ్ లామీ, పోర్చుగల్ ఫారిన్ మినిస్టర్ పౌలో రాంగెల్, కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్‌లతో తాను టచ్ ఉన్నానని, విమాన ప్రమాదం, తదనంతర చర్యలకు సంబంధించిన సమాచారాన్ని తాను వారితో పంచుకుంటున్నానని జైశంకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ప్రమాదంలో ఆయా దేశాల పౌరులు మరణించినందున తీవ్ర సంతాపం తెలియజేశానని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో వారి పౌరుల మృతదేహాలను చేరవేయడంలో అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మాట ఇచ్చానని జైశంకర్ తెలిపారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. విజయ్ రూపానీకి కలిసిరాని లక్కీ నెంబర్

**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిన ఘటనలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే ఆయకు ఎప్పుడూ కలిసి వచ్చే లక్కీ నెంబర్.. ఈ సారి మాత్రం ఆయన ప్రాణాలనే బలితీసుకున్నది. మాజీ సీఎం విజయ్ రూపానీ 1206ను.. లక్కీ నెంబర్‌గా భావిస్తారు. ఆయన తన అన్ని వాహనాలకు ఆ నెంబర్‌నే ఎంపిక చేసుకుంటారు. స్కూటర్ల నుంచి కార్ల వరకు.. ఆయన వాహనాలను అన్నింటికీ 1206 నెంబరే ఉంటుంది. కానీ ఈ నెంబర్ మాత్రం గురువారం విజయ్ రూపాకీని కలిసి రాలేదు. అదృష్ట సంఖ్య కాస్త దురదృష్ట దినంగా మారింది. జూన్ 12వ తేదీన ప్రమాదం జరగడం వల్ల.. ఆ తేదీని ఆంగ్లంలో రాస్తున్నప్పుడు 12-06గా రాస్తాము. అయితే రూపానీ లక్కీ నెంబర్.. ఆయన చనిపోయిన రోజు కూడా ఒకే సంఖ్యలా ఉన్నాయి.

లండన్‌లో ఉన్న కూతుర్ని కలిసేందుకు గుజరాత్ మాజీ సీఎం డ్రీమ్‌లైనర్ విమానం ఎక్కారు. అప్పటికే లండన్‌కు ఆయన భార్య చేరుకున్నది. పంజాబ్ ఇంచార్జ్ మంత్రిగా ఉండడం వల్ల.. అక్కడ లుథియానా వెస్ట్ బైపోల్ కోసం ఆయన కొన్నాళ్లు ఉండాల్సి వచ్చింది. దీంతో భార్యతో కలిసి గతవారం ఆయన వెళ్లలేకపోయాడు. గురువారం విమానం ఎక్కగా .. అది కూలిన విషయం తెలిసిందే. విమానంలో 242 మంది ఉండగా, దాంట్లో 241 మంది మరణించారు. అందులో మాజీ సీఎం రూపానీ కూడా ఉన్నారు. 2016 ఆగస్టు నుంచి 2021 సెప్టెంబర్ వరకు గుజరాత్ సీఎంగా రూపానీ బాధ్యతలు నిర్వర్తించారు. విజయ్ రూపానీ సతీమణి లండన్ నుంచి ఇవాళ ఉదయం అహ్మదాబాద్ చేరుకున్నారు. 787-8 బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానంకు చెందిన బ్లాక్ బాక్సు ఇంకా దొరకలేదు. అయితే ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎయిర్ ఇండియా వద్ద ఉన్న డ్రీమ్‌లైనర్ మోడల్ విమానాలను అన్నింటినీ గ్రౌండ్ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఉదయం పేపర్లో యాడ్.. మధ్యాహ్నం విమాన ప్రమాదం..



**అహ్మదాబాద్-నవభూమి:** ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్‌లో కూలిపోవడానికి కొన్ని గంటల ముందు.. అంటే గురువారం ఉదయం గుజరాత్‌కు చెందిన ఓ ప్రముఖ న్యూస్ పేపర్లో ఓ యాడ్ వచ్చింది. అది కిడ్‌జానియా అనే ఇండోర్ మీనియేచర్ సిటీకి సంబంధించిన యాడ్. ఆ యాడ్‌లో ఓ మూలకు ఎయిర్ ఇండియా విమానం ఉంది. అది కూడా బిల్డింగ్‌లోంచి బయటకు చొచ్చుకు వస్తున్నట్లుగా ఉంది. నిన్న ఏఐ 171 విమానం సాంకేతిక లోపం కారణంగా వైద్య కళాశాల భవనంపై కుప్పకూలిన సంగతి తెలిసిందే. యాడ్‌లో చూపించినట్లుగానే..విమానం ముందు భాగం వైద్య కళాశాల చివరకు వచ్చి చేరింది. అది అచ్చం యాడ్‌లో చూపించినట్లుగానే కనిపిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ వైరల్ న్యూస్‌పై కిడ్‌జానియా ప్రతినిధి స్పందిస్తూ.. 'మిడ్ డే పత్రికలో వచ్చిన యాడ్ గురించి క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. ప్రపంచవ్యాప్తంగా కిడ్‌జానియా ప్రమోషన్ల కోసం భవనంలోంచి బయటకు చొచ్చుకు వస్తున్నట్లుగా ఉండే విమానాన్ని వాడుతున్నాం. ఎయిర్ ఇండియాతోపాటు ప్రపంచంలోని చాలా ఎయిర్ లైన్లతో మాకు భాగస్వామ్య ఒప్పందాలు ఉన్నాయి.

## భార్య చివరి కోరిక తీర్చడానికి ఇండియాకు వచ్చి..
# తిరిగి వెళ్తుండగా.. తిరిగిరాని లోకాలకు



**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్ ఎయిర్‌ఇండియా విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. సర్దార్ వల్లాభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గాల్లోగి ఎగిరిన కాసేపటికే.. బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఒక్క వ్యక్తి మినహా పైలట్లు, సిబ్బంది సహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌లో ఉన్న పలువురు మృతిచెందారు. అయితే మృతుల చివరి ప్రయాణ గాథలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. అలాంటి కథే అమ్రేలీ జిల్లాకు చెందిన అర్జున్‌భాయ్ మనుభాయ్ పటోలియాది.

**భార్య అస్థికల నిమజ్జనం కోసం వచ్చి..**

అర్జున్‌భాయ్ మనుభాయ్ పటోలియా లండన్‌లో అతడి భార్య, ఇద్దరు పిల్లలతో గత కొన్నేళ్లుగా ఆనందంగా జీవితం గడుపుతున్నాడు. ఇంతలో విధి కన్నుకుట్టిందేమో ఇటీవల అర్జున్ భార్య లండన్‌లో చనిపోయారు. భార్య చివరి కోరిక మేరకు ఆమె అస్థికలను నిమజ్జనం చేయడానికి స్వగ్రామానికి వచ్చారు అర్జున్‌భాయ్ మనుభాయ్. ఇద్దరు పిల్లలను లండన్‌లోనే వదిలి వచ్చారు. బంధువుల సమక్షంలో కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకుని లండన్‌కు తిరిగి పయనమయ్యారు. గురువారం (జూన్ 12) జరిగిన ఎయిర్ ఇండియా- ఏఐ 171 బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానంలో ప్రమాదంలో అర్జున్ మరణించారు. పంటపొలాల్లో యువకుడితో కలిసి కాలేజీ అమ్మాయి పాడుపని.. వీడియో తీయబోయిన

**మరో వ్యక్తి, పోలీసుల ఎంట్రీ**

ఎరిర్‌ఇండియా క్రాష్‌లో మృతిచెందిన అర్జున్‌భాయ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి గతంలో చనిపోయారు. తల్లి సూరత్‌లో ఉంటున్నారు. లండన్‌లో ఉన్న ఇద్దరు పిల్లలకు ఈ వార్త తెలియడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. తల్లి మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ పిల్లలు ఇప్పుడు.. తండ్రిని కూడా కోల్పోయి అనాథలయ్యారు. లండన్‌లో ఉన్న అర్జున్‌భాయ్ పిల్లల భవిష్యత్తు గురించి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులిద్దరూ చనిపోవడంతో వారి సంరక్షణ బాధ్యతలను ఎవరు తీసుకుంటారనే దానిపై చర్చిస్తున్నామని అర్జున్ బంధువు ఒకరు తెలిపారు.

అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో కూలిపోయిన ఎయిర్ ఇండియా విమానంలో సిబ్బంది సహా 242 మంది ప్రయాణికులు ఉన్నారు. అందులో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణి కూడా ఉన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం (జూన్ 13) ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అంతకుముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు వెంటనే అహ్మదాబాద్ చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే సాంకేతిక లోపం అని, పక్షి కారణం అంటూ పలు కథనాలు వెలవుడుతున్నాయి.

## విమానం కూలిన వెంటనే 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు




**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్ రాష్ట్రంలో ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి దాదాపు 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతిలో మునిగిపోయింది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.ఖ%)కు చెందిన బోయింగ్ ఏ-171 విమానం 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో గురువారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయల్దేరింది. విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ హాస్పిటల్ హాస్టల్ బిల్డింగ్‌పై కూలిపోయింది. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో అందులో ప్రయాణిస్తున్న 242 మంది ప్రయాణికుల్లో 241 మంది మరణించారు. ఒకే ఒక్కరు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడ తుటిలో ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడిందని ఎస్‌డీఆర్ఎఫ్ అధికారులు వెల్లడించారు. క్షణాల్లోనే ఘటనాస్థలి వద్ద 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు చెప్పారు. దీంతో ప్రమాదం నుంచి ఎవరూ బయటపడే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు పేర్కొన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే 2 నుంచి 2:30 గంటల మధ్య తమ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నట్లు చెప్పారు. అప్పటికే బీజే మెడికల్ కాలేజీకి చెందిన హాస్టల్ శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు సజీవంగా కాపాడినట్లు తెలిపారు. 2017లో ఎస్‌డీఆర్ఎఫ్‌లో చేరానని.. తాను ఇంతకు ముందు ఇలాంటి సంక్షోభ పరిస్థితులను ఎన్నో చూశానన్నారు. అయితే, ఇలాంటి విపత్తును మాత్రం గతంలో ఎన్నడూ చూడలేదని ఓ ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి చెప్పుకొచ్చారు. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత ) స్థాయిలో ఘటనాస్థలి వద్ద ఉష్ణోగ్రత ఉందన్నారు. పీపీఈ కిట్లు ధరించి వచ్చినా.. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో ఆపరేషన్ కష్టతరంగా మారిందన్నారు. ఎక్కడ చూసినా శిథిలాలే ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇంధనం మండుతున్న కారణంగా.. కూలిపోయిన ఎయిర్ ఇండియా విమానంలో ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉన్నందున ఎవరినీ రక్షించే అవకాశం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే తెలిపిన విషయం తెలిసిందే. విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, దాని వల్ల విమానంలో అత్యధికంగా ఉష్ణోగ్రత ఉన్నందువల్ల ఏ ఒక్క ప్రయాణికుడినీ రక్షించడం సాధ్యం కాదని చెప్పారు. డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి మృతులను గుర్తించిన తర్వాత మృతుల సంఖ్యను అధికారులు ప్రకటిస్తారని ఆయన చెప్పారు.


## 'నాన్నా.. పైలట్ ఉద్యోగం మానేసి నిన్నే చూసుకుంటా..'
### తండ్రికి మాటిచ్చిన పైలట్ సుమిత్.. ఇంతలోనే ఘోరం



**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్‌లో ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన 2 నిమిషాల్లోనే కుప్పకూలింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ దుర్ఘటనలో 241 మంది విమాన ప్రయాణికులు సహా మొత్తం 265 మంది మృతి చెందారు.

ఈ దుర్ఘటన వందలాది కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయిన బంధువులు ఈ విషాద ఘటనను తలచుకుని బోరున విలపిస్తున్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఫ్లైట్ కెప్టెన్ సుమిత్ సబర్వాల్ చివరి మాటలను తలచుకొని ఆయన వృద్ధ తండ్రి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఫ్లైట్ లండన్ బయల్దేరే ముందు సుమిత్ తనకు ఫోన్ చేసి మాట్లాడినట్లు ఆయన తెలిపారు. లండన్ వెళ్లాక మళ్లీ ఫోన్ చేస్తానని చెప్పాడని, ఇంతలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడంటూ బోరున విలపించారు. ప్రమాదం జరిగిన అనంతరం శివసేనకు చెందిన ఎమ్మెల్యే దిలీప్ లాండే గురువారం రాత్రి ముంబై శివారులోని పోవై ప్రాంతంలో ఉన్న సుమిత్ ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన తండ్రిని కలిసి ఓదార్చారు. రెండేళ్ల క్రితం సుమిత్ తల్లి మరణించడంతో.. 80 ఏండ్ల తండ్రి బాగోగులు అతడే చూసుకుంటున్నాడు. సుమిత్ ఉద్యోగ రీత్యా పలు ప్రాంతాలకు వెళుతుండగా.. ఇంట్లో అతని తండ్రి ఒక్కరే ఉంటున్నారు. దీంతో కొన్ని రోజులు క్రితం వయోభారంతో బాధపడుతున్న తన తండ్రికి 'నాన్నా.. పైలట్ ఉద్యోగం మానేసి ఇక నిన్నే చూసుకుంటా' అని సుమిత్ మాటిచ్చాడు. ఇంతలోనే ఈ ఘోరం జరిగిపోయిందంటూ తన కుమారుడు చెప్పిన మాటలను తరలచుకుని ఆ తండ్రి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, సుమిత్ సబర్వాల్‌కు 8,200 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉంది.

## బ్లాక్ బాక్స్ దొరికింది : ఎయిర్ ఇండియా




**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే బిల్డింగ్‌పై కూలిపోయింది. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు మొదలైంది. దర్యాప్తులో ఎంతో కీలకమైన బ్లాక్ బాక్స్ గురించి ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్ ఇంకా లభించిందని ఎయిర్ ఇండియా సంస్థ స్పష్టం చేసింది. 'విమాన ప్రమాదానికి సంబంధించిన కీలక సమాచారం అందించే బ్లాక్ బాక్స్ . దొరికిందని,ఎయిర్ ఇండియా సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా, ప్రమాదా నికి గురైన విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్ దొరికిందంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలపై సంస్థ స్పష్టతనిచ్చింది. ఈ బ్లాక్ బాక్స్ దొరికితే ప్రమాదానికి గల కారణాలు బయటపడే అవకాశం ఉంది. ప్రస్తుతం బ్లాక్ బాక్స్ కోసం అధికారులు ముమ్మరంగా గాలిస్తున్నారు. విమానం వెనుక భాగంలో ఇది ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విమానం బిల్డింగ్ శిథిలాల్లో చిక్కుకుపోయింది. దీంతో బ్లాక్ బాక్స్‌ను తీయడం కష్టంగా మారింది. అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియా బోయింగ్ ఏ-171లో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది మరణించారు. అయితే, ఒకే ఒక్కరు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడ త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు. ప్రస్తుతం అతను అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు ఈ విమానం హాస్పిటల్ హాస్టల్ బిల్డింగ్‌పై కూలడంతో మరో 24 మంది మెడికోలు మృత్యువాతపడ్డారు. మొత్తంగా ఈ ఘటనలో 265 మంది మృతి చెందారు.

**విమాన ప్రమాదాల్లో బ్లాక్ బాక్స్ కీలకం..**

విమాన ప్రమాదాల్లో బ్లాక్ బాక్స్ కీలకం అన్న విషయం తెలిసిందే. ఇది ఆరెంజ్ కలర్‌లో ఉంటుంది. విమానం, హెలికాప్టర్ల ప్రమాదం జరిగేకంటే కనీసం రెండు గంటల ముందు ఏం జరిగిందన్న వివరాలను ఈ బ్లాక్‌బాక్స్ స్టోర్ చేసుకుంటుంది. విమానాలు క్రాష్ అయినా ఇందులోని సమాచారం తొలగిపోదు. ప్రమాదానికి గల కారణం, ప్రమాదానికి ముందు ఏం జరిగింది.. తదితర సమాచారం అంతా ఈ బ్లాక్ బాక్సులో నిక్షిప్తమై ఉంటుంది. ఈ సమాచారం ద్వారా ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తారు. భవిష్యత్తు ప్రమాదాలను నిరోధించడానికి కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

## ఒక్కచాన్స్ ప్లీజ్.. తుంగభద్ర ఆయకట్టుకు రెండోసారి నీరు అనుమానమే

**బళ్లారి-నవభూమి:** తుంగభద్రఆయకట్టు క్రస్ట్‌గేట్లకు కాలం చెల్లడంతో జలాశయానికి సంబంధించి 32 గేట్లను మార్చాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేసిన నేపథ్యంలో.. ఈ ఏడాది జలాశయంలో పూర్తి స్థాయిలో కాకుండా 80 టీఎంసీల నీరు నిలపాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఈ ఏడాది తుంగభద్ర ఆయకట్టు రైతులకు రెండో పంట అనుమానమే అని తెలుస్తోంది. ఇందుకు సంబంధించి జలాశయం సంబంధించి మూడు రాష్ట్రాల అధికారులు, సూపరింటెండెంట్ ఇంజనీర్ల సమావేశం బుధవారం ఆన్‌లైన్‌లో జరిగింది. నీటి సేకరణ, పంపిణీ గురించి ఇందులో సుదీర్ఘంగా చర్చించారు. జలాశయంలో 80 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేయాలని తుంగభద్రమండలి ఇప్పటికే నిర్ధారించిన మేరకు అవసరమైన ప్రణాళికలు సిద్దం చేశారు. ఈ సారి ఖరీఫ్‌లో అధికంగా వర్షాలు ఉన్నటు వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. జలాశయంలో 24 టీఎంసీల నీరు సంగ్రహణ జరిగింది. అయితే గరిష్టంగా 105.78 టీఎంసీలు చేరాల్సి ఉండగా , ఈ సారి సాధ్యం కాకపోవచ్చని బోర్డు అధికారులు వివరించారు. తుంగభద్ర జలాశయం ఆనకట్ట ఎత్తు 1,633లు కాగా 1626 అడుగులకు నీరు చేరిన వెంటనే అదనంగా జలాశయానికి వచ్చే నీటిని నదికి విడుదల చేస్తున్నట్లు బోర్డు ఇంజనీర్లు తెలుపుతున్నారు. సాధారణంగా ఖరీఫ్ పంటలకు ప్రతి యేడాది కాలువల ద్వారా 80టిఎంసి నీటిని సరఫరా జరుగుతుంది. ఈ ఏడాదికూడా అందుకు ఇబ్బంది ఏమీ లేదు, 40 టీఎంసీల నీటిని తాగడానికి, పరిశ్రమలకు, ఇతరత్ర వాటికి రిజర్వు చేయనున్నారు. రబీ అవధిలో వర్షం వస్తే పరిస్థితి బట్టి నీటి లభ్యతను బట్టి జలాశయం నీరు లభించే అవకాశం ఉండవచ్చని అధికారులు అభిప్రాయపడుతున్నారు. సమావేశంలో కర్నూలు ఎస్ఈ బాలచంద్రారెడ్డి, అనంతపురం ఎస్ఈ పురంధన రెడ్డి, మునిరాబాద్ చీఫ్‌ఇంజనీయరు బసవరాజు, గద్వాల్ ఎస్ఈ రహిముద్దీన్, తుంగభద్ర మండలి ఎస్ఈ నారాయణ నాయక్‌లు పాల్గొన్నారు.

## అప్పులు చేసి లండన్ ఫ్లైట్ ఎక్కించా
### ఇంతలో ఇలా'.. ప్రమాదంలో కుమార్తె మరణంపై తండ్రి ఆవేదన




గుజరాత్ లోని అహ్మదాబాద్ (%ూష్ట్రవవఖుఝుం%) నగరంలో గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో విషాదం నింపింది. విమానంలోని 241 మందితోపాటు, ఆ విమానం ఢీకొన్న హాస్టల్ భవనంలో కూడా 24 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో మృతుల కుటుంబాలు తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్నాయి. వారిలో ఎవరిని కదిలించినా ఒక్కొక్కరిది ఒక్కో విషాద గాథ ఉంది. విమాన ప్రమాదంలో మరణించిన 241 మందిలో పాయల్ కార్తీక్ కూడా ఒకరు. ఆమె ఉన్నత చదువుల కోసం తొలిసారి విదేశాలకు బయలుదేరి ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకుంది. ఈ ఘటనపై ఆమె తండ్రి సురేష్ కార్తీక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తె కాలేజీ చదువులు పూర్తికాగానే తమతోనే ఉండేదని, పై చదువులకు లండన్ వెళ్తాననడంతో అప్పులు చేసి విమానం ఎక్కించామని, ఇంతలో ఇలా జరిగిందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రమాదం గురించి తెలియగానే సురేష్ కార్తీక్, అతని బంధువులు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియా పలకరించడంతో ఆయన తన విషాద గాథను చెప్పుకున్నారు. తన కుమార్తె మృతదేహాన్ని గుర్తించేందుకు అధికారులు తన డీఎన్ఏ శాంపిల్స్ తీసుకున్నారని తెలిపారు. సురేష్ కార్తీక్ కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉందని, ఆయన రిక్షా లాగి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని అతని బంధువు ఒకరు చెప్పారు. తండ్రి ఆర్థిక పరిస్థితిని చూస్తూ పెరిగిన పాయల్ కార్తీక్.. చదువుకుంటూనే ట్యూషన్‌లు చెప్పేదని, కుటుంబ పోషణలో తండ్రికి చేదోడువాదోడుగా ఉండేదని ఆమె బంధువులు తెలిపారు. పాయల్ ఉన్నత చదువులు పూర్తయితే ఆ కుంటుంబం ఆర్థిక కష్టాలన్నీ తీరుతాయని భావించామని, ఇంతలో ఇలా జరిగిందని చెప్పారు. పాయల్‌ను సాగనంపి వెళ్లిన మాకు ఇంతలో ఈ దుర్వార్త తెలియడంతో మళ్లీ వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆ ఇద్దరికీ కీలక పోస్టింగ్‌లు..



**బెంగళూరు-నవభూమి:** వ్యవసాయశాఖకు అనుబంధమైన ఆహార సంస్కరణ విభాగం కార్యదర్శిగా వ్యవహరిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారిణి రోహిణి సింధూరిని కార్మికశాఖ కార్యదర్శిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అక్రంపాషాను కేఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గాను శెట్టణ్ణనవర్‌ను బెళగావి రీజనల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. కాగా సీనియర్ ఐపీఎస్ అధికారి రూపామౌద్గిల్‌ను బెంగళూరు నగర టాస్క్‌ఫోర్స్ అధికారిగా నియమించారు. కాగా.. రూపామౌద్గిల్ ఐజీ హోదా నుంచి ఏడీజీపీ స్థాయికి పదోన్నతి పొందిన విషయం తెలిసిందే. ఐఏఎస్ అధికారి రోహిణి సింధూరి, ఐపీఎస్ అధికారి రూపామౌద్గిల్‌ల మధ్య నెలకొన్న విభేదాలు సుప్రీంకోర్టు దాకా వెళ్లిన విషయం తెలిసిందే.

ఇద్దరు అధికారులను ఛీఫ్ సెక్రటరీ పిలిపించి మందలించారు. ఇద్దరు



## పసికందులకు ఎలాంటి ఘనాహారం

ఆరో నెల నుంచి సాధారణంగా అన్నంలో పప్పు, నెయ్యి కలిపి తినిపించడం మొదలు పెడతాం! కానీ వీటి ద్వారా బిడ్డకు అందే పోషకాలు అతి స్వల్పం. కాబట్టి....జూ పప్పుధాన్యాలు, అన్ని రకాల కూరగాయలు, పులుపు లేని పళ్లు తినిపించాలి. రుచి కోసం చాలా పరిమితంగా నెయ్యి వాడొచ్చు. లేదంటే ఏదైనా వెజిటబుల్ ఆయిల్ అయినా అన్నంలో కలిపి పెట్టొచ్చు.జూ ఉప్పు, తీపి... ఈ రెండూ రుచిని పెంచే మాట నిజమే అయినా, పసికందులకు వీటిని అలవాటు చేయకూడదు. వీటికి బదులుగా రుచి కోసం పసుపు, దాల్చిన చెక్క, యాలకులు, సోంపు, అల్లం, వెల్లుల్లి పేస్ట్, జీలకర్ర, ధనియాల పొడులను వంటకాల్లో కలిపి తినిపిస్తే పిల్లలు ఇష్టంగా తింటారు.

తీపి పెట్టాలనుకుంటే తగు మాత్రంగా బెల్లం వాడొచ్చు. నీళ్లు తాగడానికి ఇష్టపడకపోతే బెల్లం లేదా పళ్ల ముక్కలు వేసి తాగించవచ్చు.తొమ్మిదో నెల నుంచి గుడ్డు పచ్చసొన తినిపించవచ్చు.ఉడికించే ఆహారం మెత్తగా ఉండాలి.ప్రతి పూటా అన్నమే తినిపించాలని లేదు. అన్నం బదులు కూరగాయ ముక్కలను తగుపాళ్లలో మసాలాలు జోడించి తినిపించవచ్చు. ఉడికించి, చిదిమిన పళ్ల ముక్కలు తినిపించవచ్చు.పెద్దలతో సమానంగా పిల్లలూ మూడు పూటలు తినాలి అనుకుంటే పొరపాటు. ఒకేసారి ఎక్కువ పరిమాణాల్లో పిల్లలు తినలేకపోతే, అదే పరిమాణాన్ని 6 భాగాలుగా వేర్వేరు సమయాల్లో తినిపించవచ్చు.సెరెలాక్ లాంటి ప్రత్యామ్నాయ మిల్క్ ఫుడ్స్, ప్రయాణాల్లో, ఇంటి భోజనం వండలేని సమయాల్లో మాత్రమే ఇవ్వాలి. దీన్లో చక్కెర కలపకూడదు.



# ఆ క్రమశిక్షణే నడిపిస్తోంది




"కొద్దిసేపటి క్రితమే- గంటా ఐదు నిమిషాల్లో 80 ల్యాప్స్ (రెండు కిలోమీటర్లు) ఈదాను. వచ్చే నెల రోజుల్లో మరింత మెరుగుపడాలి" అంటారు విద్యా గజపతి రాజు సింగ్. విజయ నగరం రాజకుటుంబానికి చెందిన ఈ 71 ఏళ్ల రాజకుమారి సామాన్యమైన వ్యక్తి కాదు...

**ఆ క్రమశిక్షణే నడిపిస్తోంది**

"కొద్దిసేపటి క్రితమే- గంటా ఐదు నిమిషాల్లో 80 ల్యాప్స్ (రెండు కిలోమీటర్లు) ఈదాను. వచ్చే నెల రోజుల్లో మరింత మెరుగుపడాలి" అంటారు విద్యా గజపతి రాజు సింగ్. విజయనగరం రాజకుటుంబానికి చెందిన ఈ 71 ఏళ్ల రాజకుమారి సామాన్యమైన వ్యక్తి కాదు... గత కొన్నేళ్లుగా జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో అనేక గోల్డ్ మెడల్స్ గెలుచుకున్న ఛాంపియన్. ఆమెను పలకరించినప్పుడు అనేక విశేషాలను వివరించారు.

మీ బాల్యం ఎలా గడిచింది?

మా పెదనాన్నగారు విజయనగర సంస్థానానికి చెందిన ప్రముఖుడు పి.వి.జి.రాజు. మా నాన్నగారు ఆయన సోదరుడు విశ్వేశ్వర గజపతి రాజు. పెదనాన్నగారు విజయనగరం, హైదరాబాద్‌లలో ఉంటే- మేము మద్రాసు (చెన్నై)లో ఉండేవాళ్లం. నేను పుట్టింది, పెరిగింది అక్కడే. నేను, మా చెల్లి మద్రాసులో చర్చ్ పార్క్ స్కూల్లో చదువుకున్నాం. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. మద్రాసు ప్రెసిడెన్సీకి మద్రాసు రాజధాని. బ్రిటిష్ వారు అక్కడి నుంచే పాలించేవారు. ప్రెసిడెన్సీకి అది ప్రధాన కేంద్రం కావడంతో.... తెలుగు ప్రాంతాలకు చెందిన జమీందారీ కుటుంబాలకు అక్కడ ఎస్టేట్లు ఉండేవి. పిఠాపురం, విజయనగరం, కపిలేశ్వరపురం, బొబ్బిలి, చుక్కవరం, సురవరం- ఇలా అందరూ రాజకుటుంబీకులు మద్రాసులో ఉండేవారు. అందరం తరచూ కలుసుకుంటూ ఉండేవాళ్లం.

**మీరు మంచి స్విమ్మర్. సైక్లింగ్ చేస్తారు.. ఇవన్నీ ఎప్పటి నుంచి అలవాటు అయ్యాయి?**

మమ్మల్ని మా నాన్నగారు చాలా క్రమశిక్షణతో పెంచారు. నేను పుట్టిన తర్వాత ఒక రోజు హఠాత్తుగా ఆయన వేట, మద్యపానం, ?ధూమపానం, మాంసాహారం, పేకాట- ఇవన్నీ మానేశారు. శుద్ధ శాకాహారిగా మారిపోయారు. స్కూలుకు వెళ్లి బాగా చదువుకోవటం, ఆ తర్వాత వ్యాయామం.... ఇదే మా రొటీన్. టెన్నిస్, హార్స్ రైడింగ్- ఇలా అనేక అంశాల్లో శిక్షణ ఇప్పించారు. నేను కాలేజీలో చదువుకొనే రోజుల్లో మూడేళ్ల పాటు నేనే టెన్నిస్ టీమ్ కెప్టెన్‌ని. దేశంలోని అనేక ప్రాంతాల్లో జరిగే ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనేవాళ్లం. బహుశా ఆ క్రమశిక్షణే ఇప్పటికీ కొనసాగుతోంది.

**మీరు చిన్నప్పుడు విజయనగరం వెళ్లేవారా? ఆ జ్ఞాపకాలేమిటి?**

సెలవుల్లో విజయనగరం వెళ్తూ ఉండేవాళ్లం. మా చిన్నప్పుడు పెదనాన్న ఫూల్‌బాగ్ ప్యాలెస్‌లో ఉండేవారు. మా కజిన్స్ ఆనంద్ గజపతిరాజు, అశోక్ గజపతిరాజు, సునీతలతో ఆడుకుంటూ ఉండేవాళ్లం. నాకు విజయనగరం కోట, ఆ పట్టణం అంటే చాలా ఇష్టం. సింహాచలం తరచూ వెళ్తూ ఉండేవాళ్లం. కొవిడ్ వచ్చిన తర్వాత విజయనగరం వెళ్లలేదు. కానీ అంతకుముందు ప్రతి ఏడాది వెళ్లేవాళ్లం. ఆనంద్ కూతురు పెళ్లికి, అశోక్ కూతుర్ల పెళ్లిళ్లకు విజయనగరం వెళ్లాను. అవన్నీ చాలా తీపి జ్ఞాపకాలు. ఇప్పటికీ గుర్తున్నాయి. విజయనగరంతో పాటుగా ఊటీ గురించి కూడా చెప్పాలి. ఊటీలో 'ఎన్‌కిల్ ఎస్టేట్' అని ఉంది. అది మాదే. ప్రస్తుతం ఊటీలో ఉన్న సెంటినరీ రోజ్ గార్డెన్- మా అమ్మమ్మ తన కోసం పెంచుకున్నదే! ఆవిడ నివసించిన దిల్‌కుష్ మహల్‌ను ఇప్పుడు స్కూలుగా మార్చారు. మా చిన్నప్పుడు- కజిన్స్ అందరం కలిసి ఊటీ వెళ్లేవాళ్లం. ఈ మధ్యకాలంలో ఊటీ బాగా కమర్షియల్‌గా మారిపోయింది. అందుకే వెళ్లటం మానేశాను.

రాజకీయాల్లోకి ప్రవేశించాలని మీకు ఎప్పుడూ అనిపించలేదా?

లేదు. ఎందుకంటే నాకు విజయనగరంలో బేస్ లేదు. పెదనాన్నగారు ఫుల్‌టైమ్ పొలిటీషియన్. ఆనంద్, అశోక్‌లు- ఆయన వారసత్వం నిలబెట్టారు. ప్రస్తుతం అశోక్ కుమార్తె కూడా గెలిచింది. ఉత్తరాఖండ్‌లోని తెరీ గర్వాల్ ఎంపీ మాలా రాజ్యలక్ష్మీ షా మాకు దగ్గర బంధువు. ఆమె ఒకప్పుడు నేపాల్ యువరాణి. 2014లో ఆమె బీజేపీ తరుపున రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆమెను 'గుంగీ గుడియా' అని ఎగతాళి చేసింది. కానీ ఆమె ఎన్నికల్లో గెలిచింది. 2019, 2024 ఎన్నికల్లో రెండు లక్షలపైగా మెజారిటీతో విజయం సాధించింది. అక్కడ ప్రజలు ఆమెను గెలిపించారంటేనే- మంచి పనులు చేస్తున్నట్లు లెక్క కదా! మా కుటుంబంలోని వారందరూ ప్రజలకు మేలు చేయటానికే రాజకీయాల్లోకి వచ్చారు.

**మీ రాజ కుటుంబాలలో మహిళలపై ఆంక్షలు ఉండేవా?**

మేమందరం 1950ల తర్వాత పుట్టిన వాళ్లం. మా సమయంలో- మా కుటుంబాలలో అమ్మాయిల మీద ఆంక్షలు ఉండేవి కాదు. బొబ్బిలి, పిఠాపురం, విజయనగరం జమీందారీ కుటుంబాలలో అమ్మాయిలను చదివించేవారు. వెంకటగిరి సంస్థానంలోని మహిళలు మాత్రం చాలా కాలం పరదాలోనే ఉన్నారు.

**ఈ కాలం మహిళలకు మీరు ఇచ్చే సలహా ఏమిటి?**

వ్యాయామాన్ని ఒక అలవాటుగా చేసుకోండి. మనకు జీవితాంతం తోడుండేది వ్యాయామమే! అదే మనకు క్రమశిక్షణ నేర్పుతుంది, అవసరమైన శక్తిని ఇస్తుంది.

# కుర్తా కుచ్చిళ్లు



చీరకట్టులో ఓ కొత్త స్టైల్ కుర్తా-కుచ్చిళ్లు. చీరను కుచ్చిళ్లుగా మడిచి ... బ్లౌజ్‌ను కుర్తాగా ధరించి... పల్లూను దుపట్టాలా సింగారిస్తే... చూపులకు చక్కగా స్టైల్‌కి సూపర్బ్‌గా...

**సౌకర్యంలో సుందరంగా...**

సందర్భమేదైనా, వేడుక ఏదైనా చీరను మించిన ఎవర్‌గ్రీన్ డ్రెస్ లేదన్నది నేటితరమూ ఒప్పుకుంటున్న మాట. అయితే, ఒకప్పటిలా కాకుండా చీరకట్టులో ఇప్పుడు ఎన్నో మార్పులు వచ్చాయి. పవిటను తీరొక్కతీరుగా అలంకరించడం నిన్నటి మాట. బ్లౌజ్ పార్ట్‌ని భిన్నమైన టాప్స్‌తో చీరకు జత చేయడం నేటి మాట అయ్యింది. అవి నవతరం మెచ్చేలా స్టైలిష్ లుక్‌తో పాటు సంప్రదాయతను చాటేలా ఉండటం ప్రధానంగా కనిపిస్తోంది. షార్ట్ లేదా లాంగ్ కుర్తా - చీర కాంబినేషన్ లేదా లాంగ్ జాకెట్-చీర, షర్ట్ స్టైల్ -చీర.. ఇలా ఈ స్టైల్స్ ఆధునిక కాలం అమ్మాయిలను బాగా ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేక సందర్భాలలో ఈ కుర్తా లేదా కుర్తీ చీరకట్టు మరింత ప్రత్యేకతను చాటుతోంది.

చీరకట్టులో కుర్తీ శారీ నేటి కాలానికి తగినట్టు స్టైలిష్‌గా ఉండటంతో ఆకట్టుకుంటోంది. పైగా సౌకర్యవంతంగా ఉంటుంది.కుర్తా శారీ ఎంపికలో రెండు భిన్న రంగులను ఎంచుకోవాలి. అలాగే ఫ్యాబ్రిక్‌లోనూ మార్పులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంచుతో కూడిన ప్లెయిన్ శారీ అయితే తెల్లటి కుర్తా టాప్‌గా ధరిస్తే చాలు మంచి కాంబినేషన్ అవుతుంది.ప్రింటెడ్ శారీకి ప్లెయిన్ కుర్తా పర్‌ఫెక్ట్ ఎంపిక.

చీరకట్టులోనే కొత్తదనం కనిపిస్తుంది కాబట్టి ఇతరత్రా ఆభరణాల అలంకరణ అవసరం లేదు. సింపుల్‌గా చెవులకు జూకాలను ధరిస్తే సరిపోతుంది. క్రోషెట్ లేదా లేస్ ఫ్యాబ్రిక్ కుర్తాలు కూడా బ్లౌజ్ పార్ట్ (కుర్తా టాప్)కి బాగా నప్పుతాయి. షార్ట్ కుర్తీ వేసుకున్నప్పుడు అంచులు తగిలేలా పవిటను తీయాలి. అలాగే లాంగ్ కుర్తా (నీ లెంగ్త్) ధరించిన్నప్పుడు పవిటను కుర్తా అంచులను తగిలేలా సెట్ చేస్తే స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. షార్ట్ లేదా లాంగ్ కుర్తీలను చీర మీదకు ధరించడం వల్ల ఫార్మల్ లుక్‌తో ఆకట్టుకుంటారు. ప్రత్యేకసభలు, సమావేశాలకూ ఈ లుక్ నప్పుతుంది.

# రోజూ పరగడుపునే కొబ్బరి నీళ్లను తాగితే..?



కొబ్బరినీళ్లలో ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు దాగి ఉంటాయో అందరికీ తెలిసిందే. చాలా మంది కొబ్బరి నీళ్లను కేవలం ఎండాకాలంలో మాత్రమే.. దాహం తీర్చుకోవడం కోసం, శక్తి కోసం తాగుతారు. కానీ నిజానికి ఈ నీళ్లను ఏ కాలంలో అయినా తాగవచ్చు. ఎప్పుడు తాగినా మనకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పలు అనారోగ్య సమస్యలు నయమవుతాయి. ఈ క్రమంలోనే నిత్యం ఉదయాన్నే పరగడుపున ఒక గ్లాస్ కొబ్బరి నీళ్లను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

1. రోజూ పరగడుపున కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఉండే క్రిములు నాశనమవుతాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. ఏ వ్యాధి వచ్చినా తట్టుకునే శక్తి శరీరానికి లభిస్తుంది.
2. కొబ్బరి నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరం అంతర్గతంగా శుభ్రమవుతుంది. శరీరంలో ఉండే బాక్టీరియా, వైరస్‌లు బయటకు వెళ్లిపోతాయి. శరీరం క్లీన్ అవుతుంది. అలాగే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు రావు. మూత్ర నాళాలు, కిడ్నీల్లో ఉండే రాళ్లు కరిగిపోతాయి.
3. కొబ్బరి నీళ్లను రోజూ తాగితే శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఏ పని ఎంత సేపు చేసినా త్వరగా అలసిపోరు. శారీరక శ్రమ చేసే వారు, వ్యాయామం చేసే వారు ఉదయాన్నే కొబ్బరినీళ్లను తాగడం వల్ల అమితమైన శక్తిని పొందవచ్చు.
4. కొబ్బరి నీళ్లను రోజూ తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉండే మచ్చలు పోతాయి. చర్మం మృదువుగా మారుతుంది.
5. కొబ్బరి నీళ్లు మన జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తాయి. జీర్ణాశయం, పేగుల్లో ఉండే క్రిములు చనిపోతాయి. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గుతాయి.
6. శరీరంలో నీరు అంతా పోయి డీహైడ్రేషన్ బారిన పడే వారికి తలనొప్పి వస్తుంది. దీన్ని తగ్గించుకోవాలంటే ఉదయాన్నే కొబ్బరి నీళ్లను తాగాలి. దీంతో సమస్య రాకుండా ఉంటుంది.
7. తల్లి పాలలో ఉండే లాక్టిక్ యాసిడ్ కొబ్బరి నీళ్లలో కూడా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. కనుక ఈ నీళ్లను పిల్లలు తాగితే వారు మానసికంగా, శారీరకంగా బాగా ఎదుగుతారు. వారికి చక్కని పోషణ లభిస్తుంది.
8. గర్భిణీలు నిత్యం కొబ్బరి నీళ్లు తాగడం వల్ల గర్భాశయంలో ఉన్న సమస్యలు పోతాయి. దీంతో గర్భాశయంలో ఉండే బిడ్డకు ఆరోగ్యం కలుగుతుంది. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

# వంటగది శుభ్రం ఇలా



అద్దంలా మెరిసే వంటగది అహ్లాదకరంగా ఉంటుంది. వంటగది పరిశుభ్రంగా లేకపోతే క్రిమి కీటకాలు చేరడమే కాకుండా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వంట చేసేటప్పుడు చికాకుగా అనిపిస్తుంటుంది. కాబట్టి ఇంట్లో దొరికే వస్తువులతో సులువుగా వంటగదిని ఎలా శుభ్రం చేసుకోవాలో తెలుసుకుందాం....

వంట చేసేటప్పుడు వెలువడే పొగ, ఆవిరి వల్ల స్టవ్ వెనక గోడపై అమర్చిన టైల్స్ మీద జిడ్డు చేరుతూ ఉంటుంది. ఒక్కోసారి పసుపు, కారం, మసాలాల మరకలు కూడా పడుతుంటాయి. అలాంటప్పుడు ఒక గిన్నెలో నాలుగు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల బేకింగ్ సోడా వేసి పేస్టులా కలపాలి. ఈ మిశ్రమాన్ని టైల్స్ మీద రాసి రెండు నిమిషాల తరవాత స్క్రబ్బర్ లేదా స్పాంజ్‌తో రుద్దాలి. తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే టైల్స్ చక్కగా శుభ్రమవుతాయి. వంట పూర్తయిన వెంటనే టిష్యూ పేపర్‌తో టైల్స్‌ని తుడిచేస్తే ఏ సమస్యా ఉండదు.

వంట చేస్తున్నప్పుడు స్టవ్ కింద, దాని చుట్టూ కూడా ఆహార పదార్థాలు చింది పడుతూ ఉంటాయి. వంట పూర్తయిన తరవాత వీటిని పలుచని గుడ్డతో శుభ్రంగా తుడవాలి. రెండు గ్లాసుల గోరువెచ్చని నీళ్లలో ఒక చెంచా ఉప్పు, రెండు చెంచాల వెనిగర్ లేదా లిక్విడ్ సోప్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గట్టు మీద చల్లి పది నిమిషాలు ఉంచాలి. తరవాత వేడినీళ్లు పోసి కడిగేస్తే గట్టు పూర్తిగా శుభ్రపడుతుంది. ఇదేవిధంగా స్టవ్‌ని కూడా శుభ్రం చేయవచ్చు.

వంటగదిలో ఉండే ట్యూబ్‌లైట్, ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్విచ్ బోర్డులతోపాటు కిటికీ ఊచలు, తలుపులు కూడా జిడ్డు పట్టి దుమ్ము, ధూళితో నిండుతుంటాయి. అలాంటప్పుడు సర్ఫ్ లేదా లిక్విడ్ సోప్ కలిపిన నీళ్లలో ముంచి గట్టిగా పిండిన స్పాంజ్‌తో వీటిని తుడిచేస్తే సరిపోతుంది.అటకమీద, అరల్లో తరచూ బూజు పడుతూ ఉంటుంది. దీన్ని మెత్తని చీపురు లేదా వ్యాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయాలి. అరల మూలల్లో కర్పూరం బిళ్లలు, లవంగాలు, వేపాకుల్లో ఒకటి ఉంచితే బొద్దింకలు చేరవు.వంటగదిలో నేలను ప్రతిరోజూ ఉప్పునీటితో తుడవాలి. పాత్రలు కడిగే సింక్‌లో కొన్ని వేడినీళ్లు పోసి బ్రష్‌తో రుద్ది శుభ్రం చేయాలి.

# దోశలు అంటుకోకుండా రావాలంటే...



ఒక్కోసారి దోశలు వేసినపుడు అవి పెనానికి అతుక్కుపోతుంటాయి. వాటిని పెనం నుంచి తీయడానికి ఇబ్బందిగా అనిపిస్తుంటుంది. అలాగని నాన్‌స్టిక్ పాన్‌లను ఉపయోగించడం..... ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దోశలు పెనానికి అంటుకోకుండా మంచి రంగులో క్రిస్పీగా రావాలంటే ఏ చిట్కాలు పాటించాలో తెలుసుకుందాం!


దోశలు అంటుకోకుండా రావాలంటే...

ఒక్కోసారి దోశలు వేసినపుడు అవి పెనానికి అతుక్కుపోతుంటాయి. వాటిని పెనం నుంచి తీయడానికి ఇబ్బందిగా అనిపిస్తుంటుంది. అలాగని నాన్‌స్టిక్ పాన్‌లను ఉపయోగించడం..... ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దోశలు పెనానికి అంటుకోకుండా మంచి రంగులో క్రిస్పీగా రావాలంటే ఏ చిట్కాలు పాటించాలో తెలుసుకుందాం!


- ముందుగా పెనాన్ని జిడ్డు లేకుండా నున్నగా శుభ్రం చేసుకోవాలి. తరవాత స్టవ్ మీద పెట్టి చిన్న మంట మీద వేడి చేయాలి. పెనం మీద నీళ్లు చల్లితే చిటపటమంటూ వెంటనే ఆవిరైపోవాలి. అప్పుడే దోశ వేయడానికి పెనం అనుకూలంగా ఉంటుంది. ఒక పెద్ద ఉల్లిపాయను మధ్యకు కోసి దానితో పెనమంతా రుద్దాలి. తరవాత ఒక గంటెతో దోశ పిండిని పెనం మధ్యలో వేసి గుండ్రంగా వేగంగా రుద్దుతూ పెనమంతా పరచాలి. ఈ దోశ మీద కొన్ని నూనె చుక్కలు వేయాలి. మంట మధ్య స్థాయిలో ఉండేలా చూసుకుంటే ఒక నిమిషంలో చుట్టూ ఎర్రగా కాలి దోశ సులభంగా పెనం నుంచి విడివడుతుంది.
- ఒక గిన్నెలో గ్లాసు నీళ్లు తీసుకుని మూడు చెంచాల నూనె వేసి బాగా కలపండి. చిన్న గుడ్డ ముక్కను గుండ్రంగా మడిచి ఈ మిశ్రమంలో ముంచి దానితో వేడిగా ఉన్న పెనం మీద రుద్దాలి. తరవాత దోశ వేస్తే పెనానికి అంటుకోకుండా ఉంటుంది.
- పెనం వేడెక్కిన తరవాత దానిమీద అర చెంచా నూనె వేయాలి. ఒక బంగాళదుంపను తీసుకుని మధ్యకు కోసి ఒక భాగం మీద చాకుతో గాట్లు పెట్టి దానితో పెనమంతా నూనె అంటుకునేలా రుద్దాలి. తరవాత దోశ వేస్తే చక్కగా వేగి పెనం నుంచి సులువుగా వచ్చేస్తుంది.
- పెనాన్ని ఉపయోగించడానికి ముందు దాని మీద కొంచెం ఉప్పు వేసి ఐస్ ముక్కతో బాగా రుద్దాలి. దీనివల్ల పెనం పూర్తిగా శుభ్రమై పిండి అంటుకోకుండా దోశలు చక్కగా వస్తాయి.
- దోశల పిండిలో చిటికెడు పంచదార కలిపితే దోశలు ఎరుపు రంగులో వేగి పెనానికి అంటుకోవు. దోశల పిండి కోసం పప్పు, బియ్యం నానబెట్టేటపుడే అందులో ఒక చెంచా మెంతులు కలపడం వల్ల కూడా మంచి ప్రయోజనం కనిపిస్తుంది.

# ఈ అలవాట్లపై శ్రద్ధ పెట్టండి.. మొటిమలు అవే తగ్గిపోతాయి



ప్రజలు తరచుగా మొటిమలను చర్మ సమస్యగా భావిస్తారు. కానీ, వాస్తవానికి, ముఖం యొక్క వివిధ భాగాలలో మొటిమలు, పగుళ్లు శరీరంలో జరుగుతున్న అనేక సమస్యలకు సంకేతం. జిడ్డు చర్మం, మూసుకుపోయిన రంధ్రాలు, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, మంట, హార్మోన్ల మార్పులు, ఆహారం, ఒత్తిడి మొదలైన అనేక కారణాల వల్ల ముఖంపై మొటిమలు వస్తాయి.

మొటిమల సమస్య కారణంగా కొంతమంది అమ్మాయిలు తీవ్రంగా బాధపడుతుంటారు. వాటిని తొలగించుకోవడానికి రకరకాల క్రీములు ఉపయోగిస్తుంటారు. కొంతమందికి ముఖం నిండా మొటిమలే కనిపిస్తాయి.. అలాంటి వారు వాటిని తొలగించుకోవడానికి తెగ తిప్పలు పడుతుంటారు. అయితే, అసలు ముఖంలోని వివిధ భాగాలలో మొటిమలు ఎందుకు వస్తాయి? వాటిని ఎలా తగ్గించుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**నుదుటిపై మొటిమలు:**

జీర్ణక్రియ సమస్యల వల్ల నుదిటిపై మొటిమలు రావచ్చు.

మానసిక ఒత్తిడి వల్ల కూడా నుదుటిపై మొటిమలు వస్తాయి.

నిద్రలేమి కూడా నుదిటిపై పగుళ్లు ఏర్పడుతుంది.

**ముక్కుపై మొటిమలు:**

ముక్కు దగ్గర మొటిమలు హార్మోన్ల మార్పుల వల్ల రావచ్చు.

రక్త ప్రసరణ సరిగా జరగకపోవడం లేదా రక్తపోటు కారణంగా ముక్కు దగ్గర మొటిమలు వస్తాయి.

**బుగ్గపై మొటిమలు:**

బుగ్గలపై మొటిమలు తరచుగా దుమ్ము, ధూళి, కాలుష్యం కారణంగా సంభవిస్తాయి.

కఠినమైన చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల కూడా బుగ్గలపై పగుళ్లు ఏర్పడతాయి.

**గడ్డంపై మొటిమలు:**

గడ్డం మీద మొటిమలు సాధారణంగా హార్మోన్ల అసమతుల్యత కారణంగా వస్తాయి, ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో వస్తాయి.

శరీరంలో నీరు లేకపోవడం వల్ల కూడా గడ్డం మీద పగుళ్లు ఏర్పడతాయి.

**దవడపై మొటిమలు:**


చర్మ సంరక్షణ దినచర్య లేదా ధూళి కారణంగా ఏర్పడిన రంధ్రాలు కూడా ఈ ప్రాంతంలో మొటిమలకు కారణమవుతాయి.

ముఖ్యంగా స్త్రీలకు పీరియడ్స్ సమయంలో ఈ ప్రాంతంలో మొటిమలు కనిపిస్తాయి.

**ఈ అలవాట్లపై శ్రద్ధ పెట్టండి:**

జీవనశైలి, ఆహారం, ఒత్తిడి, నిద్ర, చర్మ సంరక్షణ అలవాట్లపై శ్రద్ధ పెట్టడం ద్వారా మొటిమల సమస్యను తగ్గించుకోవచ్చు. కానీ, మొటిమలు నిరంతరంగా, ఎక్కువగా ఉంటే అప్పుడు చర్మ నిపుణుడిని సంప్రదించాలి.

# బాదంతో చర్మకాంతి



బాదం పలుకులను గ్రైండ్ చేసి కొన్ని చుక్కల తేనె, అర టీ స్పూన్ గోరువెచ్చని పాలు కలిపి పేస్ట్ చేయాలి. ఈ పేస్ట్‌ని ముఖానికి పట్టించి ఆరిన తరవాత కడిగేయాలి. ఇలా వారంలో రెండు సార్లు చేస్తే చర్మం నిగారిస్తుంది. పాలలో గంటసేపు నానబెట్టిన బాదం పలుకులని పేస్ట్ చేయాలి.దీంట్లో కొన్ని చుక్కల నిమ్మరసం, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రపరచిన ముఖానికి పట్టించాలి. 20 నిమిషాల తరవాత కడిగేస్తే నిగనిగలాడే చర్మం మీ సొంతమవుతుంది.

# మీ పర్సనల్ లోన్ ఇలా తీర్చుకోండి.. మీ ఖర్చులు తగ్గించుకోండి..



**ముంబై-నవభూమి:** ప్రస్తుత డిజిటల్ యుగంలో అనేక మంది ఉద్యోగులు కూడా అకస్మాత్తుగా వచ్చే ఖర్చుల నుంచి ఉపశమనం పొందేందుకు పర్సనల్ లోన్స్ తీసుకుంటున్నారు. ఈ లోన్స్ మీ శాలరీని బట్టి తీసుకోవాలి. పరిమితికి మించి తీసుకుంటే మాత్రం చెల్లించే విషయంలో మాత్రం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అయితే మీరు ఒకటికి మించి ఇలాంటి లోన్స్ తీసుకుంటే ఆర్థిక భారం కాకుండా ఉండాలంటే ఏం చేయాలి. వాటిని సరిగ్గా ప్లాన్ చేసి స్మార్ట్‌గా ఎలా చెల్లింపులు చేయాలనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

1. ఆదాయం, ఖర్చుల అంచనా

మీరు తీసుకునే రుణాన్ని బట్టి మీ ఆదాయం సరిపోతుందా లేదా అనేది ముందే చూసుకోవాలి. లేదంటే ప్రతి నెలలో కూడా ఈఎంఐ చెల్లింపుల విషయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాబట్టి మొదట మీ ఖర్చులు, మొత్తం బడ్జెట్ సిద్ధం చేసుకొని అప్పుడు లోన్ తీసుకోవాలా వద్దా అని నిర్ణయించుకోవాలి. ఇలా చేయడం ద్వారా మీరు తీసుకున్న రుణాన్ని సకాలంలో తీర్చేందుకు అవకాశం ఉంటుంది.

# పసిడి ప్రియులకు షాక్.. మళ్లీ పెరిగిన బంగారం ధరలు..



**ముంబై-నవభూమి:** ఆడవాళ్లకు బంగారానికి వేల ఏళ్ల నుంచి అవినాభావ సంబంధం ఉంది. అందుకే బంగారం ఎంత ఉన్నా.. ఇంకా కావాలని కోరుకుంటూ ఉంటారు. ఇక, భారతీయ సంస్కృతిలో భాగంగా మాత్రమే కాకుండా పెట్టుబడి మార్గంగానూ బంగారం ఉంటోంది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది పసిడిపై పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతూ ఉన్నారు. అందుకే బంగారం ధరలు తారాస్థాయికి చేరుతున్నాయి. మొన్నటి వరకు రూ.97 వేల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన గోల్డ్ ధర ఇప్పుడు మళ్లీ పుంజుకుని రూ.99 వేల దగ్గర ట్రేడ్ అవుతోంది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇస్తోంది.


**హైదరాబాద్‌లో బంగారం ధరలు ఇలా..**

భాగ్య నగరంలో నిన్న(గురువారం) 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,280 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,600 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,010 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,610 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

**నగరంలో వెండి ధరలు ఇలా ..**

10 రోజుల క్రితం వరకు బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, 10 రోజులుగా ప్రతీరోజూ రోజు వెండి ధరలు పెరుగుతూ వచ్చాయి. బంగారం ధరలు తగ్గిన సమయంలోనూ వెండి ధరలు పెరిగాయి. ఇప్పుడు మళ్లీ తగ్గుతున్నాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 11,890 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,18,900 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు తగ్గింది. 100 గ్రాముల వెండి ధర నేడు 11,880 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,18,800 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# మెర్సిడెస్ బెంజ్ ఏఎంజీ జీ63 కలెక్టర్




**న్యూఢిల్లీ-నవభూమి:** జర్మనీ లగ్జరీ కార్ల దిగ్గజం మెర్సిడెస్ బెంజ్.. భారత మార్కెట్లో మరిన్ని కస్టమైజ్డ్ మోడళ్లను ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది. బెంగళూరులోని గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రం ద్వారా ఈ ప్రత్యేక ఎడిషన్ కార్లను తీసుకురానున్నట్లు మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ సంతోష్ అయ్యర్ వెల్లడించారు. ఇందులో భాగంగానే గురువారం మెర్సిడెస్.. ఏఎంజీ జీ63 కలెక్టర్ పేరుతో ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేసింది. దీని ధర రూ.4.30 కోట్లు (ఎక్స్‌షోరూమ్). ప్రత్యేక ఎడిషన్‌లో భాగంగా కేవలం 30 కార్లను మాత్రమే కంపెనీ మార్కెట్లోకి విడుదల చేయనుంది. కాగా వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా మరిన్ని కస్టమైజ్డ్ మోడళ్లను, ప్రత్యేక ఫీచర్లతో తీసుకురానున్నట్లు అయ్యర్ తెలిపారు.

# బోయింగ్ షేరు ఢమాల్

**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం కొద్ది నిమిషాలకే కుప్పకూలింది. దాంతో ఆ విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది చనిపోయారు. ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో అమెరికా మార్కెట్లో బోయింగ్ షేరు గురువారం ప్రారంభ ట్రేడింగ్‌లో 5 శాతం వరకు క్షీణించింది. మార్కెట్ ప్రారంభానికి ముందు ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో 8 శాతం వరకు పతనమైంది. ఈ ఘటనతో అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలకూ అంతరాయం కలిగింది. దాంతో దేశీయ లిస్టెడ్ ఎయిర్‌లైన్స్ ఇండిగో షేరు బీఎసఈలో 2.65 శాతం నష్టపోగా.. స్పైస్‌జెట్ షేరు 1.78 శాతం క్షీణించింది. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నిర్వహణ సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర కూడా 1.54 శాతం తగ్గింది.

# జిఎస్‌కెతో భారత్ బయోటెక్ జట్టు




**హైదరాబాద్-నవభూమి:** అంతర్జాతీయ ఫార్మా దిగ్గజం జీఎసకే పీఎల్‌సీతో హైదరాబాద్ కేంద్రంగా ఉన్న భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బీబీఐఎల్) భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా బ్యాక్టీరియా ద్వారా వ్యాపించే అధిక తీవ్రత గల అతిసార (డయేరియా) వ్యాధి (షిగెలోసిస్) కట్టడికి ఉపయోగించే వ్యాక్సిన్‌ను తయారు చేయనుంది. ఆల్ట్‌సోన్‌ఫ్లెక్స్ 1-2-3 పేరిట జీఎసకే ఇప్పటికే రూపొందించిన ఈ వ్యాక్సిన్ ప్రస్తుతం క్లినికల్ ట్రయల్స్ దశలో ఉంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన వ్యాక్సిన్ ఇది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్లో అధికారిక లైసెన్స్ గల షిగెల్లా వ్యాక్సిన్ ఏదీ లేదు. బ్యాక్టీరియా ద్వారా ఈ అతిసార వ్యాధి తీవ్రంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో అల్పాదాయ, మధ్యాదాయ దేశాలకు శాస్త్రీయంగా అభివృద్ధి చేసిన వ్యాక్సిన్ ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా అన్నారు.ఇరు సంస్థల మధ్య కుదిరిన అంగీకారం ప్రకారం భారత్ బయోటెక్ మూడో దశ క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడం, నియంత్రణాపరమైన అనుమతులు సాధించడంతో పాటు భారీ ఎత్తున ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహిస్తుంది. క్లినికల్ ట్రయల్స్ డిజైనింగ్, తయారీ కార్యకలాపాల కోసం విదేశీ నిధుల సమీకరణ, వాణిజ్యీకరణ వ్యూహాలను జీఎసకే పర్యవేక్షిస్తుంది.

# 'హర్ గావ్ రోషన్' ద్వారా 78,000 మందికిపైగా ప్రజల జీవితాల్లో వెలుగు







**పార్వతీపురం-నవభూమి:** #%BrighterLives BetterWorld దార్శనికతకు అనుగుణంగా, లైటింగ్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న Signify, తన ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత హర్ గావ్ రోషన్ ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లాలోని 230 గ్రామాలకు వెలుగులు తీసుకువచ్చింది. మార్పుకు దోహదపడే ఈ ప్రాజెక్ట్ 17,766 కుటుంబాలకు స్థిరమైన లైటింగ్ పరిష్కారాలను అందించింది. ఈ మొత్తం 78,200 కన్నా ఎక్కువ మంది జీవితాలకు సానుకూలమైన ప్రభావాన్ని తీసుకువచ్చింది. ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా శ్యామ్ ప్రసాద్, ఐఏఎస్ (జిల్లా కలెక్టర్, పార్వతీపురం మన్యం), సిగ్నిఫై, పథకాన్ని అమలు చేసే భాగస్వామి జన కల్యాణ సమాఖ్య కు చెందిన సీనియరు అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. అట్టడుగు వర్గాలకు సంక్షేమానికి పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ జన కల్యాణ సమాఖ్య భాగస్వామ్యంతో నిర్వహించిన ప్రాజెక్ట్ అమలులో, బహిరంగ లైటింగ్ పరిష్కారాలు ఉత్తమంగా అందుతున్నాయని, సరిగ్గా నిర్వహించబడుతున్నాయని నిర్ధారించుకునేందుకు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ఉంది. స్థానిక సముదాయ సభ్యులకు లైటింగ్ వ్యవస్థల ప్రాథమిక నిర్వహణలో శిక్షణ ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక ప్రభావానికి స్థిరమైన నమూనాను సృష్టించింది.గ్రేటర్ ఇండియాలోని మార్కెటింగ్, స్ట్రాటజీ, గవర్నమెంట్ అఫైర్స్ - కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం- సిగ్నిఫై హెడ్ నిఖిల్ గుప్తా మాట్లాడుతూ, "విశ్వసనీయమైన లైటింగ్‌కు అందుబాటు అనేది అభివృద్ధికి ఒక మూలస్తంభం - ఇది వ్యక్తులను శక్తివంతం చేస్తుంది, సంఘాలను బలోపేతం చేస్తూ పురోగతికి కారణమవుతుంది. హర్ గావ్ రోషన్‌తో, మా లక్ష్యం మౌలిక సదుపాయాలకు మించి ఉంటుందిబీ మేము సురక్షితమైన వాతావరణాలు, మెరుగైన అభ్యాస ఫలితాలను, ఆర్థిక అవకాశాలను కల్పిస్తున్నాము. ప్రతి సంస్థాపన స్థిరత్వం, సామాజిక ప్రభావం పట్ల మా శాశ్వత నిబద్ధత, ప్రకాశవంతమైన జీవితాలను మరియు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి కాంతి పరివర్తన శక్తిపై మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది" అని వివరించారు.

హర్ గావ్ రోషన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత విద్యుత్ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్న, మారుమూల మరియు తక్కువ సేవలు పొందుతున్న ప్రాంతాలలోని గ్రామాలను ఉపయోగించుకుంటుంది. ఆ గ్రామాల్లో ఇప్పటి వరకు తగినంత బహిరంగ లైటింగ్ వ్యవస్థ ఇప్పటికీ లేదు. శక్తి-సమర్థవంతమైన ఎల్ఇడి లైటింగ్ పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, ఈ కార్యక్రమం గరిష్ట ప్రభావాన్ని అందిస్తూ కనీస నిర్వహణ అవసరమయ్యే స్థిరమైన ప్రకాశాన్ని అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మైలురాయి గ్రామీణ భారతదేశాన్ని ప్రకాశవంతం చేసేందుకు సిగ్నిఫై కొనసాగిస్తున్న నిబద్ధతలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది.

# టీలో కల్తీని ఎలా కనుగొనాలి



**న్యూఢిల్లీ-నవభూమి:** టీ అనేది కేవలం పానీయం కంటే ఎక్కువబీ ఇది చరిత్రతో మిళితమైన ఒక ఆచారం , ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ఆహ్లాదాన్ని పంచె ఒక అనుభవం. అయితే, మనం మన కప్పుల నుండి టీ తాగుతున్నప్పుడు, మనం వేసే ప్రతి గుటక లోనూ దాని స్వచ్ఛత , ప్రామాణికతను తరచుగా విస్మరిస్తుంటాము. విడిగా విక్రయించే (లూజ్) టీలో కల్తీ సమస్య ఒక ముఖ్యమైన ఆందోళనగా ఉద్భవించింది, ఇది ఈ ప్రియమైన పానీయం నాణ్యతను దెబ్బతీసే ప్రమాదం అధికంగా ఉంది. కల్తీతో సంబంధం ఉన్న నష్టాలను అర్థం చేసుకోవడం , నిజమైన లూజ్ టీని ఎలా గుర్తించాలో తెలుసుకోవడం ప్రామాణికమైన సురక్షితమైన టీ అనుభవాన్ని నిర్ధారించడానికి చాలా ముఖ్యమైనది.

**టీలో కల్తీని అర్థం చేసుకోవడం**

టీలో కల్తీ అనేది టీ ఆకులకు హానికరమైన పదార్థాలను జోడించడంతో జరుగుతుంది. తరచుగా రంగు లేదా రుచికి సంబంధించి టీ రూపాన్ని పెంచే ఉద్దేశ్యంతో ఇది జరుగుతుంది. ఈ మోసపూరిత అభ్యాసంలో అనధికార రంగులు, రుచులు లేదా ఇతర మొక్కల పదార్థాల వాడకం ఉండవచ్చు, ఇది శిక్షణ లేని కంటికి లేదా ముక్కుకు టీని మరింత ఆకర్షణీయంగా అనిపించేలా చేస్తుంది. అయితే, ఈ సంకలనాలు టీ స్వచ్ఛతను దెబ్బతీయడమే కాకుండా గణనీయమైన రీతిలో ఆరోగ్య ప్రమాదాలను కూడా కలిగిస్తాయి. ఉదాహరణ కు, కార్మైన్, బ్రిలియంట్ బ్లూ, సన్‌సెట్ ఎల్లో టార్ట్రాజిన్ వంటి సింథటిక్ రంగులు కొన్నిసార్లు దెబ్బతిన్న లేదా తక్కువ నాణ్యత గల టీ ఆకుల రూపాన్ని మెరుగుపరచ డానికి కలుపుతారు. అయితే, ఈ పదార్థాలను టీ ఆకులకు కలపటానికి అనుమతించబడవు. ఈ పదార్థాలను తింటే అది ఆరోగ్యానికి హానికరం కావచ్చు.

ఈ కల్తీ పద్ధతుల గురించి అవగాహన పెంచడంలో టీ బోర్డ్ ఆఫ్ ఇండియా చురుగ్గా వ్యవహరిస్తోంది. దురదృష్టవశాత్తు భారత మార్కెట్‌లో పట్టు సాధించిన రసాయనికంగా రంగు వేసిన టీల వల్ల కలిగే ప్రమాదాలను గురించి బోర్డు నొక్కి చెబుతుంది. టీలో సింథటిక్ రంగులను ఉపయోగించడం నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నిషేధిం చబడింది, అయినప్పటికీ అవి ఇప్పటికీ ఆందోళనకరం గానే కొన్ని రకాల టీ లలో కనిపిస్తున్నాయి . ఈ కల్తీలను తరచుగా ప్రాసెసింగ్ సమయంలో దెబ్బతిన్న టీ ఆకులను మెరుగ్గా కనిపించటానికి ఉపయోగిస్తారు, పోషక విలువలు లేకపోయినా అవి ఈ టీ ఆకులను మరింత మార్కెట్ చేయదగినవిగా చేస్తాయి.

**టీకి రంగులు ఎందుకు కలుపుతారు?**

టీలో సంకలనాలు మరియు కలరింగ్ ఏజెంట్లను ఉపయోగించడానికి ప్రధాన కారణం టీ తయారీ ప్రక్రియలో దెబ్బతిన్న ఆకులు మెరుగ్గా కనిపించేలా చేయటం. టీ బోర్డ్ ఆఫ్ ఇండియా వెల్లడించే దాని ప్రకారం, ఈ దెబ్బతిన్న ఆకులు తక్కువ నాణ్యత కలిగి ఉంటాయి. వాటిని మార్కెట్ చేయడానికి, వాటి రంగును పెంచడానికి సంకలితాలను కలుపుతారు. అయితే, ఈ సంకలనాలు టీకి ఎటువంటి పోషక విలువలను జోడించవు, పైగా వాటి ఆరోగ్య ప్రమాదాల కారణంగా ఖచ్చితంగా నిషేధించబడ్డాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్-ఎస్ఏఐ) టీలో కలరింగ్ పదార్థాల వాడకం అనుమతించబడదని స్పష్టం చేసింది. కలరింగ్ ఏజెంట్లతో టీ తయారీ కల్తీల విభాగంలోకి వస్తుంది, అలాంటి పద్ధతులు తీవ్రమైన ఆందోళన కలిగించే విషయంగా మారాయి.

**అతి చల్లని నీటి పరీక్ష ద్వారా కల్తీ టీని గుర్తించడం**

సరళమైనప్పటికీ ప్రభావవంతమైన పరీక్ష వదులుగా ఉన్న టీ ప్రామాణికతను వెల్లడించడంలో సహాయపడుతుంది. స్పష్టమైన గ్లాసు నీటిలో కొద్ది మొత్తంలో టీ ఉంచండి. నిజమైన టీ ఆకులు క్రమంగా విప్పుకుంటాయి మరియు విస్తరిస్తాయి, అవి నీటిలో నానే కొద్దీ వాటి సహజ రంగు నెమ్మదిగా విడుదల అవుతుంది. టీ ఆకులు మారకపోతే లేదా నీరు త్వరగా అసహజ రంగులోకి మారితే, ఇది కృత్రిమ రంగులు లేదా ఇతర సంకలనాలు జోడించబడటానికి సంకేతం కావచ్చు. సరైన ఇన్ఫ్యూషన్ ఫలితంగా స్పష్టమైన నీరు లో టీ ఆకులు విప్పారటం కనిపిస్తుంది , అలాగే నీటిలో నానుతున్న కొద్దీ టెక్చర్ కూడా మారుతుంది.

**లూజ్ టీ -. ప్యాకేజ్డ్ టీ**


ముఖ్యంగా ధృవీకరించని మూలాల నుండి కొనుగోలు చేసినప్పుడు , లూజ్ టీ వల్ల కల్తీ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దాని బల్క్ సేల్ మరియు వివరణాత్మక లేబులింగ్ లేకపోవడం నాణ్యత ప్రామాణికతను అంచనా వేయడం కష్టతరం చేస్తుంది. దీనికి విరుద్ధంగా, ప్రసిద్ధ ప్యాకేజ్డ్ టీ బ్రాండ్లు సాధారణంగా వారి ఉత్పత్తులు నిజమైనవని నిర్ధారించుకోవడానికి కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలలో పెట్టుబడి పెడతాయి. ఈ బ్రాండ్లు తరచుగా వారి సోర్సింగ్ ప్రాసెసింగ్ పద్ధతుల గురించి సమగ్ర సమాచారాన్ని అందిస్తాయి, వినియోగదారులకు వారి కొనుగోళ్లలో ఎక్కువ విశ్వాసం పారదర్శకతను అందిస్తాయి.

**మూలాన్ని పరిశోధించడం**

మీ టీ నాణ్యతను నిర్ధారించడం ప్రసిద్ధ విశ్వసనీయ వనరుల నుండి కొనుగోలు చేయడంతో ప్రారంభమవుతుంది. తమ సోర్సింగ్ ప్రక్రియల గురించి పారదర్శకంగా ఉండే మూడవ పక్ష పరీక్షలను ఉపయోగించే బ్రాండ్లు సాధారణంగా మరింత నమ్మదగినవి , కల్తీ ఉత్పత్తులను అందించే అవకాశం తక్కువ. సందేహాస్పదమైన టీలను నివారించడానికి, టీ మూలాన్ని , సరఫరాదారు విశ్వసనీయతను పరిశోధించం డి. టీ ప్రామాణికత నాణ్యతను ధృవీకరించే ధృవపత్రాలు , కస్టమర్ సమీక్షల కోసం చూడండి. విశ్వసనీయ సరఫరాదారులు సాధారణంగా వారి సోర్సింగ్ పద్ధతులు , నాణ్యత నియంత్రణ పద్ధతుల గురించి వివరణాత్మక సమాచారాన్ని అందిస్తారు, మీ కొనుగోలు గురించి మీకు మనశ్శాంతిని అందిస్తారు.సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకోవడంటీ ప్రియులకు, లూజ్ టీలో కల్తీ వల్ల కలిగే నష్టాలను అర్థం చేసుకోవడం , తమ టీ అనుభవం ప్రామాణికతను కాపాడుకోవడానికి చాలా కీలకం.

**- డాక్టర్ అడ్డూ కిరణ్మయి,పోషకాహార నిపుణులు**

# సైబర్ నేరాలకు చెక్ పెట్టేలా సరికొత్త టెక్నాలజీని తీసుకొచ్చిన ఎయిర్‌టెల్..




**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని ఎయిర్‌టెల్ కస్టమర్లు సైబర్ మోసాలకు గురి కాకుండా సదరు సంస్థ అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది. -ఆధారిత ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెడుతోంది. దేశవ్యాప్తంగా 180,000 హానికరమైన లింక్‌లను విజయవంతంగా బ్లాక్ చేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 5.4 మిలియన్‌కు పైగా వినియోగదారులను రక్షించింది. కేవలం 25 రోజుల్లోనే ఈ ఘనత సాధించింది.తెలంగాణలో ఆన్ లైన్ మోసాలపై ఎయిర్‌టెల్ ఉక్కుపాదం మోపింది. ఈ క్రమంలో సుమారు 180,000 హానికరమైన లింక్‌లను బ్లాక్ చేసింది. తద్వారా రియల్ టైమ్‌లో 5.4 మిలియన్ యూజర్లను కాపాడనుంది. పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుండి తెలంగాణలోని కస్టమర్లను రక్షించాలనే లక్ష్యంలో గణనీయమైన పురోగతిలో భాగంగా, భారతీ ఎయిర్‌టెల్ యొక్క తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సీఈవో అజయ్ అనంతపద్మనాభన్.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఐపీఎస్ డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయెల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఆధారిత టూల్ గురించి వివరించారు. ఈ సందర్భంగా భారతీ ఎయిర్‌టెల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఈఓ అజయ్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ.. తమ కస్టమర్లను అన్ని రకాల మోసాల నుండి రక్షించడం తమ బాధ్యత అని చెప్పారు. ఈ అత్యాధునిక ఫీచర్‌ను కస్టమర్లకు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. వినియోగదారుల అత్యవసర అవసరాలను తీర్చడంతో పాటూ సృజనాత్మక పరిష్కారాలను అందించేందుకు - ఆధారిత ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్ అవసరమన్నారు. ఈ కొత్త ఇంటెలిజెన్స్ తెలంగాణలోని వినియోగదారులను సైబర్ మోసాల నుండి రక్షిస్తుందని తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, ఐపీఎస్, డీజీ శిఖా గోయెల్ మాట్లాడుతూ తెలంగాణలో సైబర్ మోసాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ఎయిర్‌టెల్ చర్యలు తీసుకోవడం అభినందనీయమని ప్రశంసించారు.

ఎయిర్‌టెల్ వినియోగదారులకు హెచ్చరికలు అందించే క్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్లాట్‌ఫామ్.. తెలుగుతో సహా అనేక బాషల్లో సందేశాలను పంపిస్తుంది. తద్వారా అన్ని బాషల వారికీ అనుకూలంగా ఉంటుంది. ఈ రియల్ టైమ్ థ్రెట్ ఇంటెలిజెన్స్ బ్యాక్ గ్రౌండ్‌లో తన పని తాను చేసుకుంటూ వెళ్తుంటుంది. దీనికి ఇన్‌స్టలేషన్ అవసరం లేదని సిబ్బంది తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో ఎయిర్‌టెల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ ఆధారిత టూల్ లాంచ్ అయిన 25 రోజుల్లో దేశవ్యాప్తంగా ఉన్న 59 మిలియన్ కస్టమర్లను కాపాడినట్లు పేర్కొన్నారు.

# విదేశాల్లో ఎఫ్‌డీ లపై నిషేధం

**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయులు విదేశాలకు పంపే సొమ్ము (ఓవర్సీస్ రెమిటెన్స్)కు సంబంధించిన నిబంధనలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కఠినతరం చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దేశం బయటికి పంపిన సొమ్ముతో విదేశీ కరెన్సీల్లో లాకిన్ పీరియడ్‌తో కూడిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ) చేయడం లేదా వడ్డీ ఆర్జిత అకౌంట్లో జమ చేయడాన్ని నిషేధించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో ఆర్‌బీఐ చర్చలు కొనసాగిస్తోందని అధికారిక వర్గా లు వెల్లడించాయి. ఇది దేశ సంపదను విదేశాలకు బదిలీ చేయడం లాంటిదేనని ఆ వర్గాలు పేర్కొన్నాయి. మన దేశవాసులు విదేశాల్లో తమ పేరు మీదే కాదు, ఇతరుల పేరున కూడా సొమ్ము డిపాజిట్ చేయకుండా ఆర్‌బీఐ నిబంధనలను కట్టుదిట్టం చేయాలని భావిస్తోందని వారు తెలిపారు. కాగా ఈ తరహా సొమ్ము బదిలీలకు అడ్డుకట్ట వేసేందుకు ఆర్‌బీఐ లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను సవరించనున్నట్లు తెలిసింది.

**ఏడాదిలో రూ.2.14 కోట్లు పంపొచ్చు..** ఇటీవలి కాలంలో విదేశాలకు సొమ్ము బదిలీలు భారీగా పెరిగాయి. కొందరు ఎల్ఆర్ఎస్ మార్గంలో తమ సంపదను క్రమంగా విదేశాలకు తరలిస్తున్నారని ఆర్‌బీఐ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే, ఇది మన విదేశీ మారక (ఫారెక్స్) నిల్వలకు గండికొట్టడమే కాకుండా రూపాయి మారకం విలువలో ఒడుదుడుకులకూ కారణమవుతోంది. ప్రస్తుతం ఎల్ఆర్ఎస్ ద్వారా భారతీయులు ఉన్నత విద్య, ప్రయాణం, విదేశీ స్టాక్ మార్కెట్ లేదా బాండ్లలో పెట్టుబడులు లేదా వైద్య అవసరాల కోసం ఏదైనా ఆర్థిక సంవత్సరంలో 2.5 లక్షల డాలర్ల (దాదాపు రూ.2.14 కోట్లు) వరకు సొమ్మును బయటికి దేశానికి బదిలీ చేయవచ్చు.

**మార్చిలో 17.32 కోట్ల డాలర్ల విదేశీ కరెన్సీ డిపాజిట్లు**

ఆర్‌బీఐ డేటా ప్రకారం.. ఈ ఫిబ్రవరిలో భారతీయుల ఫారిన్ కరెన్సీ డిపాజిట్లు 5.162 కోట్ల డాలర్లుగా నమోదు కాగా.. మార్చిలో 17.32 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో సాధారణంగానే మార్చిలో భారతీయుల విదేశీ రెమిటెన్స్‌లు భారీగా పెరుగుతాయని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారతీయులు దాదాపు 3,000 కోట్ల డాలర్లు విదేశాలకు పంపించారు.

# కుప్పకూలిన విమాన షేర్లు..
## ఎయిర్ ఇండియా ప్రమాదంతో నష్టాలు



**ముంబై-నవభూమి:** గుజరాత్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ఘోర విమాన ప్రమాదం.. దేశీయ స్టాక్ మార్కెట్లనూ ప్రభావితం చేసింది. అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం మధ్యాహ్నం లండన్‌కు బయలుదేరిన ఫ్లైట్.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో నమోదైన ఆయా విమానయాన రంగ కంపెనీల షేర్లు పెద్ద ఎత్తునే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. మదుపరులు భారీగా పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు.

**ఇండిగోకు గట్టి దెబ్బ**

దేశీయ విమానయాన రంగ దిగ్గజ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ (ఇండిగో) షేర్ల విలువ భారీగా క్షీణించింది. ఈ ఒక్కరోజే ఎన్ఎస్ఈలో ఇండిగో స్టాక్ ధర రూ.187 పతనమైంది. ఇది కంపెనీ షేర్ విలువలో 3.3 2 శాతానికి సమానం. చివరకు రూ.5,444 వద్ద స్థిరపడింది. ప్రమాద ఘటనతో విమాన ప్రయాణ రక్షణపై ఏర్పడిన భయాలు ఎయిర్‌లైన్ స్టాక్స్‌ను ఒక్కసారిగా సెల్లింగ్ ప్రెషర్‌లోకి నెట్టాయని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.

**అనుబంధ రంగాల్లోనూ..**

విమానయాన అనుబంధ రంగాల కంపెనీల షేర్లూ నష్టాలకు గురయ్యాయి. యునిమెక్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ డైనమిక్స్, తనేజా ఏరోస్పేస్, టాల్ ఎంటర్‌ప్రైజెస్, ఎం టార్ టెక్నాలజీస్, ఆజాద్ ఇంజినీరింగ్ తదితర కం పెనీల షేర్ల విలువ 4.20 శాతం-1.34 శాతం వరకు పడిపోయింది.

**బోయింగ్ షేర్లు..**

ప్రమాదానికి లోనైన ఎయిర్ ఇండియా విమానం.. బోయింగ్ సంస్థది కావడంతో సహజంగానే ఆ కంపెనీ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారం అమెరికా స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లో ఒకానొక దశలో 8 శాతం వరకు పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నా.. 5 శాతం నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ఈ ప్రమాదంతో బోయింగ్ విమానాల అమ్మకాలు ప్రభావితం కావచ్చని, ప్రపంచ దేశాల నుంచి ఆర్డర్లు తగ్గిపోవచ్చన్న అంచనాలు ఈ అమెరికా కంపెనీ ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయి.

**సెన్సెక్స్ 823 పాయింట్లు డౌన్**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 823.16 పాయింట్లు దిగజారి 81,691.98 వద్ద ముగిసింది. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 253.20 పాయింట్లు లేదా 1.01 శాతం కోల్పోయి 24, 888.20 వద్ద స్థిరపడింది. దీంతో వరుస లాభాలకు బ్రేక్ పడ్డట్టైంది. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, మిడిల్‌ఈస్ట్ దేశాల్లో ఉద్రిక్తతల నడుమ ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లో నడిచాయి.

**ఒక్కరోజే రూ.5.98 లక్షల కోట్లు ఔట్**

స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల షేర్ల విలువ రూ.5,98,759.27 కోట్లు హరించుకుపోయింది. దీంతో మదుపరుల సంపద రూ.4,49,58,383.92 కోట్లకు పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్లు, వీక్లీ ఎఫ్అండ్‌వో గడువు ముగియడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్టు చెప్తున్నారు.

# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

12 హైదరాబాద్ శనివారం 14 । జూన్ । 2025

## సిద్ధూ మూసేవాలా హత్యపై బీబీసీ డాక్యుమెంటరీ.. కోర్టును ఆశ్రయించిన తండ్రి



ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యపై బీబీసీ ఒక డాక్యుమెంటరీ రూపొందించిన విషయం తెలిసిందే. "ది కిల్లింగ్ కాల్" పేరుతో సిద్ధూ మూసేవాలా హత్యకు సంబంధించిన రెండు భాగాల డాక్యుమెంటరీని జూన్ 11న యూట్యూబ్‌లో విడుదల చేసింది. మూసేవాలా 32వ జయంతి సందర్భంగా ఈ డాక్యుమెంటరీని విడుదల చేశారు. అయితే ఈ వీడియోలను యూట్యూబ్‌లో నుంచి తొలగించాలని కోరడంతో పాటు స్ట్రీమింగ్ ఆపివేయాలని కోరుతూ మూసేవాలా తండ్రి బల్కౌర్ సింగ్ మాన్సా కోర్టును ఆశ్రయించాడు. ఈ డాక్యుమెంటరీలో అభ్యంతరకరమైన విషయాలు ఉన్నాయని, ఇవి ప్రస్తుతం విచారణలో ఉన్న కేసును ప్రభావితం చేయడమే కాకుండా, తమ కుటుంబ గోప్యతకు భంగం కలిగిస్తున్నాయని ఆరోపిస్తూ బల్కౌర్ సింగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే ఈ కేసు విచారణకు రాగా.. బీబీసీతో పాటు ఇతర ప్రతివాదులు తమ సమాధానాలను దాఖలు చేయడానికి మరింత సమయం కోరారు. దీంతో మాన్సా కోర్టు తదుపరి విచారణను జూన్ 16కు వాయిదా వేసింది. అప్పటిలోగా ప్రతివాదులు తమ లిఖితపూర్వక ప్రకటనలు, అలాగే స్టే అప్లికేషన్‌కు సంబంధించిన సమాధానాలను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా 2022 మే 29న దారుణంగా హత్యకు గురైన విషయం తెలిసిందే. మాన్సా జిల్లాలోని తన స్వగ్రామానికి వెళ్తుండగా, మార్గమధ్యంలో దుండగులు అడ్డగించి తుపాకీతో కాల్చి చంపారు. అప్పట్లో ఆ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.




## రాజా సాబ్ ఇద్దరు బ్యూటీల మధ్య పోటీ..?





రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో ఇద్దరు ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. అందులో ఒకరు మాళవిక మోహనన్ కాగా.. మరొకరు నిధి అగర్వాల్. ఈ ఇద్దరు భామలు కూడా ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నారు. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ ఈ ఇయర్ డిసెంబర్ రిలీజ్ లాక్ చేసుకుంది. ఐతే ఈ సినిమాలో కథ పరంగా ఇద్దరి హీరోయిన్స్ కి మంచి పాత్రలు పడినట్టు తెలుస్తుంది. మాళవిక ఓ పక్క, నిధి అగర్వాల్ మరోపక్క ఇద్దరు తమ పర్ఫార్మెన్స్ తో అలరిస్తారని తెలుస్తుంది. అంతేకాదు ఇద్దరి హీరోయిన్స్ మధ్య గట్టి పోటీ ఉండేలా ఉందని అంటున్నారు. సినిమాలో బలమైన పాత్రల్లో ఇద్దరు అందగత్తెలు నటిస్తున్నారు. సో తప్పకుండా ఈ పాత్రల్లో తమ బెస్ట్ ఇవ్వాలని ప్రయత్నిస్తారు. మాళవిక తన గ్లామర్ తో పాటు యాక్టింగ్ కి స్కోప్ ఉన్న పాత్ర చేస్తుందట. నిధి కూడా సినిమాలో కీలక రోల్ చేస్తుందని తెలుస్తుంది. ఐతే మారుతి ఈ ఇద్దరు హీరోయిన్స్ ని ఎలా చూపించాడు అన్నది ఆడియన్స్ లో కూడా చర్చ నడుస్తుంది. ఐతే స్టార్ హీరో పాన్ ఇండియా హీరో ఇలాంటి థ్రిల్లర్ సినిమా చేయడం గొప్ప విషయం. తప్పకుండా సినిమాపై ఎన్ని అంచనాలు ఉన్నాయో వాటికి ఏమాత్రం తగ్గకుండా రాజా సాబ్ ఉంటుందని అంటున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న రాజా సాబ్ సినిమాతో మరోసారి ప్రభాస్ బాక్సాఫీస్ స్టామినా ఏంటన్నది ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు. %గాశ్రీంశీ =ఝుం% – మాలీవుడ్ కామెడీ మూవీ తెలుగు వెర్షన్.. పబ్లిక్ టాక్ ఎలా ఉందంటే? ప్రభాస్ రాజా సాబ్ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ అంతా కొన్నాళ్లుగా ఒక రేంజ్ లో సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ వచ్చారు. ఐతే త్వరలో టీజర్ రాబోతున్న సందర్భంగా రెబల్ ఫ్యాన్స్ అంతా కూడా అలర్ట్ అవుతున్నారు. టీజర్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించేలా ప్లాన్ చేస్తున్నాడట దర్శకుడు మారుతి. మరి డైరెక్టర్ గా మారుతికి ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్ కాబట్టి అతను కూడా ఈ సినిమాపై చాలా ఫోకస్ తో పనిచేస్తున్నాడు. ప్రభాస్ సినిమానే అతని సినిమా రికార్డులు కొల్లగొడుతున్నాయి. కల్కి 2898 ఏడితో నెలకొల్పిన రికార్డులను రాజా సాబ్ తో చెరిపేసి కొత్త రికార్డులు సృష్టించాలని చూస్తున్నాడు రెబల్ స్టార్.

## ప్రభాస్ 'రాజా సాబ్' టీజర్ లీక్.. టీమ్ హెచ్చరిక!



పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ ( టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్ 16న టీజర్ విడుదల చేయనున్నారు మేకర్స్. అయితే టీజర్ రాకముందే దీనికి లీకుల బెడద మొదలైంది. ఈ టీజర్‌లోని కొన్ని సన్నివేశాలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో లీక్ అయినట్లు తెలుస్తుంది. దీంతో ఈ విషయంపై చిత్రబృందం తాజాగా స్పందిస్తూ.. నెటిజన్లకు హెచ్చరిక జారీ చేసింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారిక వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తే, వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. సినిమాటిక్ అనుభూతిని అందించడానికి చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని, దీనికి అందరూ సహకరించాలని కోరింది.

## మామితాతో లవ్ స్టోరీ కావాలంటున్న ఫ్యాన్స్..!



ప్రేమలు సినిమాతో యూత్ ఆడియన్స్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది మలయాళ భామ మమితా బైజు. అంతకుమ్ముందు ఐదారేళ్లుగా సినిమాలు చేస్తున్నా కూడా ప్రేమలుతో అమ్మడి టాలెంట్ సౌత్ ఆడియన్స్ కి నచ్చేసింది. యూత్ ఆడియన్స్ అయితే మమితా పేరు వింటే చాలు ఊగిపోతున్నారు. ప్రేమలు తెలుగులో కూడా మంచి ఫలితాన్ని అందుకుంది. ఐతే ప్రేమలు తర్వాత అమ్మడు కోలీవుడ్ లో ఆల్రెడీ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే రెడు సినిమాలు చేసింది మరో రెండు సినిమాలు సైన్ చేసింది. తెలుగులో మైత్రి మేకర్స్ చేస్తున్న డ్యూడ్ లో ప్రదీప్ రంగనాథ్ తో జత కడుతుంది మమితా. ఐతే లేటెస్ట్ గా సూర్య వెంకీ అట్లూరి సినిమాలో కూడా అమ్మడు అవకాశం దక్కించుకుంది. ఐతే మమితాకు యూత్ లో ఉన్న ఫాలోయింగ్ తెలుసు కాబట్టి ఆమెను యూత్ ఫుల్ ఎంటర్టైనర్స్, లవ్ స్టోరీస్ లో తీసుకోవాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. మమితాతో వెరైటీ లవ్ స్టోరీస్ చేస్తే చూడాలని కోరుతున్నారు. అది కాకుండా ఆమె కమర్షియల్ సినిమాల్లో నటిస్తే అంతగా స్కోప్ దొరకదని వాళ్ల ఆలోచన. పబ్లిక్ టాక్ ఎలా ఉందంటే? ఒక విధంగా అది నిజమే అని చెప్పొచ్చు. మమితా లాంటి టాలెంట్ క్యూట్ హీరోయిన్ తో డిఫరెంట్ డిఫరెంట్ లవ్ స్టోరీస్ చేస్తే బాగుంటుంది. అలా కాకుండా ఆమెకు స్టార్ సినిమాల్లో కేవలం పాటల వరకు వచ్చి వెళ్లే హీరోయిన్ లా తీసుకుంటే మాత్రం తప్పకుండా రివర్స్ లో రిజల్ట్ ఉంటుంది. మమితాను ఆడియన్స్ ఒక లవ్ స్టోరీ హీరోయిన్ గా చూడాలని ఆసక్తిగా ఉన్నారు. అందుకే అలాంటి కథలకే ఆమెను తీసుకుంటే బెటర్ అంటున్నారు. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ గా చేస్తే క్రేజ్ రాదా అంటే వస్తుంది కానీ అది సరైన పాత్ర పడినప్పుడు మాత్రమే అలా కుదురుతుంది. అలా కాకుండా కేవలం పాటల వరకే హీరోయిన్ అనేలా ఉంటే మాత్రం మైతా వల్ల సినిమాకు ప్లస్ అవ్వడం అటుంచితే మైనస్ అవుతుంది. ఈ విషయంలో మమితా కూడా ఆడియన్స్ లో తనకున్న ఫాలోయింగ్ గుర్తించి సినిమాలు ఎంపిక చేసుకుంటే బెటర్ అని అంటున్నారు.

## అల్లు అర్జున్ ఇవ్వబోయే సర్ప్రైజ్ ఏంటి?



టాలీవుడ్ టాప్ స్టార్లలో ఒకడైన అల్లు అర్జున్ ఎప్పుడు ఏ సినిమాను ఓకే చేస్తాడో.. దేన్ని పక్కన పెడతాడో తెలియదు. అల్లు అర్జున్ చేయబోతున్నట్లు వార్తల్లోకి వచ్చి.. చాన్నాళ్ల పాటు చర్చల్లో ఉండి.. చివరికి క్యాన్సిల్ అయిపోయిన సినిమాలు ఎన్నో. ప్రేక్షకులు ఒక అంచనాతో ఉంటే.. దానికి భిన్నంగా సినిమాను ఎంచుకుని షాకిస్తుంటాడు బన్నీ. 'పుష్ప-2' తర్వాత త్రివిక్రమ్ సినిమాను మొదలుపెట్టబోతున్నట్లు కనిపించి.. చివరికి అట్లీ మూవీని సెట్స్ మీదికి తీసుకెళ్లి ఆశ్చర్యపరిచాడు బన్నీ. మరి దీని తర్వాత అయినా త్రివిక్రమ్‌తో జట్టు కడతాడా అంటే అదేమీ లేదని తేలిపోయింది. బన్నీతో చేయాల్సిన కుమారస్వామి కథను తారక్‌తో చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నాడు త్రివిక్రమ్. కాబట్టి బన్నీ వేరే దర్శకుడితోనే తర్వాతి సినిమాచేయబోతున్నాడన్నమాట. ఆ దర్శకుడు ఎవరన్నది సస్పెన్సుగా మారింది. లోకేష్ కనకరాజ్, సందీప్ రెడ్డి వంగా.. ఇలా చాలా పేర్లు ప్రచారంలో ఉన్నాయి కానీ.. బన్నీ ఆ అంచనాలకు భిన్నంగా అడుగులేయబోతున్నట్లు తెలుస్తోంది. బన్నీకి అత్యంత ఆప్తుడు, తన సినిమాల ఎంపికలో కీలక పాత్ర పోషించే బన్నీ వాసు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బన్నీ కొత్త సినిమా అందరికీ పెద్ద షాకివ్వబోతున్నట్లుగా సంకేతాలు ఇచ్చాడు. అసలు ఆ కలయికను ఎవరూ ఊహించరని, బన్నీ రూటే వేరు అని అనుకుంటారని బన్నీ వాసు తెలిపాడు. ఈ సర్ప్రైజ్ గురించి ఆల్రెడీ సోషల్ మీడియాలో ఊహాగానాలు మొదలైపోయాయి. బన్నీ ఈసారి ఓ మలయాళ దర్శకుడితో జట్టు కట్టబోతున్నాడని అంటున్నారు. ఆ దర్శకుడు ఎవరో కాదు.. బాసిల్ జోసెఫ్ అట. ప్రస్తుతం నటుడిగా మంచి ఊపులో ఉన్న బాసిల్.. దర్శకుడు కూడా. మిన్నల్ మురళి లాంటి సూపర్ హిట్ చిత్రాన్ని అతను అందించాడు. అతను త్వరలో సూర్యతో ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి కానీ.. అది నిజం కాదని తెలుస్తోంది. అతను బన్నీతో జట్టు కట్టబోతున్నాడని.. అల్లు హీరోకు మలయాళంలో మాంచి క్రేజ్ ఉన్న దృష్ట్యా అక్కడి నేపథ్యంలో ఓ పాన్ ఇండియా సినిమా చేయడానికి స్క్రిప్టు రెడీ చేస్తున్నాడని.. ఈ ప్రాజెక్టు ఖరారవుతుందని చెబుతున్నారు. బన్నీ వాసు మాటల ప్రకారం ఇంకో నాలుగు నెలల్లో బన్నీ కొత్త సినిమా గురించి ప్రకటన రాబోతోంది. అది బాసిల్ దర్శకత్వంలో చేయబోయే ప్రాజెక్టు గురించే అని సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చలు నడుస్తున్నాయి.

## సినిమా రివ్యూవర్లపై.. దయ్యం పగ! డీడీ నెక్స్ట్ లెవెల్ ఓటీటీకి వచ్చేసింది

పాపులర్ తమిళ కమెడియన్ సంతానం హీరోగా నటించిన కొత్త చిత్రం 'డీడీ నెక్స్ట్ లెవెల్' సెల్వ రాఘవన్ , గౌతమ్ వాసుదేవ్ మీనన్ గీతికా తివారి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. క్రియేటివ్ రైటర్, డైరెక్టర్ ఎస్.ప్రేమ్ ఆనంద్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతంలో సంతానం నటించిన హర్రర్, కామెడీ సినిమా డీడీ రిటర్న్స్ కి సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం మే16న ప్రేక్షకుల ముందుకు వచ్చి పరాజయం పాలైంది. ఇప్పుడీ సినిమా నెల తిరగకుండానే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చింది. కథ విషయానికి వస్తే.. ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహించే కృష్ణమూర్తి (సంతానం) తరుచూ కొత్త సినిమాల రివ్యూలు ఇస్తూ అందరి మన్ననలు అందుకుంటుంటాడు. ఒకసారి 'డీడీ నెక్స్ట్ లెవెల్' అనే సినిమా స్క్రీనింగ్‌కు హాజరు కావాలని మూవీ ఫ్యారడైజ్ అనే థియేటర్ నుంచి కృష్ణమూర్తి, మరికొంతమంది రివ్యూవర్స్‌కి ప్రత్యేక ఆహ్వానం వస్తుంది. దీంతో ఈ సినిమా చూడడానికి కృష్ణమూర్తి అక్కడ చిక్కుకుపోతాడు. గతంలో తన రివ్యూ వల్ల నష్టపోయిన నిర్మాత దయ్యంగా మారి ట్రాప్ చేసి ఇక్కడకు తీసుకు వచ్చినట్లు తెలుసుకుంటాడు. అక్కడ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు గానీ సాధ్య పడదు. పైగా ఆ థియేటర్లో రన్ అవుతున్న సినిమాల్లో వచ్చి పడతాడు. ఈక్రమంలో కృష్ణమూర్తి ఆ సినిమాలో నుంచి ఆపై దయ్యం, థియేటర్ నుంచి ఎలా బయట పడ్డాడనే నేపథ్యంలో సినిమా సాగుతుంది. వినడానికి, చూడడానికి ఈ మూవీ ఎంతో ఆసక్తికరంగా ఉన్నప్పటికీ స్క్రీన్ ప్లే పరంగాఫెయిల్ అయి సెకండాఫ్ కాస్త ఇబ్బంది పెడుతుంది. అయినా ఒక సారి ఈ సినిమాను చూసేందుకు ప్రయత్నించవచ్చు. ఇప్పుడీ చిత్రం జీ5) ఓటీటీలో తమిళంతో పాటు తెలుగు ఇతర సౌత్ భాషల్లోనూ స్ట్రీమింగ్ అవుతోంది. హర్రర్ చిత్రాలు ఇష్టపడే వారు ఒకసారి ఈ 'డీడీ నెక్స్ట్ లెవెల్' చిత్రాన్ని ట్రై చేయవచ్చు.




## పీసీ మళ్లీ ఇక్కడ బిజీ బిజీ..?




బాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ప్రియాంక చోప్రా మళ్లీ ఇండియన్ సినిమాల్లో మెరవబోతుంది. 2016 వరకు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ వచ్చిన ప్రియాంక చోప్రా హాలీవుడ్ షిఫ్ట్ అవ్వడమే ఆలస్యం అక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటూ బిజీ అయ్యింది. ఇక నిక్ జోనస్ ని పెళ్లాడిన తర్వాత అమ్మడు పూర్తిగా అక్కడే సెటిల్ అయ్యింది. బాలీవుడ్ సినిమా ఆఫర్లు వచ్చినా సరే కాదనేంత బిజీ అయ్యింది పీసీ. ఐతే ఎప్పుడో ఒకసారి మళ్లీ ప్రియాంక ఇండియన్ సినిమాలను ఓకే చేయదా అనుకుంటూ ఫ్యాన్స్ ఎదురుచూశారు. ఐతే ఫైనల్ గా ఎస్.ఎస్ రాజమౌళి మహేష్ కాంబో సినిమాకు ఆమె సైన్ చేసింది. జక్కన్న సినిమా ఇంటర్నేషనల్ లెవెల్ లో చేస్తున్న సంచలనాలు తెలిసిందే. అందుకే అమ్మడు వచ్చిన అవకాశాన్ని వదులుకోవాలని అనుకోలేదు. సూపర్ స్టార్ మహేష్, ప్రియాంక చోప్రా ఈ జోడీ ఆడియన్స్ కి సూపర్ ట్రీట్ అందిస్తుందని చెప్పొచ్చు. ప్రస్తుతం ప్రియాంక చోప్రా నటిస్తున్న హెడ్స్ ఆఫ్ స్టేట్, ది బ్లఫ్ ప్రొడక్షన్ లో ఉండగా జడ్జిమెంట్ డే షూటింగ్ జరుపుకుంటుంది. ఇక తెలుగులో మహేష్ సినిమాతో పాటు హృతిక్ రోషన్ తో చేస్తున్న క్రిష్ 4 కూడా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. మొత్తానికి ఇటు ఇండియన్ సినిమాలు అటు ఇంగ్లీష్ సినిమాలతో ప్రియాంక చోప్రా బిజీ బిజీగా ఉందని చెప్పొచ్చు. బాలీవుడ్ టాప్ స్టార్ గా ఉన్న ప్రియాంకా హాలీవుడ్ కి వెళ్లిపోయాక ఆమె తర్వాత దీపిక ఆ ప్లేస్ దక్కించుకుంది. ఐతే హాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తున్న టైం లో ప్రియాంకాకు ఇండియన్ సినిమా ఆఫర్లు వచ్చినా కూడా ఆమె అంతగా ఆసక్తి చూపించలేదని టాక్. ఐతే ఎప్పుడైతే రాజమౌళి సినిమా వచ్చిందో అప్పటి నుంచి మళ్లీ ఇక్కడ సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యిందట. పాటు హృతిక్ రోషన్ తో క్రిష్ 4 కూడా చేస్తున్న ప్రియాంక ఆ రెండు సినిమాలతో మళ్లీ తన సత్తా చాటుతుందని చెప్పొచ్చు. రాజమౌళితో చేస్తున్న సినిమా ఎలాగు ఇంటర్నేషనల్ అప్పీల్ ఉంటుంది. ఈ సినిమా ఫారెస్ట్ అడ్వెంచర్ మూవీగా హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది.

## కోహ్లీ కన్నీళ్ల విలువ నాకు తెలుసు.. అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ- నవభూమి:** ఏ ఆటలోనైనా ఆటగాళ్లు ఎంత బాగా ఆడారు, ఎన్ని అవార్డులు కొల్లగొట్టారు, ఎన్ని రికార్డులు నెలకొల్పారు అనే దాని కంటే కూడా ఎన్ని విజయాలు సాధించారనేదే చూస్తారు. ఎన్ని ట్రోఫీలు గెలుచుకున్నారు, దేశానికి ఎన్ని విక్టరీలు అందించారనేది పరిగణనలోకి తీసుకుంటారు. అయితే రికార్డులు, అవార్డులు కొల్లగొట్టడంతో పాటు కప్పులు కొట్టడం అందరికీ సాధ్యమయ్యే పని కాదు. కానీ టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అవి రెండూ సంపాదించాడు. సుదీర్ఘ కెరీర్‌లో అతడు చూడని విజయం లేదు, కొట్టని రికార్డు లేదు, అందుకోని రివార్డు కూడా లేదు. ఇటీవలే ఐపీఎల్-2025 ట్రోఫీని చేజిక్కించుకొని 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాడు. ఈ తరుణంలో సంతోషం పట్టలేక చిన్న పిల్లాడిలా ఏడ్చేశాడు. ఎప్పటికీ గుర్తుండిపోయే ఈ ఘటనపై స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. ఇంతకీ అతడేం అన్నాడంటే.. విరాట్ అర్హుడు..కోహ్లీ కన్నీళ్ల వెనుక ఉన్న బాధ తనకు తెలుసునని అశ్విన్ అన్నాడు. ఐపీఎల్ ట్రోఫీకి అతడు పూర్తి అర్హుడని చెప్పాడు. 'ఐపీఎల్ కప్పు గెలిచేందుకు విరాట్ కోహ్లీ పూర్తిగా అర్హుడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి 18 ఏళ్లుగా అతడు ఆడుతూ వస్తున్నాడు. ఇన్నేళ్లలో అతడు ఎంతగానో శ్రమించాడు. జట్టును విజేతగా నిలిపేందుకు శాయశక్తులా కృషి చేశాడు. కప్పు రాకపోవడంతో ఎన్నోమార్లు అసంతృప్తికి గురయ్యాడు. విమర్శలకు ఎదురొడ్డి నిలిచాడు. అయితే వాటన్నింటికీ ఈ సీజన్‌తో చెక్ పడింది. ఆర్సీబీ విజేతగా నిలవగానే అతడు ఎంతగా భావోద్వేగానికి లోనయ్యాడో అందరమూ చూశాం. ట్రోఫీని దక్కించుకునేందుకు అతడు ముమ్మాటికీ అర్హుడు' అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. కాగా, ఈ సీజన్‌లో తన పాత జట్టు చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు అశ్విన్. 9 మ్యాచులు ఆడిన వెటరన్ స్పిన్నర్ కేవలం 7 వికెట్లే తీయగలిగాడు. అభిమానుల అంచనాలను అతడు అందుకోలేకపోయాడు.

## టీ20ల్లో గేల్ రికార్డును బ్రేక్ చేసిన ఫిన్ అల్లెన్



**న్యూయార్క్-నవభూమి:** న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అల్లెన్(. దుమ్మురేపాడు. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌లో సెంచరీతో కదం తొక్కాడు. టీ20 క్రికెట్‌లో సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు. ఓక్లాండ్ కొలేసియం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్‌కో తరఫున ఫిన్ అలెన్ ఆడాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 51 బంతుల్లో 151 రన్స్ చేశాడు. 296 స్ట్రయిక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేశాడు. అల్లెన్ ఇన్నింగ్స్‌లో అయిదు ఫోర్లు, 19 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌తో అల్లెన్ టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ 150 చేశాడు. కేవలం 49 బంతుల్లో అతను మైలురాయి అందుకున్నాడు. 34 బంతుల్లోనే సెంచరీ బాదాడు. టీ20లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన తొలి కివీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. టోర్నమెంట్ చరిత్రలో ఫాస్ట్ సెంచరీ చేసిన బ్యాటర్ అయ్యాడు. తాజా ఇన్నింగ్స్‌లో క్రిస్ గేల్‌తో పాటు సాహిల్ చౌహాన్ రికార్డులను అతను బ్రేక్ చేశాడు. టీ20ల్లో ఒకే ఇన్నింగ్స్‌లో గతంలో గేల్, చౌహాన్‌లు అత్యధికంగా 18 సిక్సర్లు బాదారు. ఫిన్ అల్లెన్ ఈ మ్యాచ్‌లో 19 సిక్సర్లు కొట్టి ఆ రికార్డును తుడిచేశాడు. వాస్తవానికి ఆరు నెలల క్రితం ఫిన్ అల్లెన్‌కు ఐపీఎల్ వేలంలో చుదు అనుభవం ఎదురైంది. అల్లెన్‌ను ఒక్క ఐపీఎల్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. రెండు కోట్ల బేస్ ప్రైజ్‌తో అతను వేలానికి సిద్ధంగా ఉండే. కానీ అతను అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు.

## ఫ్యామిలీ ఎమర్జెన్సీ.. ఇండియాకు తిరిగొచ్చిన గౌతం గంభీర్




**న్యూఢిల్లీ-నవభూమి:** టీమిండియా క్రికెట్ కోచ్ గౌతం గంభీంఇంగ్లండ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల అతను వచ్చినట్లు తెలుస్తోంది. జూన్ 20వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కావాల్సి ఉన్నది. గౌతం గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసింది. ఆమె ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. అయితే వచ్చే వారం మళ్లీ గంభీర్ .. ఇంగ్లండ్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**